కథలు

భారతంలో నీతి కథలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం

గురు దక్షిణామూర్తి

గురు వేదవ్యాస మహర్షి

గురు శుక మహర్షి

గురు నారద మహర్షి

గురు వాల్మీకి మహర్షి

గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ

గురు బాబాజి

గురు గౌతమ బుద్ధ

గురు ఆదిశంకరాచార్య

గురు రామానుజాచార్యులు

గురు జ్ఞానేశ్వర్

గురు రవిదాస్

గురు కబీర్ దాస్

గురు చైతన్య మహా ప్రభువు

గురు నానక్

గురు రాఘవేంద్ర స్వామి

గురు వీరబ్రహ్మేంద్ర స్వామి

యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి

గురు లాహిరి మహాశయ

గురు రామకృష్ణ పరమహంస

అమ్మ శారదా దేవి

గురు వివేకానంద

గురు సాయిబాబా

గురు అరబిందో

గురు రమణ మహర్షి

గురు యోగానంద

గురు భక్తివేదాంత ప్రభుపాద

గురు మళయాళ స్వామి

గురు విద్యాప్రకాశానందగిరి

గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) తిరుమల తిరుపతి దేవస్థానం వారి వెబ్ సైట్: http://ebooks.tirumala.org
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline/WhatsApp: 9042020123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

TTD(తిరుమల తిరుపతి దేవస్థానం)

http://ebooks.tirumala.org



అతి విశిష్టం ఈ దానం!

"దా"నాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

భక్తకన్నప్ప కథలు

ఉషశ్రీ

ప్రచురణ:
శ్రీ సాయి పబ్లికేషన్స్ ట్రస్ట్, హైదరాబాద్

భారతంలో నీతికథలు

రచయిత
ఉషశ్రీ

ప్రచురణ
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
2008

BHARATHAMLO NEETHIKATHALU
(Moral Stories from Mahabharata)

By
Ushasri

© All Rights Reserved

T.T.D. Religious Publications Series No.354

Re - Prints : 1999, 2003, 2005, 2006, 2008

Copies : 5000

Published by :
Sri K.V. RAMANACHARY, IAS
Executive Officer,
T.T. Devasthanams,
Tirupati - 517 507.

Printed at :
Gayathri Art Printers
Hyderabad.
Ph : 2767 0210

ముందుమాట

భారత రామాయణాలు భారతజాతికి ప్రాణాలవంటివి. అందులోని కథలను అంతో ఇంతో ఎఱుగని భారతీయుడుండడు. 'మహత్వాత్ భారవత్వాచ్చ మహాభారతముచ్యతే' అని పెద్దల మాట. అంటే మహాభారతం మహత్వమూ, అర్థగౌరవమూ, కల మహోత్తమగ్రంథ మన్నమాట! ''యదిహాస్తి త దన్యత్ర యన్నేహాస్తి న తత్ క్వచిత్'' అనే నుడి పరమ సత్యం. అనగా ఇందులో లేని విషయం ఎందులో లేదనీ, ఇతర గ్రంథాల్లో లేని విషయాలు ఎన్నో ఈ జయేతిహాసంలో వున్నవనీ సారాంశం.

వ్యాసభగవానుడు మహాభారతాన్ని సంస్కృతంలో వ్రాశాడు. సంస్కృతం తెలియనివారికి అది అందుబాటులో లెకపోవడంవల్ల తరువాత ఎంతో కాలానికి కవిత్రయంవారు దీనిని తెనిగించి తెలుగు జాతికి మహోపకారం చేశారు. ఆ అనువాదం పండితులకు మాత్రమే అర్థమయ్యే రీతిలో నెలకొని వున్నది. ఆ కారణంగా కవిత్రయ భారతంలోని సారం సుకరంగా ఆస్వాదించే అవకాశం అందరికీ అందుబాటులో లేదు.

కనుక విద్యాభ్యాసం చేసే బాలబాలికలకు, యువతరానికి భారతంలోని నీతులు, ధర్మాలు, ఇంకా పలు విషయాలు అందించడానికి అనువుగా సరళమైన భాషలో ''భారతంలోని నీతికథలు'' అనే ఈ చిరుపుస్తకం 'ఉషశ్రీ' గారిచే రచింపబడింది. బాల్యంలో నేర్చిన విద్యలు, అలవరచుకొన్న అలవాట్లు మానవుణ్ణి అలాగే అంటిపెట్టుకొని వుంటాయి అనడం నిజం.

ఈ నాటి బాలబాలికలు, యువకులు భావిభారత పౌరులు గనుక ఈ పుస్తకం వీరిని సత్యసంధులుగా, ధర్మపరాయణులుగా, సన్మార్గవర్తనులుగా తీర్చిదిద్దగలదనడం నిస్సందేహం.

ఇందులో ఇంచుమించు ఇరువది నీతికథలు చోటుచేసికొన్నాయి. ఈ కథలన్నీ - ఒక్క 'అన్నదాన మహిమ' తప్ప - భారతంలోని తొలి ఐదు పర్వాలనుండి ఎంపిక చేయబడ్డాయి. 'కణిక నీతి' వంటి ఒకటి రెండు కథాంశాలు సంస్కృతమూలంనుండి స్వీకరింపబడినాయి.

ఈ పుస్తకంయొక్క పూర్వముద్రణ ప్రతులు చెల్లిపోయినందున పాఠకుల ఉపయోగార్థమై పునర్ముద్రిస్తున్నాము. ఇలాగే, భారంలోని తరువాతి పర్వాలనుండి కూడా చక్కని నీతికథల్ని ముచ్చటగా సమకూర్చి ప్రచురించే ప్రయత్నం కొనసాగుతున్నది.

తిరుమల తిరుపతి దేవస్థానంవారు ఆర్షధర్మ ప్రచారం నిమిత్తం చేపట్టిన బహుముఖ కార్యక్రమాల్లో ధార్మిక గ్రంథ ప్రచురణ విశిష్టమైంది. ఈ పుస్తక ముద్రణ -- ఎప్పటిలాగే -- సహృదయామోదాన్ని పడయగలదని మా ఆకాంక్ష

కార్యనిర్వహణాధికారి
తి.తి.దేవస్థానములు, తిరుపతి

విషయ సూచిక

	ముందుమాట	...
	జ్ఞానదీపాలు	... 1
1.	కణిక నీతితో కార్యాలు సాధించాలి	... 5
2.	విద్య గురుముఖతః నేర్చుకోవాలి	... 9
3.	అహంకారం వినాశహేతువు	... 12
4.	గరుడ గర్వభంగం	... 16
5.	అన్నదాన మహిమ గొప్పది	... 20
6.	ఉత్తమ సంసారి ఇలా ఉండాలి	... 24
7.	వాతాపి జీర్ణం	... 28
8.	శిబిచక్రవర్తి దాతలలో సాటిలేనివాడు	... 32
9.	గజకచ్ఛప సంగ్రామం	... 35
10.	చిరంజీవులు	... 38
11.	ధర్మపరులను పరాభవించవద్దు	... 41
12.	భర్తను ఎలా వశం చేసుకోవాలి	... 44
13.	విదురనీతి పాటించి సుఖించండి	... 48
14.	వివేకమార్గంలో పోవాలి	... 53
15.	నారదుని ఉపదేశం వినండి	... 56
16.	కలియుగం	... 60
17.	మేనక	... 64
18.	సాక్ష్యంలేని ప్రేమ కష్టాన్ని కలిగిస్తుంది	... 68
19.	జూదం తగదు	... 77
20.	గురుసేవ సత్ఫలితం ఇస్తుంది	... 91
21.	కులంకాదు గుణం ప్రధానం	... 95
22.	సుందోపసుందులు	... 100
23.	విద్య వివేక హేతువు	... 104
24.	విద్యా దీక్ష	... 110

జ్ఞాన దీపాలు

భారత రామాయణాలను గురించి ఇటీవల చాలా మీమాంసలు రేగుతున్నాయి. అవి జరిగాయా? కట్టుకథలా? అని కొందరు ... వీటి నించీ ఆనందర్శాలు ఉన్నాయని మరికొందరు .... ఎవరి బుద్ధికి అనుకూలంగా వారు వాదిస్తున్నారు. ఈ వాదాలతో నిమిత్తం లేకుండా మన వాళికి మాతామహ, ప్రితామహులయిన వ్యాస వాల్మీకులు అందించిన ఆ నిధులను త్రవ్వుకుని అనుభవించేవారు అసంఖ్యాకులు. వారందరికీ జ్ఞాన నేత్రాలు భారత రామాయణాలు.

ఈ జ్ఞాననేత్రాలకు అంజనస్సాయం వాటిలోని ఉపాఖ్యానాలు. భారత-రామాయణాల పరమార్థం -

భారతం అనేమాట వినిపించేవరికి -
ఏమున్నది భారతంలో?
కృష్ణనామ సంకీర్తనం ....
ధర్మశాస్త్ర ప్రబోధం ....
కురుక్షేత్ర యుద్ధం ....
యుద్ధరంగంలో గీతాబోధ ....

అనేవారు కొందరు.

దేశంలో చదువురాని వారు ఎక్కువ ఉండటం వల్ల వారందరికీ ఇది పురాణ కాలక్షేపంగా, తోలుబొమ్మలాటగా వనికివచ్చి వల్లమందుల వాళికి తోలపాడింది - అని కొందరు మేధావులు ప్రచారం చేశారు.

అక్షరాస్యత అంటే వాటుగు అక్షరాలు వ్రాయడం, వాటుగు వంకులు తదవడం, వది లెక్కలు చేయడం అని ఇంగ్లీషువారు బోధించడంతో అదే విద్యావిధానం అయింది. దానికో ఆపుకి వాటుగు కాళ్ళు ఉండును.

అది పాలు యిచ్చును. అవి తెల్లగా ఉండును. ఆరటిచెట్టు ఆకులు చేయును, అనే పాఠాలు చదవడానికి ప్రాథమికదశ అంతా వ్యర్థం అవుతోంది, పదేళ్లు వచ్చేవరకూ.

మనస్సుకి ధారణాశక్తి ఉండే పదేళ్ళూ, తల వల పలక, బలపం పాఠాలే శరణ్యం అయి అది మొద్దు బారి పోతున్నది.

అలాకాకుండా విద్యకు ప్రధాన లక్ష్యం చిత్తసంస్కారం, మనో వికాసం అని భావించిన ఈ జాతి భారత రామాయణ కథా ప్రవచనంతో బాల్యదశనుండీ ఉత్తమ జీవన విధానాన్ని బోధించేది.

ఆబాలగోపాలం చెవు లప్పగించి వినే కథలు ఆధారం చేసుకుని ఆ కథలనే వంచదార పాకంతో ఉత్తమ జీవన సంస్కారం ఔషధప్రాయంగా అందించే భారత రామాయణ గాథలు వింటూ విద్యాగంధం అందుకున్నది ఈ జాతి.

అందుకొన్నంత కాలం ఈ జాతిలో రావణ, దుర్యోధనుల వంటి పాశవిక బుద్ధుల వల్ల అనవ్యాం పెరిగి వారిని సమాజంలో దుష్టగణంగా దూరంగానే ఉంచేవారు.

రాముడు, ధర్మరాజు వంటి ఆదర్శ పురుషులకు గురుపీఠం ఉండేది.

రామాయణంలో రాముడు దేవుడని కానీ, భారతంలో ధర్మరాజు పరమేశ్వరుడని కానీ, బోధించలేదు. సత్య వాక్పాలనతో దుష్టశిక్షణకు నడుం కట్టిన పూర్ణ పురుషుడు శ్రీరాముడు.

అలానే ధర్మప్రబోధంలో సర్వ పాశవిక శక్తులనూ అణచడానికి ధర్మరాజాదులను నన్నద్ధం చేసినవాడు కృష్ణుడు.

సత్యం ధర్మం ఈ రెండే విశ్వమానవాళికి శాంతిమార్గ సాధనాలనీ, అవే ప్రశాంత జీవన పథాలనీ బోధించాయి భారత, రామాయణాలు.

ఈ విషయాన్ని విస్మరించి అవన్నీ ముసలమ్మల ఊసుపోక కథలనీ, వాటి నిండా జాతిని నిర్వీర్యం చేసే నల్లమందు పందేరా లున్నాయనీ అనేవారు, కట్టుకథలూ, ఏట్టుకథలూ విని అదోపా పడ్డవారే అవక

తప్పదు. అటు భారతం కాని, ఇటు రామాయణం గాని, మూలం చదివి ఏ ఎవరికైనా వాటి పరమార్థం మానవ జీవితానికి శాంతిని, మనస్సుకు విశాలాన్ని, ఇచ్చేవే అని బోధపడకపోదు.

అయితే వాటిలో ఆ కాలానికీ, సమాజానికీ సంబంధించిన అద్భుత సన్నివేశాలు ఒకటి, రెండు ఉండవచ్చు. ఆ రెండు మూడు సన్నివేశాలనే గ్రహించేవారు అటుకులు వదిలి బొల్లుబొక్కువారే.

బొల్లుఊరుకుని అటుకులు నమిలితే తీపే దొరుకుతుంది.

ఆ తీపిని అందుకో దండినవారు యివ్వటికీ లక్షలు ఉన్నారు. జాతిలో అటువంటివారి సరసన నిలువదలిచిన వారికి వారి వారి భాషలో వారి వారి స్థాయి ననుసరించి ఎప్పటి కప్పుడు ఈ భారత రామాయణాలను వద్యరూపంలో, వచనరూపంలో కవులూ, రచయితలు, అందిస్తూనే ఉన్నారు. వాటిని చదివి లక్షలాది యువకులు తృప్తి పడుతూనూ ఉన్నారు.

ఆ దృష్టితోనే ఈ తరం యువజనానికి అందుబాటులో ఉండేలా, వారి ఆసక్తికి అనుగుణంగా భారత, రామాయణాలు రెండూ తెలుగులో వ్యావహారిక వచనంలో అందించాను ప్రస్తుతం –

పునాది లేనిదే మేడ నిలబడదు.

భూమి లోతులకు వేరు చొచ్చుకుపోని వృక్షం చిరకాలం పెరగదు.

అలానే జాతి నిక్షేపాలను విడిచిపెడితే దొరికేది పై పై పూత బంగారమే.

గనిలో దిగి బంగారం తీసుకుని దాన్ని శుద్ధి చేసుకుని కరిగించి మళ్ళీ మనకు కావలసిన ఆభరణంగా రూపొందించుకోవాలి.

అలా రూపొందినవే పది కాలాలు మిగులుతాయి.

వాటిని తయారుచేసే జ్ఞాన దీపాలే భారత రామాయణాలు.

[భారతం అనగానే అది మనం మొయ్యలేనంత పుస్తకం అని కొందరి భయం. దాని నిండా వర్ణాశ్రమ ధర్మప్రచారం ఉంటుందని మరికొందరి ప్రచారం. ఈ కాలానికి ఎందుకూ కొరగాని పురాణగాథ అని విసుగు ప్రదర్శించేవారు ఇంకొందరు.

వీరందరూకూడా భారతం చదవకుండానే ఇటువంటి ప్రచారానికి సాహసించారు అని ఆ ఇతిహాసాన్ని చదివినవారు అనేమాట. ఈ వాద ప్రతివాదాంతో నిమిత్తరహితంకూడా అయిదేళ్ళు దాటి పదహారో ఏడు రాని వారందరికీ ఆసక్తి కలిగించే నీతిబోధ చేసే చిన్న కథలు కోకొల్లలుగా ఉన్నాయి భారతంలో. అవి అందివ్వడానికే ఈ ప్రయత్నం. ఇవి చదువుతూంటే ఇలాంటి కథలు భారతంలో ఉన్నాయా! నీతిచంద్రికలో ఉంటాయనుకున్నాం అనిపిస్తుంది.

అందుకే భారతంలో లేనిది ఎక్కడా లేదు, ఎక్కడ లేనిదయినా భారతంలో ఉంది అంటారు. చదవండి.]

తెలివితేటలతో కార్యాలు సాధించాలి

(ఈ కథ ఎవరిదో రాయండి)

హస్తినాపురాన్ని పాలించే ధృతరాష్ట్ర మహారాజుకు ముగ్గురు మంత్రులున్నారు.

అందులో ప్రధాని విదురుడు. ఈ విదురుడు విద్వాంసుడు, ధర్మపరుడు, నీతికోవిదుడు.

రెండవవాడు సంజయుడు. ఈయన రాయబార కార్యాలు నిర్వహిస్తూ, నిరంతరం ధృతరాష్ట్రుని అంతరంగిక సలహాదారుగా ఉంటాడు.

మూడవ వాడు కడికుడు. ఈ కడికుడు కూటనీతి కుశలుడు. అంటే మోసంతో కుట్రలతో శత్రువులను ఎలా నాశనం చేయాలో చెప్పగలడు. అటువంటి తుదిలి నీతివరుడైన కడికుడు తన మహారాజుకి చెప్పిన కథ మీరు చదవబోతున్నారు.

మహారాజా!

అనగా అనగా ఓ మహారణ్యం.

ఆ అడవిలో ఎన్నో క్రూరమృగాలు, యథేచ్ఛగా విహరిస్తున్నాయి.

అక్కడ ఓ వక్క ఉంది.

అది చాలా తెలివైనది.

తన పనులన్నీ ఇతరులచేత చేయించుకుని, పని పూర్తికాగానే వాటిని మోసంచేసి హాయిగా ఆ ఫలాన్ని అనుభవిస్తూండేది.

ఈ వక్కకి పలుగురు స్నేహితులున్నారు. పులి, తోడేలు, ముంగిస, ఎలుక. వీటితో కలిసి మెలిసి ఉన్నట్టు నటిస్తూ సుఖంగా జీవిస్తున్నది.

ఆరోజులలో ఒకనాడు —

ఏళ్ళబిడి నవనవలాడుతూ హాయిగా గంతులేస్తూ, చెంగుచెంగున దూకుతూ పోయే లేడి దాని కంటబడింది. ఆ లేడి ఈ మిత్రబృందాన్ని దూరంనుంచి చూసింది. చూస్తూనే వాటికి బహుదూరంగా పారిపోయింది. దాన్ని తినాలని నక్కకు కోరిక కలిగింది. ఎంత ప్రయత్నించినా, దాన్ని పట్టడం సాధ్యం కావడంలేదు.

బాగా ఆలోచించింది నక్క.

మిత్రులను చుట్టూ చూస్తూ తెబ్బుకుని:

"స్నేహితులారా! ఈ లేడి ఎంత అందంగా ఉందో, దాని మాంసం అంత రుచిగా ఉంటుంది అయితే దానితో పరుగెత్తే శక్తి మనకెవరికీ లేదు. కనుక దాన్ని చంపడం మనకు సాధ్యంకాదు. ఇప్పుడు మనం ఒక కుట్రపన్ని దాన్ని చంపాలి. అప్పుడు హాయిగా దాని మాంసం మనం అరగించవచ్చు" అని నాలుక చప్పరించి, అది ఎంతరుచిగా ఉంటుందో చూపించింది.

అన్నిటికీ నోరూరింది.

"ఆ ఉపాయం నువ్వే చెప్పాలి నేస్తం" అన్నాయి అవి ఆతురతతో అడిగుతూ.

అది కొంతసేపు ఆలోచన అభినయించింది.

"ఆ! ఇప్పుడు ఆలోచన వచ్చింది."

"జాగ్రత్తగా విని మీ అభిప్రాయం చెప్పండి. ఈ లేడి మెలకువగా తిరుగుతుండగా మనం పట్టుకోలేం. అందుచేత ఇది అలసిపోయి సుఖంగా నిద్రపోయే సమయం కనిపెట్టాలి. అప్పుడు చప్పుడు కాకుండా పాకుతూపోయే ఈ ఎలకజాతి దాని కాళ్ళు కొరికి పారేయాలి. అదే అదనులో పులి వెళ్ళి దాని మెడ విరిచివేయాలి. అంతే! అంది.

దాని తెలివికి అవి ఎంతో ఆనందించాయి. ఆ లేడి నిద్రపోయే సమయం కోసం ఎదురుచూశాయి.

అడవిలో గడ్డి ఏపుగా పెరిగిన ప్రాంతంలో చెంగు చెంగున గంతులేస్తూ, పచ్చికమేసి, సెలయేటి ఒడ్డున నీరు త్రాగి, బాగా అలసి విశ్రాంతిగా కాళ్ళుజాపి నిద్రపోతున్నది లేడి.

నక్క పలా ప్రకారం అలికిడి కాకుండా ఎలకవెళ్ళి దాని కాలు కటుక్కున కొరికింది. బాధతో అది లేవబోతూండగా పులి తన పంజాతో దాని వెన్నుమీద కొట్టి మెడ కొరికేసింది.

నక్కతోపాటు దాని స్నేహితులు నలుగురూ సంతోషంతో లేది చుట్టూ కూర్చున్నాయి.

అప్పుడా నక్క:

"స్నేహితులారా! ఇంత రుచిగల మాంసం మనందరం హాయిగా తినాలి. ఇప్పుడు మీ శరీరాలన్నీ దుమ్మూ ధూళితో ఉన్నాయి. అందు చేత ఆ కొండలోయలో సెలయేటికి పోయి స్నానం చేసి రండి. అప్పుడు తినవచ్చు" అంది.

అవి నాలుగూ సంతోషంతో స్నానానికి వెళ్ళాయి.

అందులో అందరికంటే ముందుగా వరుగు వరుగున వచ్చింది పులి, ఆ లేది మాంసం తినాలని.

నక్క బొటబొటా కన్నీరు కారుస్తూండే చూసిన పులి:

"బావా! ఎందుకు విచారిస్తున్నావు? అంది.

"ఏం చెప్పను పులిబావా! ఆ ఎలక లేదూ! అది ఏమన్నదో తెలుసా! 'పులి ఎంత పెద్ద జంతువైతే ఏం లాభం. నేను కాళ్ళు కొరికితే గాని అది ఏమీ చేయలేకపోయింది. నా తెలివితో చచ్చిన లేదిని తినడానికి వస్తుంది సిగ్గులేకుండా,' అని వేళాకోళం చేస్తే నాకు బాధ కలిగింది, అంటూ నక్క కన్నీరు విడిచింది.

పులికి రోషం వచ్చింది.

"మిత్రమా! ఎలక నా తళ్ళు తెరిపించింది. ఈ రోజు మొదలు నా శక్తితో నా తిండి సంపాదించుకుంటాను. ఒకరిమీద ఆధారపడను." అంటూ వెళ్లిపోయింది.

అంతలో ఎలక రాగా –

"విన్నావా, ఎలకబావా! ఈ లేడిని పులి ముట్టుకుంది కనక ఇది విషపూరితం అయింది. దీన్ని నేను తినను. నా ఆకలి తీరడానికి ఎలకను తినేస్తా అంటూ ముంగిస బయలుదేరింది. అవగా ఎలుక చటుక్కున కన్నంలోకి పారిపోయింది.

మరికొంతసేపటికి తోడేలు వచ్చింది. "విన్నావా! పులిబావకు నీ మీద కోపంవచ్చి, నిన్ను తినేస్తానంటూ బయలుదేరింది. దాని భార్యతో కలిసి నిన్ను తింటుందట", అనడంతో తోడేలు దౌడు తీసింది.

అప్పుడు ముంగిస రాగా, చాలా ఆశగా వచ్చావు. వాళ్ళ ముగ్గుర్నీ చంపి దూరంగా పారేశాను. నీకు బలంఉంటే నన్ను ఓడించి ఈ లేడి మాంసం తిను" అవగా అది తోక ముడిచి పారిపోయింది.

హాయిగా ఆ లేడిమాంసం ఆరగించింది నక్క.

విన్నారా! మహారాజా! తెలివితో వంచనతో మనకార్యాలు చక్క బెట్టుకోవాలి అన్నాడు కడితుడు. ఇదే కడిక నీతి.

విద్య గురుముఖతః వేర్చుకోవాలి

(ఈ కథ అరణ్యపర్వంలో ఉంది)

పూర్వం భరద్వాజుడని మహర్షి ఉండేవాడు. ఆయనకు ప్రాణప్రేమ కలిగిన మిత్రుడు రైభ్యుడు. వారిరువురూ, సూర్యోదయానికి ముందుగానే లేచి కాలకృత్యాలు ముగించి, నదీస్నానంచేసి, నిర్మలచిత్తంతో పరబ్రహ్మధ్యానం చేసుకుంటూ అడవిలో దొరికే ఫలాలతో జీవయాత్ర సాగించేవారు. అలా ఉండగా వారిలో భరద్వాజునికి యవక్రీతుడనే కుమారుడు కలిగాడు.

రైభ్యునికి అర్వావసువు, పరావసువు అని యిద్దరు కుమారులు పుట్టారు. వారు పెరిగి పెద్దవారయ్యారు.

భరద్వాజుడు ఎప్పుడూ ధ్యానసమాధిలో ఉండి కుమారుని విద్యావిషయాలు పట్టించుకోలేదు.

రైభ్యుడు తన కుమారులిద్దరినీ విద్వాంసులుగా తీర్చి దిద్దుకున్నాడు.

వారుభయులూ వివిధప్రాంతాలలో వర్యటించి తమ విద్యతో అందరి ప్రశంసలూ పొందుతున్నారు.

ఇదిచూసిన యవక్రీతునికి విచారం కలిగి వారివలె తానుకూడా విద్యావంతుడై విశేషఖ్యాతి సంపాదించాలనుకున్నాడు.

అదే ఊహతో తపస్సు ప్రారంభించాడు. యవక్రీతుని తీవ్రనిష్ఠను గ్రహించి దేవేంద్రుడు వచ్చి :

"స్వామీ! విద్య అనేది గురుముఖతః అధ్యయనం చెయ్యక తప్పదు. అప్పుడుకాని వేద వేదాంగ విజ్ఞానంతో మనస్సు పరిపక్వం కాదు. ఈ ప్రయత్నంమాని ఉత్తమగురువును ఆశ్రయించు" అన్నాడు. ఆ మాట యవక్రీతునికి నచ్చలేదు. తపస్సు చేస్తూనే ఉన్నాడు. ఉచితరీతిని వీనికి ఉపదేశించాలని ఇంద్రుడు మునుల బ్రాహ్మణవేషంలో వచ్చి గుప్పిటితో యిసుక తీసి నదిలో పోస్తున్నాడు. యవక్రీతుడు నదిస్నానానికి వచ్చి ఏమిటివని? ఎందుకు చేస్తున్నావు? అని అడిగాడు. వృద్ధుడు నవ్వుతూ :

"ఈ నదికి అడ్డంగా గోడ కడుతున్నాను" అన్నాడు.

యవక్రీతుడు నవ్వి :

"ఇంతటి నదికి గుప్పెడు గుప్పెడు యిపకతో గోడకట్టటం యీ జీవితంలో సాధ్యమా!" అన్నాడు.

అప్పుడాపృచ్ఛుడు –

"నాయనా! గురుశు శూషలేకుండా వేదవిద్య అంతా నేర్చుకోవాలనుకోవడం కంటె నేను చేసేది అవివేకంకాదు."

అని జవాబిచ్చాడు.

"ఓహో సురవతీ! మీరు ఎలా అయినాసరే నాకు వేదవిద్య అనుగ్రహించి విశేషఖ్యాతి కలిగించాలి" అని ప్రార్థించాడు.

ఎన్ని చెప్పినా ప్రయోజనంలేదని ఇంద్రుడు అనుగ్రహించాడు.

యవక్రీతుడు పర్వవేదశాస్త్ర విద్యా విదుడయ్యాడు. మరుక్షణంలో తపోదీక్షవిడిచి తండ్రిదగ్గరకు వచ్చి జరిగిన విషయాలన్నీ వివరించాడు.

అప్పుడు భరద్వాజుడు! "నాయనా! ఈ విధంగా విద్యసాధించడం వల్ల అది అహంకారం కలిగిస్తుంది. అహంకారం ఆత్మనాశకారణం, నాయనా!

ఇంత చిన్నవయస్సులో తీవ్రతపస్సుచేసి వరాలు పొందడం మరింత అహంకార హేతు వవుతుంది. అయినా ఒక మాట విను.

నువ్వు ఎప్పుడూ రైభ్యుని ఆశ్రమ పరిసరాలకు వెళ్ళకు. ఆయన కుమారులతో వైరం తెచ్చుకోకు అన్నాడు. యవక్రీతుడు వివిధ ప్రదేశాలు పర్యటించాడు. అలా ఉండగా ఒకనాడు – అది వసంతమాసం. అరణ్య మంతా పూలవాసనతో, ప్రకృతి అంతా వరమరమణీయంగా, ఉల్లాసకరంగా ఉంది.

అటువంటి సమయంలో యవక్రీతుడు రైభ్యుని ఆశ్రమప్రాంతానికి వచ్చాడు. ఆశ్రమంలో ఆ మహర్షి కోడలు పరిచారిగా కనిపించింది. యవక్రీతుని మనసు బెదిరింది. ఇంద్రియాలు వశం తప్పిపోగా ఆ యిల్లాలిని బలాత్కరించి భోగించి వెళ్ళిపోయాడు.

ఆశ్రమానికి వచ్చిన మహాముని ఆ కథవిని తీవ్రక్రోధంతో తన శిరస్సు నుండి రెండు జటలుతీసి హోమంచేసి ఒక సుందరాంగినీ, ఒక రాక్షసునీ సృష్టించాడు. వారిద్దరూ మహర్షి ఆదేశం ప్రకారం యవక్రీతుని సమీపించారు.

ఆ సుందరీమణి తన కోరచూపుతో చిరునవ్వుతో లావణ్యదీప్తప్రదర్శనతో యవక్రీతుని లొంగదీసి, వాని చేతిలోని పవిత్ర జలపూర్ణమైన కమండలువు తీసుకు వెళ్ళిపోయింది.

అంతతో వానిశక్తి నశించగా ఆ రాక్షసుడు తన శూలంతో యవక్రీతుని తరిమి పొడవబోయాడు.

సరిగా భరద్వాజుని ఆశ్రమద్వారందగ్గరే వానిని సంహరించాడు.

అదిచూచి భరద్వాజుడు: "నాయనా! అవాయాసంగా లభించిన విద్య ఇటువంటి అనర్థాలే తెస్తుందని చెప్పినా విన్నావుకావు."

అని గోలు గోలున విలపించి, ఆ తీవ్రవేదనలో రైభ్యుని శపించి, తానుకూడా అగ్నిలోకి ప్రాణత్యాగం చేశాడు. గర్భస్థుడైన రైభ్యుడు ఆయన శుమారుని చేతులలోనే మరణించాడు.

అప్పుడు అర్వావసువు సూర్యుని ఉపాసించి తన తండ్రినీ, భరద్వాజ, యవక్రీతులనూ బ్రతికించాడు.

పునరుజ్జీవితుడైన యవక్రీతుడు, తన ఎదురుగా ఉన్న దేవతలను ఉద్దేశించి: "నేనుకూడా ఈ రైభ్యునివలెనే తపస్సుచేసి, వేదవేత్త నయ్యామకదా అయినా ఈసున నాకంటే గొప్పవాడిలా అయ్యాడు!" అనగావారు:

"నాయనా! ఆయన గురు తిరస్కారక్లేశాంతో వేదవిద్యను సాధించాడు. కనుక అంత శక్తిశాలి అయ్యాడు. అది లేకుండా నువ్వు సాధించావు. ఆ శక్తి నీకు రాదు. విద్య గురుముఖతః నేర్చుకోవాలి నాయనా!" అనివారువెళ్ళారు.

అహంకారం వినాశహేతువు

(ఉద్యోగపర్వంలో కథయిది. కృష్ణుడు రాయబారానికివచ్చి తను చెప్పవలసిన హితవు చెప్పాడు. ఆనంతరం ఆ సభలో ఉన్న మహర్షి పరశురాముడు చేసిన హితబోధ)

నాయనా! దుర్యోధనా!

నీకూ, నీ వారికీ సర్వప్రపంచానికీ మేలుకలిగే విషయం చెపుతున్నాను. ఆవేశపడకుండా సావధానంగా వినుము.

చాలారోజుల క్రితంమాట.

దంభోద్భవుడు అనేపేరుగల రాజు ఉండేవాడు. ఆయన ఈ భూమండలం అంతనూ పాలించేవాడు. భుజబలంలో పరాక్రమంలో ఆయనకు సాటివచ్చేవారు లేరు ఆ రోజుల్లో. అంతటి మహాయోధుడాయన.

ఆయవరోజు ఉదయంలేచి, కాలకృత్యాలు పూర్తికాగానే బాగా అలంకరించుకొని రత్నకిరీటం ధరించి, కోడెత్రాచువంటి కరవాలంచేత బట్టి సభాభవనానికి వచ్చి బంగారుసింహాసనం అధివసించేవాడు.

వంది మాగధులు ఆయన బలపరాక్రమాలను గానం చేస్తుంటే, కోరమీసం మెలిత్రిప్పుతూ ఆనందించేవాడు.

అనంతరం తన కొలువులో ఉన్న వారందరినీ చూస్తూ:

ఈ భూలోకంలో ఎవడయినా నాతో యుద్ధం చేయగల మహావీరుడున్నాడా! గదా, ఖడ్గ ప్రాసాది ఆయుధాంతోకాని, ఆగ్నేయ, వాయవ్య, వారుణ్యాది అస్త్రాలతోకాని నన్ను ఎదుర్కొగల వీరుడుంటే చెప్పండి. అంతేకాదు మల్లయుద్ధం చేయగలవీరుడు ఉన్న వాడిని క్షణంలో కడతేరుస్తాను.

అని గర్వంగా నవ్వుతూ భుజాలు ఎగురవేసేవాడు.

ఆయన బలపరాక్రమాలెరిగిన వారెవరూ యుద్ధానికి దిగేవారు కారు.

అంతతో ఆయన అహంకారం నానాటికీ పెరుగుతూ వచ్చింది వా అంతవాడు లేడనే గర్వంతో ఆయిన విర్రవీగుతూ తిరుగుతున్నారు.

అటువంటి అహంకారం ఉన్న రాజుకి అనుచరులుకూడా అటువంటి అవివేకులే దొరుకుతారుకదా!

వారు రోజూ ఆయన బలపరాక్రమాలను పొగుడుతూ ఉండేవారు.

అలాఉండగా ఒకనాడు ఆయనను చూడడానికి సభాభవనానికి వచ్చిన దూరదేశీయులైన విప్రులు –

మహారాజా! మీరు నిజంగా మహావీరులే. బలపరాక్రమ సంపన్నులే.

అయితే —

గంధమాదనపర్వతంమీద వర నారాయణులని ఇద్దరు తీవ్రనిష్ఠతో తపస్సు చేస్తున్నారు. వారిని జయించగల వీరులు మూడులోకాలలో లేరని విన్నాము. తమకు కోరికఉంటే వారితో యుద్ధం చేయువచ్చు అన్నారు.

ఆ మాట వినడంతో ఆయన ఆగ్రహంతో కత్తి జళిపించి నేలమీద పాదంతో తొక్కి!

ఎంతకావరం! నన్నుమించిన యోధులా వారు, అంటూ సేనలు సన్నద్ధం చేసి ధనుర్బాణాలు తీసుకుని బయలుదేరాడు. గంధమాదన పర్వతం చేరాడు.

ప్రశాంతంగా ఉన్న వనంలో వారు తపస్సు చేసుకుంటున్నారు.

వారిని చూస్తూనే తొడగొట్టి యుద్ధానికి పిలిచి, నవ్వుతూ కోరమీసం మెలితిప్పాడు.

వర నారాయణులు తమ ఆశ్రమానికి వచ్చిన మహారాజుకి అతిథి సత్కారాలు జరుపుతూ:

ఇవన్నీ అనవసరం, యుద్ధం, యుద్ధం అని అట్టహాసం చేశాడు.

అప్పుడు వారు:

ఎవరితోనూ సంబంధంలేకుండా కళ్ళుమూసుకుని యీ ప్రశాంత ప్రదేశంలో తపస్సు చేసుకునే ముమూలం. మాతో యుద్ధం చేయాలనే కోరిక ఎందుకు కలిగింది మీకు, అన్నారు.

వినలేదు మహారాజు.

యుద్ధం చెయ్యకతప్పదు, అన్నాడు

అంటూనే బాణం తొడుగుతూంటే చూచిన నరుడు నవ్వుతూ ఒక దర్భపుల్లతీసి:

ఇదిగో ఈ గడ్డిపరక నీ సేనను నిలబెడుతుంది అని పలికాడు.

ఆ రాజు బాణవర్షం కురిపించాడు. ఆ గడ్డిపరక అన్ని బాణాలనూ ముక్కలు ముక్కలు చేసింది.

ఈలోగా సేనలోని వారందరూ ముక్కులూ, చెవులూ ఊడిపోయి రోదనం ఆరంభించారు.

రాజుకి తల తిరిగింది.

సేవలు పలాయనం చేస్తున్నాయి

చూసిన రాజుకి గుండె జారింది.

ఆయుధాలన్నీ క్రింపపెట్టి, తలవంచి నర నారాయణుల పాదాలమీద వ్రాలి:

ఆర్యా! వన్ను క్షమించి అనుగ్రహించండి. నా గర్వానికి ప్రాయశ్చిత్తం అయింది, అని దీనంగా ప్రార్థించాడు. అప్పుడు వారు నవ్వుతూ!

మహారాజా!

సిరి సంపదలు తలవారు పేద సాదలకు దాన ధర్మాలు చేసి గొప్ప వారు కావాలి.

అలాగే బల పరాక్రమాలు ఉన్నవారు దుర్మార్గుల బారిమండి ప్రజలను రక్షించడానికి తమశక్తిని వినియోగించాలి. అంతేకాని, అహంకారంతో తిరగరాదు.

ఇరుగు పొరుగుంతు ఉపకారం చేయని వాడి జన్మవ్యర్థం – అన్నారు.

మహారాజు వారి బోధనని, అనాటినుంచీ అహంకారం విడిచి, అందరి శ్రేయస్సూ దృష్టిలో ఉంచుకొని తన సంపదలను వీదలకు దానం చేస్తూ; తన బలంతో దుర్మార్గులనూ, క్రూరులనూ శిక్షించి, న్యాయమార్గాన పజ్జవసేవచేసి పేరు ప్రఖ్యాతులు పొందాడు.

కమక, దుర్యోధనా!

అహంకారం, బలగర్వం ఎప్పుడూ పనికిరావు. అవి ఎవరికి ఉంటాయో వారినే నాశనం చేస్తాయి, అన్నాడు వరతరాముడు.

గరుడ గర్వభంగం

(ఉద్యోగ పర్వంలో రాయబార సమయంలో కణ్వమహర్షి చెప్పిన కథ)

"నాయనా దుర్యోధనా!

దివలోకానికి అధిపతి అయిన దేవేంద్రుని పేరు విన్నావు కదా! ఆయిన రథాన్ని నడిపే సారథి పేరు మాతలి.

ఇంద్రుని మనసు గ్రహించి రథం నడిపించే మాతలికి ముల్లోకాల లోనూ సాటిరాగల సారథులు లేరు. అటువంటి సేవాధర్మం ఎరిగిన మాతలి శాంత స్వభావంతో, సద్గుణ సంపదతో అందరివేతనూ ప్రశంసలు పొందినవాడు.

ఆయనకు గుణకేశి అని ఒక కూతురు. గుణకేశి ఎంత అందగత్తెయో అంతకంటే గుణవతి, శీలసంపన్న, విద్యావతి. తల్లి దండ్రుల శిక్షణలో ఆమె వంశ సంప్రదాయాన్ని, ఆచార మర్యాదలనూ చక్కగా అవపరచుకొని పదిమందిలో వినయగుణవతిగా పేరు పొందింది.

బాల్యదశ దాటి వదహారేడుల యవ్వనవతి అయింది. అంటే వివాహ యోగ్యమైన వయసులో అడుగు పెట్టింది. వరాన్వేషణ ఆరంభించాడు మాతలి.

ఉన్నత వంశంలో పుట్టి, చక్కని అంద చందాలతో గుణవంతురాలు, విద్యావతి అయిన ఆడబిడ్డకు యోగ్యుడైన వరుడు దొరకడం చాలాకష్టం.

విద్యఉంటే వినయం ఉండదు. విద్యావినయాలుంటే రూపం ఉండదు. ఈ మూడూ ఉంటే సంపద ఉండదు.

విద్యా వినయ గుణరూపాలున్న వరుడు దొరుకుతాడేమో అని మాతలి దివలోకం అంతా తిరిగాడు. భూలోకం కూడా గాలించాడు.

ప్రయోజనం లేకపోయింది. అయినా ప్రయత్నం విరమించకుండా తిరుగుతూనే ఉండగా, ఒకనాడు నారదముని కనిపించి, మాతలి బాధ విని ఆయనకూడా తోడుగా బయలుదేరాడు.

ఇరువురూ కలిసి పాతాళంలో వరుణలోకం చేరారు. ఆలోకం లోని వింతలూ, విశేషాలూ వివరంగా చెప్పాడు నారదుడు. అన్నీ విని మాతలి:

దేవఋషీ:

నేను దేవతల ప్రభువైన ఇంద్రుని సారథిని కదా: ఈ లోకం రాక్షసులకు నిలయం. వీరితో బాంధవ్యం నాకు కుదరదు, అన్నాడు.

గరుడ లోకం తిరిగారు. ఇక్కడ కూడా యోగ్యుడైన వరుడు దొరకలేదు. రసాతలానికి వెళ్ళారు.

ఆ లోకం ప్రజలందరూ భోగమయ విలాస జీవితం గడుపు తున్నారు. అది మాతలికి రుచించలేదు.

అప్పుడు నాగలోకానికి చేరారు. ఆలోకానికి రాజధాని భోగవతి. ఆ రాజధానీ నగరంలో అన్వేషణ ఆరంభించారు.

నాగ వంశ ప్రముఖులందరి గుణగణాలనూ నారదుడు వివరిస్తూ వారిని చూపిస్తున్నాడు.

వింటూ వింటూన్న మాతలి కనులు ఒక సవసుందరాంగుని మీద నిలిచాయి.

అది గ్రహించి నారదుడు మాతలీ:

నాగలోకంలో ఐరావత వంశం ప్రఖ్యాతమయింది. అందులో పెద్ద ఆర్యకుడు. ఆయన కుమారుడు చికురుడు.

నువ్వు చూపే యువకుడు సుముఖుడు. ఈ సుందర గుణ సంపన్నుడయిన సుముఖుడు చికురుని ప్రియ పుత్రుడు, అని చెప్పాడు. తరువాత 'కులపెద్ద' అయిన ఆర్యకునితో:

'నాయనా: ఈయన ఇంద్రసారథి మాతలి. ఈయన కుమార్తె గుణకేశి. ఆమె రూపంలోనే కాక గుణవంతురాలలో కూడా ఎందరికో పాఠాలు నేర్పగలది. ఆ బిడ్డను మీ ఇంటి కోడలుగా వంపాలని మా సంకల్పం అన్నాడు.

ఆర్యుడు 'దేవఋషీ! వినతానందనుడైన గరుత్మంతుడు మా వాగతాతిని ఆహారంగా తీసుకుంటాడని మీ రెరుగుదురు. మొన్ననే మా చిరుడు ఆయనకు ఆహారం అయాడు. అప్పుడే చెప్పాడాయన –

తరువాయి వంతు నుముఖునిది, అని. ఈ విషయం తెలిసీ ఈ వివాహం జరిపి మీ ఆడబిడ్డను జీవితాంతం దుఃఖసముద్రంలో పడల మంటారా!' అన్నాడు.

అప్పుడు మాతలిని వెంటబెట్టుకొని నారదుడు శ్రీమన్నారాయణుని పమిపించి, చేతులు జోడించి, విషయం వివరించగా ఆయన సుముఖునికి పూర్ణాయుర్దాయం అనుగ్రహించాడు.

తిరిగి వచ్చి మాతలి తన బిడ్డను నాగలోకం కొని వచ్చి నుముఖునితో వివాహం జరిపించాడు.

వారుభయులూ అనురాగంతో ఆనందమయ దాంపత్యం సాగిస్తున్నారు.

ఈ వార్త గరుత్మంతుని చెవిని పడింది.
తీవ్ర క్రోధంతో నాగలోకం చేరి

'చతుర్దశ భువనాలకూ అధిపతి అయిన మహా విష్ణువు భారాన్ని నేను తప్ప ఇతరుడు భరించ లేడని తెలియదామీకు! అంతటి శక్తికల నన్ను మీరు అవమానించారు, నామాట వినకుండా ఈ వివాహం జరిపించి' అని అహంకార గర్వంతో తన శక్తి ప్రదర్శనకు ఉపక్రమించబోతుండగా గ్రహించిన మహావిష్ణువు అక్కడకు వచ్చి మందహాసంతో:

'నాయనా! వినతానందనా! నా భారం అంతా మోయగల శక్తిమంతుడివి కదా! ఏదీ, నా చెయ్యి ఒక్కటి నీ వీపుమీద ఉంచు కానుఁ, చూడు,' అని గరుత్మంతుని మీద తన చెయ్యి ఉంచాడు.

అంతే! ఇంతకాలంగా శ్రీమన్నారాయణుని వాహనంగా ఉన్న గరుత్మంతునికి ఆ చెయ్యి బరువుకి కళ్ళు తిరిగి, కాళ్ళు వణుకుతన్నీ, రెక్కలు గజగజలాడి, నోరుఎండి నాలుక పిడచకట్టింది.

అప్పుడు మహావిష్ణువు తన చేతితో వెన్నుదువ్వి ఆశ్వాసించి:

'నాయనా! గర్వం, అహంకారం, ఎప్పుడూ కొరగానివి. వినయంతో, వరోపకార దృష్టితో జీవించే వారికే ఉత్తమ గతులు ప్రాప్తిస్తాయి', అన్నాడు.

అవంతరం గరుడవాహనం మీదనే ఆయన వైకుంఠం వెళ్ళాడు.

'చూశావా, దుర్యోధనా! గర్వం ఎటువంటి ఆపదలు తెచ్చి పెడుతుందో! కనక అది విడిచి పెట్టాలి' అన్నాడు కణ్వమహర్షి.

అన్నదాన మహిమగొప్పది

(ఈ కథ అశ్వమేధ పర్వంలోఉంది. వైశంపాయనుడనే జనమేజయుడికి చెప్పబడింది.)

ధర్మక్షేత్రమైన కురుక్షేత్రంలో అతిరథులూ, మహారథులూ ఎందరో కన్నుమూశారు. వద్దినిమిది అక్షోహిణులసేనలో కురుపక్షంలో అశ్వత్థామ కృతవర్మ, కృపాచార్యులు మిగిలారు. ఇటు పాండవులయిదుగురు, కృష్ణుడూ, సాత్యకీ మిగిలారు.

ధర్మరాజుకి పట్టాభిషేకం జరిపించారు. అంపశయ్యమీద ఉన్న భీష్మపితామహుడు సర్వధర్మవిషయాలూ బోధించి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రవేశించగానే యోగమార్గాన దివ్యలోకాలు చేరాడు.

జరిగిన సంగ్రామంలో ఆప్తులు, ఆత్మీయులూ అందరూ మరణించారనే బాధ ధర్మరాజు మనస్సుని వికలంచేస్తూనే ఉంది. ఈ మహాపాపానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని భావించగా అశ్వమేధం సాగించమని విద్వాంసులు సలహా యిచ్చారు.

వారి ఆదేశానుసారం అశ్వమేధయాగం ఆరంభించాడు.

దేశ దేశాలనుంచి చక్రవర్తులూ, విద్వాంసులూ ఎందరో వచ్చారు. వివిధ నగరాలనుంచి, జనపదాలనుంచి లక్షలాది ప్రజలు ఆ యాగం తిలకించడానికి వస్తున్నారు.

చూడవచ్చిన వారందరికీ వస్త్రదానంతోపాటు నిర్విరామంగా అన్నదానంగూడా జరిపించాడు.

> యోగ్యులైనవారికి సువర్ణ, మణి, రత్నదానాలు చేశాడు.
> అక్కడకు వచ్చినవారిలో సంతృప్తిపడకుండా ఉన్నవాడు ఒకడూ లేడు.

అలావర్ణజన సంతృప్తికలిగించిన అశ్వమేధయాగం చూచిన దేవతలు పూలవాన కురిపించి ధర్మరాజుని అభినందించారు.

అలా అభినందించే సమయంలో ఆ యాగశాల సమీపానికి ఒక ముంగిస వచ్చింది.

వారంతరూ ఈ శాలలోకి ముంగిస ఎలా వచ్చిందా? అని ఆశ్చర్యంతో చూస్తున్నారు.

అప్పుడా ముంగిస నవ్వుతూ:

'దేవతలుకూడా అభినందించే యాగమా యిది' అంది.

తెల్లబోయారు అందరూ.

దాని శరీరంలో ఒకభాగం బంగారు కాంతు లీనుతోంది. రెండవ భాగం మామూలు చర్మంతో ఉంది.

'సత్తు ప్రస్థుడి ధర్మ బుద్ధితో పోలిస్తే యీ యాగశాలలో జరిగిన దానం ఏమాత్రం'? అంది.

అందరూ తెల్లబోయారు.

దానినిచూస్తూ:

'ఎవరా మహనీయుడు? ఏవిటాయన కథ'? అన్నారు.

అలా వారు ఆతురతతో అడుగగా:

'సావధానంగా వినండి' అని ఇలా చెప్పింది ముంగిస.

'ఈ ధర్మభూమి అయిన కురుక్షేత్రంలో చాలాకాలం క్రితం సత్తు ప్రస్థుడనే పేరుగల గృహయజమాని ఉండేవాడు.

ఆయనకు ఒకే కుమారుడుండేవాడు. ఆ అబ్బాయికికూడా వివాహం అయింది. వారు నలుగురూ సర్వభూత కోటిని దయతో చూస్తూ, కామ క్రోధాలు విడిచి తపస్సు చేసుకుంటున్నారు.

కొడుకూ, కోడలూ ఆ వృద్ధులను సేవిస్తూ ఉండేవారు. ఎవ్వరికీ హానిచేయకుండా ఏ పూటకు ఆ పూట దొరికినదాన్ని తిని తృప్తిగా జీవితం గడుపుతున్నారు.

పరబ్రహ్మమీదనే మనస్సునిలిపి జీవితం సాగించడానికే ఆహారం తీసుకునేవారు. ఆ జీవితంకూడా పరమేశ్వరధ్యానానికే అర్పించేవారు.

అలా ఉండగా ఒకవాడు:

వారు తమ పరిపర ప్రాంతాంలోని చేలలో తిరిగి, అక్కడ రాలిన ధాన్యపుగింజలు ఏరితెచ్చుకుని, దంచి, పండిచేసి, వండుకుని పలుగురూ సమంగా పంచుకున్నారు.

తినడానికి సిద్ధమవుతున్నారు. అటువంటి సమయంలో, ఒక వృద్ధుడు వచ్చాడు. ఆయనకళ్ళులోతుకు పోయాయి. ఏముకలు బయట పడుతున్నాయి. డొక్కలు మాడి ఉన్నాయి.

ఆకలి, ఆకలి అని నీరసంగా అడిగాడు.

ఆయనను ఆదరంగా తీసుకునివచ్చి, తన పక్క కూర్చో పెట్టుకుని

ఆర్యా! తమరు కులశమే కద! మా ఆతిథ్యం స్వీకరించి, అనుగ్రహించండి. ఏ ప్రాణికీ హాని కలుగకుండా, ఏ పాపానికి ఒడిగట్టకుండా మేంతెచ్చుకున్న ధాన్యపుగింజల పిండితో వండిన ఆహారం యిది. దీనితో మీ ఆకలిబాధ నివారించుకోండి! అని గృహయజమాని తపళాగం అయినకు వడ్డించాడు.

అది ఆరగించి తనకింకా ఆకలిగాఉంది అన్నాడు.

ఆ మాట వింటూనే ఆయనభార్య తనతపళాగం యిచ్చింది.

ఇంకా ఆ వృద్ధుని ఆకలిబాధ తీరలేదనితెలిసి కొడుకూ, కోడలూ కూడా వారి ఆహారం ఆయనకు పెట్టారు.

అంతా ఆరగించి, ఆయన ఆనందంతో -

'నాయనా! మీ అతిథిసత్కారం, అన్నదానం నాకు తృప్తి కలిగించాయి. నీతోపాటు నీకుటుంబంలోని వారంతా ఎంతో ఆకలితో బాధపడుతూకూడా మీరు తినబోయే ఆహారం దానంచేసి, పుణ్యం సాధించారు. మీ దానబుద్ధిని సర్వలోకాలు మెచ్చుతుంటాయి.

ప్రపంచంలో ఆకలితో ఉన్న మనిషి ఎటువంటి పాపానికైనా ఒడిగడతాడు. అన్నంకోసం ఎన్నో దారుణాలు చేస్తాడు మానవుడు.

అటువంటి దశలో మీ దానబుద్ధి ఎంతగొప్పదో దేవతలుకూడా గ్రహించారు దయగలిగుండె కలవారికి ఆకలు దూరం అవుతారు. ఈ రెండూవున్న మీకు దివ్యలోకాలు లభిస్తాయి.

ఆకలితో అలమటించే ప్రాణికి యింత అన్నంపెట్టడంకంటే ఏ దానమూ గొప్పదికాదు. అటువంటి అన్నదానంచేసిన పుణ్యాత్ములు మీరు' అంటూండగా దేవవిమానం వచ్చింది. వారందరూ ఆ విమానం ఎక్కి వెళ్ళారు.

ఇదంతా వింటూ చూసిననేము వారు వెళ్ళిన అనంతరం ఆ ప్రాంతములో ఆ అతిథిపాదాలు కడిగినచోట తిరిగాను. తిరిగినప్రక్క ఆ పాదాలు కడిగిన నీటితడి తగిలిన నా దేహంలో ఈ భాగం బంగారు మయమయింది. దానం అంటే అదే.

అనంతరం ఎన్నెన్నో దాన, ధర్మాలుసాగే ప్రదేశాలు తిరిగినా ఈ రెండవప్రక్క దేహం యిలానే ఉండిపోయింది. ఇక్కడకూడా అంతే. నవ్వుతూ వెళ్ళిపోయింది ముంగిస.

ఉత్తమ సంపారి ఇలా ఉండాలి

(ఈ కథ ఆదిపర్వంలో ఉంది.)

"మహామునులారా!
జరత్కారుడనే మహర్షి పేరు మీరు వినే ఉంటారు"

అని సూతుడు కథ మొదలుపెట్టాడు.

"జరత్కారుడు బ్రహ్మచర్య నియమాలు విడువకుండా తపోదీక్షతో అరణ్యాలలో తిరుగుతూ బ్రహ్మపదం చేరడానికి ప్రయత్నిస్తున్నాడు.

అలా ఆయన తిరిగే రోజులలో ఒకనాడు ఒక అడవిలో ఒక విచిత్రం చూశాడు.

క్రింద పెద్దగొయ్యి. దాని ప్రక్కగా ఒకే ఒక్క వేరు ఆధారంగా ఉన్న ఒక రకం చెట్టు.

దానిమీద తలక్రిందులుగా వ్రేలాడుతూ తపస్సు చేసే ఋషులు.

ఆశ్చర్యంతో వారిని సమీపించి:

'అయ్యా! మీరింత తీవ్ర తపస్సు ఎలా చేస్తున్నారు. నాకు కూడా దీని విధానం బోధించండి అన్నాడు.

నాయనా! మేము పరమ విషాదంతో యిలా ఉన్నాం. మా వంశంలో జరత్కారుడనే వాడు పుట్టాడు. వాడు వివాహం చేసుకుని వంశ వృద్ధి చేయకుండా ఉండటం వల్ల ఈ దీన దశలో ఉన్నాం.

ఈ చెట్టుకు మిగిలిన వేరు కూడా జరత్కారుని మరణంతో తెగిపోతుంది. మేము ఈ నరకకూపంలో పడతాం. వాడు వివాహం చేసుకుని సంతానవంతుడై తే మాకు దివ్యలోకాలు దొరుకుతాయి' అన్నాడు.

అప్పుడా ముని:

'అర్యా, నేనే ఆ జరత్కారుడను. మి శ్రేయస్సు కోసం నేను వివాహం చేసుకుని వంశవృక్షాన్ని నిలబెడతాను' అని తనకు తగిన భార్యకోసం అన్వేషణ ఆరంభించాడు.

తనకు కాబోయే భార్య కూడా తన పేరుతోనే ఉండాలని ప్రకటిస్తూ తిరుగుతున్నాడు.

ఈ వార్త విన్నాడు నాగజాతి ప్రముఖుడు వాసుకి.

తన చెల్లెలు జరత్కారువును తీసుకుని ఆ మహాముని దగ్గరకు వచ్చి వినమ్రంగా ఇలా అన్నాడు:

'మహామునీ! ఈమె నా సోదరి. దీని పేరు జరత్కారువు. మీరు ఈమెను వివాహమాడి మన ఉభయ వంశాలూ ఉద్ధరించండి' అని ప్రార్థించాడు.

అందుకు అంగీకరించాడు జరత్కారుడు.

ఒకానొక సుముహూర్తంలో వివాహం జరిగింది. మొదటి రాత్రి గదిలోకి వచ్చిన భార్యతో –

'ధర్మచారిణీ! ఈ రోజు మొదలు నా మనస్సుకి వ్యతిరేకంగా మువ్వు నడిస్తే ఆ క్షణంలో నిన్ను విడిచి వెళ్ళిపోతాను. ఈ నియమాన్ని మరువకు!' అన్నాడు.

జరత్కారువు ఆ నియమానికి అంగీకరించి, నిరంతరం పతిసేవతో జీవితం గడుపుతున్నది.

అలా ఆయన మనసుకి అనుగుణంగా మెలగుతూ, ఆయన అనురాగం పొంది దాంపత్య జీవితం సాగిస్తూ, గర్భవతి అయింది.

రోజులు గడుస్తున్నాయి.

ఒకనాడాయిన తిరిగి తిరిగి వచ్చి ఒక చెట్టు నీడన, తన భార్య తొడమీద తల పెట్టుకుని నిద్రపోతున్నాడు.

సూర్యుడు పడమటి కొండకు చేరాడు.

మునీంద్రుడు గాఢంగా నిద్రిస్తున్నాడు.

అప్పుడామె ఆలోచనలో పడింది.

సంధ్యాసమయంలో జరపవలసిన వేదవిహిత కర్మలకు లోపం రాకూడదు కదా! ఇప్పుడీయనను లేపితే కోపం వస్తుందేమో! లేపకపోతే

ధర్మలోపం జరుగుతుంది. ఆయనకు కోపంవస్తే ఆది నేను భరించాలి. కాని ధర్మలోపం జరగరాదు కదా - అని నిశ్చయించి నిద్ర లేపింది.

ముఖనిద్రకు భంగం కలిగించినందుకు ఆయనకు కోపం రానే వచ్చింది.

'ఎందుకు నాకు నిద్రాభంగం కలిగించావు?' అని తీవ్రంగా అడిగాడు.

'స్వామీ! సంధ్యావసమయం అయింది. మీరు విధ్యుక్తకర్మలు జరపాలి కదా!' అంది.

'ఎంత పెద్దదానివి. నేను నిద్రపోతూండగా అస్తమించడానికి మార్యుడికి ఎన్ని గుండెలు కావాలి! ఈ మాత్రం గ్రహించలేక నన్ను అవమానించావు. కనుక నా నియమ ప్రకారం నిన్ను విడిచి పెడుతున్నాను. అయితే యింత కాలం నువ్వు చేసిన పరిచర్య నాకెంతో సంతోషము కలిగించింది.

ఇప్పుడు నువ్వు గర్భవతివి. సూర్యసమ ప్రభావుడైన కుమారుడు నీకు కలుగుతాడు. వాడు ఉభయవంశాలనూ ఉద్ధరిస్తాడు. మన్ను నిర్విచారంగా మీ అన్నగారి దగ్గరకు వెళ్ళు' అని తన కమండలువు తీసుకుని అయన వెళ్ళిపోయాడు.

విచారంతో జరత్కారువు తన అన్నగారి దగ్గరకు వచ్చింది.

జరిగిన విషయం విన్నాడు వాసుకి. సోదరిని ఓదార్చి, ఆదరంతో చూసుకుంటున్నాడు.

నెలలు నిండిన అనంతరం జరత్కారువు మగబిడ్డను కన్నది.

వాసుకి పరమానందంతో వారుభయులకూ ఉచిత సేవలు చేయించాడు.

పెరిగిన కుమారునికి ఆస్తికుడని పేరు పెట్టారు.

ఆ బాలుడు పెరిగి పెద్దవాడై, సర్వ విద్యలూ నేర్చి చలువురి ప్రశంసలు పొందాడు.

"ఈ ఆస్తీకుడే జనమేజయ మహారాజు ఆరంభించిన సర్ప యాగాన్ని ఆపి తన తల్లి చుట్టాలయిన నాగజాతిని మహా వినాశముద్రం నుండి రక్షించి ప్రఖ్యాతి పొందాడు." జ్ఞానులయినవారు సంసార కూపంలో మునిగిపోక తమ కర్తవ్యం పూర్తిచేసి విరాగు లవాలి.

వాతాపి జీర్ణం

(ఈ కథ ఆరణ్యపర్వంలో ఉంది.)

చాలా రోజులక్రితం మాట.

అగస్త్యుడనే పేరుగల బ్రహ్మచారి ఉండేవాడు. ఆయన తీవ్ర నిష్ఠతో తపస్సు చేస్తూ సర్వ ప్రాణి కోటినీ దయాహృదయంతో చూసే వాడు.

ఆయన తపోదీక్ష మహామహులెందరికో ఆశ్చర్యాన్ని ఆనందాన్ని కలిగించేది. అలా తపస్సు చేసుకుంటూ అరణ్యాలలో తిరుగుతూండగా వాని పితృ పితామహులు కనిపించిరి:

'నాయనా, యోగ్యురాలయిన కన్యను వివాహం చేసుకుని నువ్వు పుత్ర సంతానం పొందాలి. లేకపోతే మాకు ఉత్తమ లోకాలు దొరకవు' అన్నారు.

కులవృద్ధుల మాట శిరసావహించి అగస్త్యుడు తనకు తగిన భార్య కోసం అన్వేషణ ఆరంభించాడు.

తిరిగి తిరిగి విదర్భదేశం చేరాడు.

ఆ రాజుగారి యింట మెరపు తీగెవంటి లావణ్యంతో, నిర్మల పరోవరంలోని నల్ల కలువ వలె పెరుగుతూన్న లోపాముద్రను చూశాడు.

అంద చందాలలోనే కాదు వినయగుణ శీలాలలో కూడా ఆమె యోగ్యురాలని గ్రహించాడు.

ఆ మహారాజు అగస్త్య మహర్షి రాగానే ఆయనకు స్వాగతం పలికి, అర్ఘ్యపాద్యాలతో పూజించాడు.

వారి వరిచర్యలకు సంతోషించి ఆ మునిచంద్రుడు:

'మహారాజా! మా వంశాన్ని ఉద్ధరించే ఉత్తమ సంతానం కోసం నీ కుమార్తెను నా భార్యగా కోరుతున్నాము' అన్నాడు. మహారాజు గుండె దడ దడ లాడింది. మనస్సు ఆందోళనలో పడింది. చీని

చీనాంబరాంతో మణిరత్న భూషణాంతో, హంసతూలికా తల్పంమీద రాజభవనంలో వందలాది దాసీజనాల సేవలందుకుంటూ ఇంద్రభోగం అనుభవించవలసిన తన కూతురు, ఈ మునీశ్వరుడి భార్యగా వనవాసం చేస్తూ పటకుటీరాలలో నార చీరలు ధరించి, కందమూల ఫలాలు తింటూ జీవించగలదా! అనే సందేహంలో పడ్డాడు.

ఈ వార్త విని మహారాజు విచార సాగరంలో మునిగింది.
అది చూసి లోపాముద్ర చిరునవ్వుతో తండ్రిని సమీపించి:

'నా వల్ల మీరు కష్టాలపాలు కానవసరం లేదు. నేను సంతోషంతో ఈ మునీశ్వరుని భార్యగా, ఆయన సేవచేసి వారి అనుగ్రహం పొందుతాను' అంది.

విధి విహితంగా లోపాముద్రా పరిణయం జరిపించాడు మహారాజు.

లోపాముద్ర తన ఆభరణాలు, చీని చీనాంబరాలు విడిచి నార చీరలతో సామాన్య మునిపత్నీ వేషంతో ఆయన వెంట అరణ్యానికి వచ్చి నిరంతరం పతిసేవలో ఆయన హృదయాన్ని చూరగొన్నది.

గంగానదీ తీరాన రమణీయ వనంలో పట కుటీరంలో రాజపుత్రిక నార చీరలతో చలిగాలులూ, వేడిగాడ్పులూ లెక్కచెయ్యకుండా ఎంతో ఓర్పుతో సేవలు చెయ్యడం ఆ మునిని ఎంతగానో ఆలరించింది.

అయినా ఆయన తన ఔషధర్మాన్ని విడువకుండా వేదవిహిత కర్మలే కొనసాగిస్తున్నాడు. రోజులు సాగిపోతున్నాయి. కాలచక్రం తిరుగుతున్నది.

ఆ విధంగా కొంతకాలం గడిచాక ఒకనాడు లోపాముద్ర ఋతు స్నానం చేసి పర్యాంగ శోభతో ఆశ్రమ ప్రాంగణంలో పడయాడుచుండగా మహర్షి మనస్సు చలించింది.

ఆమెను చేరదీసి, చెయ్యిపుచ్చుకుని; ఉగ్గ ముద్దాడబోగా ఆమె మందహాసంతో వెనుదిరిగి:

'స్వామీ! ఆశ్రమ ధర్మము సారం మనం ఈ పట కుటీరంలో దర్భ శయ్యలమీద జీవితం గడుపుతున్నాం. ఇప్పుడు మీకు సంసార సుఖం కావాలంటే, నేను మానాన్న గారింట ఏ భోగభాగ్యాలతో ఉండే దానినో అవి సమకూర్చగలిగితే, సుఖంగా ఆ సంతోషం మీకు అందివ్వ గలను' అని క్షణం ఆగి, మీ వంటి మహా తపస్వికి అవి సమకూర్చడం నిమిషాలలో పని. నా ముచ్చటలు పూర్తి కాకుండా అవి సమకూర్చండి' అంది.

ఆలోచించాడు, ఆ ముని శ్వరుడు. ఈ సాంసారిక సుఖంకోసం తపశ్శక్తిని వ్యయం చేయడం యిష్టం లేకపోయింది.

ఏ మహారాజు నయినా అర్థించాలని బయలుదేరాడు. వెళ్ళి ముగ్గురు మహారాజులను దర్శించి:

'ఎవరికీ కష్టం కలగకుండా మీ ఆదాయంలో నా కెంత దానం చెయ్యగలరు', అని అడిగాడు.

వారందరూ తమ ఆదాయ వ్యయాలు సమంగా ఉన్నా యన్నారు.

వారి సూచనానుసారం ఇల్వలుడనే దానవరాజు దగ్గర కావలసిన సంపదలన్నీ ఉన్నాయన్నారు. ఆయన ఈ రాజులను వెంటబెట్టుకుని అటే బయలుదేరాడు.

ఈ ఇల్వలుడు వాతాపినోదరుడు. వారిద్దరూ ఒక అరణ్యంలో ఉంటూ ఆ దారిని వచ్చేవారిని భోజనానికి పిలుస్తారు. వారు రాగానే వాతాపి మేకలా మారిపోతాడు.

ఆ మేకను చంపి వండి పెడతాడు, ఇల్వలుడు. వారు హాయిగా భుజించాక ఇల్వలుడు:

'సోదరా, వాతాపీ', అని పిలవగానే వాడు పొట్ట చీల్చుకుని బయటవడగానే అన్నదమ్ములిద్దరూ ఆ అతిథిని వండుకు తింటారు.

అది వారి జీవన విధానం.

అగస్త్యుడు తనతో రాజులను వెంటబెట్టుకుని రాగానే వినయంగా వెళ్ళి వారికి స్వాగతం పలికి ఆశ్రమానికి తీసుకు వెళ్ళారు.

వారి ఎదురుగానే మేకను వండి పెట్టబోగా ఆ రాజులు భయంతో మునివైపు చూశారు.

ఆయన వారికి అభయమిచ్చి వండినదంతా ముందునాకు వడ్డించు. మిగిలితే వారి విషయం చూద్దాం' అన్నాడు.

సరిగ్గా అదే సమయానికి ఇల్వలుడు –

సోదరా! వాతాపీ'! అని అరిచాడు.

అదివిని అగస్త్యుడు: 'ఇంకా ఎక్కడ వాతాపి! వాడింక తిరిగి రాడు', అని నవ్వగా ఇల్వలుడు భయపడి:

'స్వామి! క్షమించండి' మీకు వా నర్వ వంచదలూ యి స్తాను, అని తన వద్ద నున్న మణిరత్న మువర్ణ రాసులు రథంమీద ఉంచి ఆయనకు అర్పించాడు.

ఆయన కదలబోతుండగా ఆనునను వంహరించబోగా మహర్షి వెను తిరిగి హుంకరించాడు. ఇల్వలుని దేహం గుప్పెడు బూడిద అయింది.

మహాముని ఆ వంపదతో ఆశ్రమానికి వచ్చి:

'ధర్మచారిణీ! లోకంలో అందరిలా ఉండే పుత్రులు, అవంఖ్యాకంగా కావాలా! గుణశీల వంతుడయిన కుమారుడు ఒకడు కావాలా! అని అడిగారు.

ఆవిడ గుణవంతు డొకడు చాలువంది.

అవంతరం ఆ దంపతుల వంసార యాత్రా ఫలంగా దృఢదస్యుడనే మహాతపస్వి ప్రభవించాడు.

వాతాపిజీర్ణం జీర్ణం జీర్ణం వాతాపిజీర్ణం అనే వానుడి ఈ కథ వల్ల పుట్టింది. ఇది భోజనానంతరం ఉచ్చరి స్తే తిన్నది బాగా జీర్ణమవుతుందని పెద్ద లంటారు.

శిబిచక్రవర్తి దాతలలో పాటిలేనివాడు

(అరణ్య పర్వంలో రోమశ మహర్షి ధర్మరాజుతో చెప్పిన కథ)

ఉశీనరుడనే మహారాజుండేవాడు. ఆయన కుమారుడు శిబి. ఈయన మహాదాతగా లోకలోకాలలో ప్రఖ్యాతి పొందాడు.

అంతటి కీర్తి వచ్చిన శిబి చక్రవర్తి దాన విశేషం ఏమిటో పరీక్షించాలని ఇంద్రుడు, అగ్ని బయలుదేరారు.

అగ్ని హోత్రుడు పావురం రూపం ధరించాడు.

దేవేంద్రుడు డేగలా బయలుదేరాడు.

ఆ పావురాన్ని తరుముతూ డేగవస్తున్నది. పావురం గజ గజ వణుకుతూ ఎగిరి ఎగిరి అలసటతో శిబిచక్రవర్తి దగ్గరకు వచ్చివడి, 'శరణు శరణు, మహారాజా'! అని ప్రార్థించింది.

అప్పుడు అక్కడే ఉన్న రాజపురోహితుడు:

'మహారాజా! ఈ పావురం ప్రాణభయంతో నిన్ను శరణువేడింది. ఏ జీవికయినా ప్రాణమంత ప్రీతికర మయింది మరొకటి లేదు. అలానే ప్రాణరక్షణ కంటె ఉత్తమ కర్మలేదు.

కాని-పావురాలను వేరదీయడం మృత్యు సూచక మంటున్నారు విద్వాంసులు. దానికి ప్రాయశ్చిత్తం తప్పదు' అన్నాడు.

అది విని ఆ పావురం:

"మహారాజా! ఆ డేగకు భయపడి నిన్ను శరణువేడాను. నేనొక మహామునిని. ఆ రూపం విడిచి యిలా తిరుగుతున్నాము. దీనులకూ, అసమర్థులకూ మహారాజే రక్షకుడని వేదాలు ఘోషిస్తున్నాయి కనుక నిన్ను శరణు వేడుతున్నాము" అంది.

అప్పటి కక్కడకు వేరొక డేగ:

'మహారాజా! ప్రతి జీవికీ ఎన్నో రూపాలు ప్రాప్తిస్తాయి. ఇది పావురమై నిన్ను శరణు వేడింది. అయితే పావురాలు డేగలకు ఆహారం

అని మరిచిపోకు. నా నోటి దగ్గర ఆహారమయిన ఈ పావురాన్ని విడిచి పెట్టి నా ప్రాణాలు కాపాడు" అంది.

ఆ పక్షుల మాటలు వింటున్న శిబిచక్రవర్తి మనస్సు ఆందోళనలో పడింది.

'ప్రాణ భీతితో వచ్చి శరణు వేడిన వారికి అభయమివ్వని రాజు యొక్క దేశంలో వానలు కురియక, పంటలుమాడి క్షామదేవత విలయ తాండవం చేస్తుంది. పయిగా అటువంటి రాజ్యంలో ప్రజలకు రక్షణలేక నానా బాధలు పడతారు. అందువల్ల మహారాజు నరకంలో పడతాడు.

మరి - ఈ డేగ ఆకలితో ఉంది. దాని ఆహారం పావురం. దాని నోటిముందు అన్నం తీసెయ్యడమూ పాపమే. ఇప్పుడు నా కర్తవ్యం ఏమిటి?' అని ఆలోచించి, ఆలోచించి రాజు -

'ఓ డేగా! నీకు యింతకంటె రుచిగా ఉండే, బలం కలిగించే ఆహారం యిప్పిస్తాను. దీన్ని విడిచిపెట్టు' అన్నాడు.

డేగ: మహారాజా! ఈ పావురంమాంసం కంటె రుచికరమయిన ఆహారం మరొకటి లేదు. ఏ పక్షీ దొరకనప్పుడు పావురాలనే మాకు ఆహారంగా యిచ్చాడు బ్రహ్మదేవుడు.

శిబి: ఓ డేగా! శరణు వేడిన ఈ పావురాన్ని విడిచి ధర్మహాని చెయ్యను. నా ప్రాణాలు వదులు కుంటాను కాని అభయమిచ్చిన ప్రాణికి హాని జరగనివ్వను. ఈ విషయం లోకాలన్నిటికీ తెలుసు. అందుచేత నువ్వు పావురాన్ని విడిచి ఏమయినా అడుగు.

డేగ: మహారాజా! నువ్వు అంత దయచూప దలిచినట్లయితే నా మాట విను. నీ కుడితొడ చీల్చి దానిలోని మాంసం తీసి ఈ పావురం బరువుతో సమంగా తూచి ఆ మాంసం నాకియ్యి. ఆరగిస్తాను.

ఇది వింటూనే శిబి చక్రవర్తి, క్రామ తెప్పించి ఒక పయిపు పావురాన్ని ఉంచి, కత్తితో తనకుడి కోపి మాంసం తక్కెడలో ఉంచాడు. ఎంత మాంసం పడుతున్నా పావురం బరువుకి సమం కావడం లేదు. రెంతపడొడ, చెయ్యికోపి పెట్టినా అది తూగలేదు. అంతతో శిబికాసే క్రామలో తూర్చివాడు.

డేగ: చాలు. నేను వెళుతున్నాము, అని ఎగిరిపోయింది.

అది చూసి శిబిచక్రవర్తి:

'ఓ పావురమా! నువ్వెవరవు. ఏమిటి నీ కథ'? అని అడిగాడు.

'మహారాజా! నేను అగ్నిహోత్రుడను. ఆ డేగ దేవేంద్రుడు. నీ కీర్తిని, నీ శరణాగత రక్షణ దృష్టినీ, దాన శక్తినీ పరిశీలించాలని వచ్చాం. నువ్వు విజయం పొందావు. నీ యశశ్చంద్రికలు ఈ భువన భవనం అంతటా వ్యాపిస్తాయి. నీకు కలిగే కుమారుడు కూడా నీ కీర్తిని నిలబెడతాడు', అని అదృశ్యమయింది.

ఈ విధంగా శరణువేడిన ప్రాణికోసం తన శరీరాన్నే దానం చేసిన మహాపురుషుడు కనకనే ఈ నాటికీ శిబి చక్రవర్తి పేరు ప్రఖ్యాత మయింది. దాతలపేరు చెప్పేటప్పుడు ఆ పేరు తప్పని సరిగా చెప్పుకుంటారు.

గజకచ్ఛప సంగ్రామం

(ఆదివర్యంలో ఎన్నెన్నో చిత్రవిచిత్రమైన కథలున్నాయి. అందులో ఒకటి గరుత్మంతుడు తనతల్లి వినతకు దాస్యం తప్పించడానికి నాగులకోరికమీద 'అమృత కలశం' తేవడానికి బయల్దేరుతాడు. దారిలో తన ఆకలితీరేదారి చెప్పమని తండ్రి అయిన కశ్యప ప్రజాపతిని అడిగాడు. ఆయన చెపుతున్నాడు.)

నాయనా!

ఇక్కడకు సమీపంలోనే ఒకానొక దివ్యమైన సరోవరం ఉంది. అది కలువలతో, కమలాలతో, వివిధరకముల జలపక్షులతో నయనానందకరంగా ఉంటుంది. ఆ సరోవరంలో ఒక పెద్ద కచ్ఛపం(తాబేలు)ఉన్నది. కొలను ఒడ్డునే ఒక మత్తగజం ఉన్నది.

ఈ ఏనుగు తన పొడుగాటి తొండంతో ఆ తాబేలుమవట్టిలాగి హింసిస్తూండేది. తాబేలు ఏనుగుకాళ్ళుపట్టి లోఎలకు ఈడ్చి హింసపెడ్తూ ఉండేది.

అలా అవి ఎన్నో ఏళ్ళుగా కొట్టుకుంటున్నాయి. ఆ రెండు జంతువులూ నీకు ఆహారంగా పరిపోతాయి అన్నాడు.

అదివిని గరుత్మంతుడు:

'పితృపూజ్యా! వాటిమధ్య ద్వేషకారణం ఏమిటి? ఏనుగుతో తాబేలుకు పోరాటం ఎలా సంభవం!' అని ప్రశ్నించాడు.

కశ్యపుడు:

"నాయనా! ఆ ప్రాణులు రెండూ పూర్వజన్మలో మానవులు. అన్న తమ్ములుగాపుట్టాయి. పెద్దవాడు విభావసుడు. రెండోవాడు సుప్రతీకుడు.

ఇద్దరు నిత్యం ప్రాతఃకాలంలోలేచి స్నానసంధ్యావందనాలు ముగించి, నియమవ్రత పరాయణులయి పరబ్రహ్మను ఆరాధించేవారు. అయితే వారికి కొంత ధనసంపద ఉంది. ఆ ధనంలో తనవంతు తనకు పంచిపెట్టమన్నాడు సుప్రతీకుడు.

అన్న విభాసుడు:

'తమ్ముడూ! ప్రలోభంపుట్టినవారు పంచదలు పంచుకుంటారు. మనం అన్నదమ్ములం. మనకు లోభంపనికిరాదు. పైగా ధనవ్యామోహంవల్ల ద్వేషం పెరిగి కలహాలు వస్తాయి. అప్పుడు ఇరుగు పొరుగులు పరిష్కారం చెయ్యడానికివచ్చి ఈ భేదభావాలు రెచ్చగొడతారు: అందువల్ల మనం పర్వనాశనం అవుతాం. కనక పంపకాలమాట ఎప్పుడూ మనస్సులోకి రానివ్వకు. ఇంటి పెద్దకొడుకు తండ్రితో సమానం. నువ్వు నా బిడ్డవంటివాడవు' అని సముదాయించ బోయాడు.

సుప్రతీకుడు వినలేదు. ఏమయినాసరే పంపకాలు జరిగి తీరాలన్నాడు.

అంతలో విభాసుడికి ఆగ్రహం వచ్చి —

'అన్నగారి మాటమీద గౌరవంలేకుండా ఉన్న నువ్వు మహారణ్యంలో ఏనుగు గర్భానపడి, గజజన్మఎత్తు' అని శపించాడు.

సుప్రతీకుడు మరింతకోపంతో — 'అదే అరణ్యంలో చెరువులో తాబేలువై పుడతావు నువ్వు' అని శపించాడు.

ఇద్దరూ పవిత్రమానవ శరీరాలు విడిచి జంతువు లయ్యారు. అది మొదలుగా ఆ ఏనుగు గట్టుమీదనిలిచి ఘీంకరిస్తుంది. తాబేలూ నీటిమీద తేలి అలలు రేపుతుంది. యుద్ధం ఆరంభ మవుతుంది.

అలా అవి నిర్విరామంగా పోరాడుతుంటున్నాయి ఆ చెరువులో.

ఆ ఏనుగు ఎత్తు ఆరు యోజనాలు, పొడవు పన్నెండు యోజనాలు.

తాబేలు చుట్టుకొలత పది యోజనాలు, మందం మూడు యోజనాలు.

ఈ రెండు జంతువుల సంగ్రామంలో ఆ సరోవరం, దాని పరిసర వనం గగ్గోలయి పోతున్నాయి.

ఆ చెరువులో నీరు తాగడానికి అవకాశం లేదు.

ఆ వనంలో ఏ మృగమూ హాయిగా ఆహారం తీసుకు తిరగడానికి అవకాశంలేదు.

ఆ రెండుజంతువులనూ నువ్వు ఆహారంగా తీసుకుంటే అవ్వుడు ఆ చెరువూ, వసిమూ, మరికొన్ని ప్రాణులకు ఆధారమవుతాయి. ఆ ప్రాంత ములో వక్షులూ, జంతువులూ స్వేచ్ఛగాతిని, తాగి, తిరుగుతాయి. వెళ్ళు, నీకు శుభం" అని తండ్రి ఆశీర్వదించాడు,

గరుత్మంతుడు తండ్రికి నమస్కారంచేసి సెలవు తీసుకున్నాడు.

ఒకసారి ఆకాశానికి ఎగిరి, సరాసరి ఆ సరోవర ప్రాంతానికి వచ్చి మూశాడు.

తొండం ఎత్తి ఏనుగు ఘీంకరిస్తున్నది. తాబేలు అలలు రేపుతున్నది.

ఒక్కవూపులో క్రిందికిదిగి గరుత్మంతుడు ఒక కాలిగోళ్ళకు తాబేలును తగిలించి, రెండవ కాలిగోళ్ళతో ఏనుగును అందుకుని విశాలమైన పర్వత శిఖరానికి పోయి హాయిగా ఆరగించాడు.

ఈ విధంగా ఆ అన్నదమ్ములపోరు ముగిసింది.

ఈ కథను విన్నవారే దీర్ఘకాలంసాగే పోటీలనూ, పోరాటాలనూ గజకచ్ఛపసంగ్రామంతో పోలుస్తూంటారు.

చిరంజీవులు

(అరణ్యపర్వంలో మార్కండేయుడు చెప్పిన కథ యిది)

పాండవులు అరణ్యవాసం చేస్తున్న రోజులలో వారికి మార్కండేయ ముని దర్శనభాగ్యం లభించింది.

ఆయనకు అర్ఘ్యపాద్యాలిచ్చి పూజించారు. కుశల ప్రశ్నలు సాగినవి. పాండవుల వంటి ధర్మవరులకు కలిగిన క్లేశాలకు ఆయన కొంత పేపు విచారించి, యింతకంటె దుఃఖాల పాలయిన శ్రీరామచంద్రుల కథ, నలదమయంతుల కథ వివరంగా చెప్పి కొంత ఓదార్పు కలిగించాడు.

అలా వారికి ఏవేవో పురాతన రాజవంశాల గాథలూ, మహర్షుల విశేషాలూ చెపుతున్నాడు.

ఒకనాడు ధర్మరాజు వినయంగా, చేతులు జోడించి:

'మహర్షీ! నా కొక ప్రశ్న వచ్చింది' అని అడగడానికి సంకోచించాడు. మార్కండేయుడు చిరునవ్వు నవ్వి:

'తెలియని విషయాలు తెలుసుకోవడం దోషం కాదు నాయనా! నీ సందేహం ఏమిటి, అడుగు' అన్నాడు.

'మహాముని! మాకు తెలిసినంత వరకూ మీరే చిరంజీవులు. మీరు కాక మరెవరయినా చిరంజీవులున్నారా' అని అడిగాడు.

మార్కండేయ ముని చిరునవ్వుతో, తన తెల్లని వండు గడ్డం సవరించి, 'ధర్మనందనా! మంచి ప్రశ్న అడిగావు. తప్పకుండా తెలుసుకోదగ్గది. సావధానంగా వినుము'.

ప్రాచీన కాలంలో ఇంద్రద్యుమ్నుడనే పేరుగల మహారాజు ఉండేవాడు. ఆయన ఎన్నెన్నో దానాలు చేశాడు. ప్రపంచంలో అంతటి ధర్మపురుషుడు లేడని ఖ్యాతి పొందాడు. రాజర్షిగా పేరుపొంది ప్రజలందరి మన్ననలూ పొందిన ఆ పుణ్యపురుషుడు కాలం చెల్లగానే స్వర్గం చేరాడు.

అక్కడ కొన్ని వంవత్సరాలు గడిచాయి. అవ్వటికి ఆ మహారాజు పుణ్య కర్మలతో సాధించుకున్న ఫలం పూర్తిగా అయిపోయిందని క్రిందికి వంపేశారు.

భూలోకానికి వస్తుండగా నేను కనిపించాను. కనిపించగానే నన్ను చూచి: 'మహర్షీ! మీరు నన్ను ఎరుగుదురా!' అని అడిగాడు.

అవ్వటికి నేను చిరకాలంగా తీర్థయాత్రలతో, పుణ్యకర్మలతో, ఉప వాస వ్రతంతో కృశించి ఉన్నాను. అందుచేత 'నాకు గుర్తులేదయ్యా' అన్నాను.

'స్వామీ! మీకంటె ముందు పుట్టిన ప్రాణి ఏదయినా జీవించి ఉన్నదా!' అని అడిగాడు.

'హిమాలయ వర్వత ప్రాంతంలో ప్రావారకర్ణం అనే పేరు గల గుడ్లగూబ ఉంది అది నాకంటె పెద్దది. కొంచెం శ్రమ పడితే దానిని చూడగలవు,' అన్నాను.

'ఇంద్రద్యుమ్నుడు నన్ను వెంటబెట్టుకుని హిమాలయానికి వచ్చి ఆ గుడ్లగూబను వేరి: 'మవ్వు నన్ను ఎరుగుదువా!' అన్నాడు. తెలియదని తల ఊపింది, ఆ పక్షి. 'అయితే నీకంటె ముందు పుట్టిన వారిని ఎవరినయినా ఎరుగుదువా!' అని అడిగాడు.

'అయ్యా! ఇక్కడకు యోజనాల దూరంలో ఒక సరోవరం ఉంది. దానిని ఇంద్రద్యుమ్న సరోవరం అని పిలుస్తారు. ఆ కొలనులో వాడి జంబుమనే పేరు గల కొంగ ఉంటుంది. అది నాకంటె పెద్దది,' అంది.

ముగ్గురూ కలిసి ఆ చెరువు దగ్గరకు చేరారు. ఆ మహారాజు మామూలు ప్రశ్న అడిగాడు. అప్పుడా కొంగ:

'ఈ కొలనులోనే అకూపారం అనే పేరు గల తాబేలు ఉంది. అది నాకంటె ముందు పుట్టింది', అని జవాబిచ్చింది.

ఆకూపారాన్ని పిలిచి యిదే ప్రశ్న వేయగా, అది కన్నీరు విడుస్తూ:

'అయ్యా! ఆయన వెయ్యి మారులు యజ్ఞం చేసి వెయ్యి యూప స్తంభాలు వేయించాడు. ఆయన దానం చేసిన గోవుల రాకపోకలతో భూమి దిగబడి యింత పరోవరం అయింది. ఇది ఆయన చలవ', అంది.

ఆ క్షణంలో దేవతలు ఆయనను స్వర్గం తీసుకు వెళ్ళారు. అంటే మన కీర్తి భూలోకంలో ఉన్నంత కాలం మనం స్వర్గంలో ఉంటాం.

ధర్మవరులను పరాభవించ వద్దు

(ఈ కథ అరణ్యపర్వంలో ఉంది)

పాండవులు జూదంలో ఓడిపోయి, అడవులకు వచ్చారు. వారితో పాటు ఎందరో వేదవిదులు కూడా అనుసరించి రాగా, వీరందరి పోషణ భారం ఎలా నిర్వహించగలనా అని ధర్మరాజు విచారంలో మునిగాడు.

అప్పుడు వారి పురోహితుడు ధౌమ్యుడు:

'ధర్మవంచనా! రాజవంశీయుడు తనను ఆశ్రయించిన వారికి అన్నపానాలు సమకూర్చి వారి యోగక్షేమాలు చూసుకుంటూ ఉండాలి. మీ ప్రాచీను లందరూ ఈ ధర్మ నిర్వహణ సాగించారు. తపస్సుతో, యోగశక్తితో వారు తమ ప్రజలకు ఈ రక్షణ సాగించారు.

అంతకంటే ముఖ్యాంశం ఉంది:

ఈ సృష్టి ప్రారంభం వేళ జీవకోటి అంతా ఆకలి బాధతో కటకట లాడుతుంటే అది చూసిన సూర్యభగవానుడు తాను ఉత్తరంగా పయనించి భూమిలోని సారాన్ని గ్రహించి, అనంతరం దక్షిణంగా తిరుగుతూ ఆ సారాన్ని మళ్ళీ భూమికి అందిచ్చేవాడు. అదే సమయంలో చంద్రుడు మేఘ రూపంలో ఉన్న సూర్యతేజస్సును వర్షంగా మార్చి, ఆ జలధారలతో ఓషధులను అందించేవాడు. ఆ ఓషధులలోని ఆరు రసాలూ షడ్రుచులుగా జీవకోటికి ఆహారం అయాయి.

అంటే సర్వ జీవకోటికీ వెలుగునిచ్చే సూర్యుడే అన్నదాత. ఆయనను ప్రార్థించి నీ కోరిక నెరవేర్చుకో' అన్నాడు.

పురోహితుల ఆదేశానుసారం ధర్మరాజు అరుణోదయానికి లేచి గంగా తీరానికి వెళ్లి, స్నానం చేసి పవిత్ర హృదయంతో సూర్యుని ఆరాధించాడు.

ఆ నిర్మల హృదయుని తపోదీక్షకు సంతోషించి సూర్యుడు ప్రసన్నుడై వాని కోరిక ప్రకారం ఒక తామ్ర పాత్ర యిచ్చి:

'ధర్మవందనా! ఇది అక్షయ పాత్ర. ఎందరి కయినా ఇది అన్న పానాలు సమకూరుస్తుంది. అయితే, నీ భార్య పాంచాలి భోజనం చేసి, ఈ పాత్రను పరిశుద్ధం చేసిన అనంతరం ఆ పూటకు మరి భోజనం రాదు. అంటే అతిథి పూజలు పూర్తి చేసే వరకూ, ఆవిడ భుజించదు కదా! అందు చేత నీ కోరిక తీరింది. ఇది తీసుకు వెళ్లు' అన్నాడు.

అపరిమితానందంతో ధర్మరాజు తిరిగి వచ్చి, ఆనాటి నుండి తనతో వచ్చిన వారికే కాక, అతిథి అభ్యాగతులకు కూడా అన్నదానం చేసి కీర్తి పొందుతున్నాడు.

ఈ కబురు విన్నాడు దుర్యోధనుడు.

ఆ సమయానికే అక్కడకు చేరిన దుర్వాసమహర్షిని ఆరాధించి పాండవులను ఏ విధంగా నయినా పరాభవించాలని కోరాడు.

దుర్వాస మునీంద్రుడు అంగీకరించి బయలుదేరి వచ్చాడు.

విషయం తెలిసిన వాడు కమక పాండవులూ, పాంచాలీ కూడా భోజనం చేశాక వారిని చేరి, కుశల ప్రశ్నలు ముగించి:

'నా శిష్యులతో పాటు నాకు ఆతిథ్యం యివ్వాలి అన్నాడు.

ధర్మరాజు సంతోషంతో ఆ వార్త పాంచాలికి చెప్పాడు.

వంట యిల్లు కడుగుతున్న ఆ ఇల్లాలి గుండె గతుక్కుమంది.

'నదీస్నానం చేసి రాగలం. ఈ లోపున పర్వం పన్నద్ధం కావాలి' అని వలికి మునీంద్రుడు వెళ్ళాడు.

ద్రుపద రాజనందన రెండు చేతులూ జోడించి వాసుదేవుని ప్రార్థించింది. నిర్మల చిత్తంతో ఆమె ధ్యానించే వరికి దీనజన శరణ్యుడైన వాసుదేవుడు చిరునవ్వుతో ప్రత్యక్షమై:

'అమ్మాయీ! ఈ నాటి శాక పాకాలలో ఏ లేశమైనా ఉంటే నా చేతిలో పెయ్యి' అన్నాడు.

'అక్షయ పాత్ర కూడా శుద్ధి చేశాను. కృష్ణా! ఎందుకీ పరీక్ష!' అంది.

'కాదమ్మా! నా మాట విని ఒక్క మారు ఆ పాత్రలోకి చూడు, అన్నాడు.

ఆయన మాట కాదనలేక, అక్షయ పాత్రలో చెయ్యి పెట్టింది.

దాని అంచున ఒక అవిశ ఆకు దొరికింది. అది తీసి కృష్ణుని చేతిలో ఉంచగా ఆయన దానిని నోట ఉంచుకొని:

'ముల్లోకాలకూ తృప్తి!' అని వెళ్ళిపోయాడు.

ద్రుపద రాజనందన అతిథుల కోసం ఎదురు చూస్తున్నది. ఎంత సేపయినా వారు రావడం లేదని భీముని పంపారు.

ఇక్కడ వాసుదేవుడు 'ముల్లోకాలకూ తృప్తి' అన్న క్షణంలో దుర్వాసునికీ, ఆయన శిష్యులకూ, కడుపు నిండుగా భుజించిన ఆయాసం కలిగి వారు అటే వెళ్ళిపోయారు.

నదీ తీరానికి వచ్చిన భీమునికి అక్కడి మునులు:

'నాయనా! దుర్వాసుల వారు శిష్య పరివేతం స్నానం చేస్తూనే సుష్ముగా భుజించిన తృప్తితో త్రేన్చుకుంటూ వెళ్ళిపోయారు' అని చెప్పారు.

భీముడు తిరిగి వచ్చి ఆ వార్త చెప్పగా అందరూ ఆశ్చర్యపోయారు.

('ధర్మపరులను పరాభవించడానికి ప్రయత్నిస్తే ధర్మ రక్షకుడు వారినే పరాభవం పాలుచేస్తాడు, అని మాతుడు భారతకథను వినిపించాడు.)

భర్తను ఎలా వశం చేసుకోవాలి?

(ఈ కథ ఆరణ్య పర్వంలో ఉంది)

భారతంలో కూడా ఈ భామామణి ఉన్నదా! అని ఆశ్చర్య పడే వారు లక్షలకు వయిగా ఉంటారు. కాని లక్ష శ్లోకాల మహా భారతంలో ఈ సత్యభామ ఉండేది అయిదారు నిమిషాలు. ఆ కొంచెం సేపులోనే ఆవిడ మన మనస్సును పట్టుకుంటుంది. చూడండి.

శకుని ఆడిన మాయ జూదంలో ఓడిన పాండవులు అరణ్యవాసం చేస్తున్నారు. కొద్ది రోజులలో అది పూర్తి అయి అజ్ఞాత వాసానికి వెళ్ళాలి.

అటువంటి సమయంలో చుట్టపు చూపుగా వచ్చాడు వాసుదేవుడు. ఆయన వెంట సత్యభామ కూడా వచ్చింది.

అక్కడ నాలుగయిదు రోజులు గడిపారు. ఒకనాడు పాండవపత్ని ద్రౌపదీదేవి విశ్రాంతిగా ఉన్న వేళ, ఎవరూలేనిచోట, సత్యభామ ఆవిడ దగ్గరకు చేరి, కొంతసేపు లోకాభిరామాయణం అయాక –

'వదినా! ఒక్కమాట అడగాలని ఉంది. ఏమీ అనుకోకుండా, దాచుకోకుండా చెపుతావా?' అంది.

ద్రుపద రాజనందన చిరునవ్వు నవ్వి:

'అదేమిటి వదినా! నీ దగ్గర దాపరికం ఏవుంటుంది నాకు', అంది.

సత్యభామ: వదినా! ఇన్ని రోజులుగా చూస్తున్నాము. ఒక్క నాడు నీ అయిదుగురు భర్తలలో ఎవ్వరూ నిన్ను పరుషంగా పలకరించడం కాని, కన్ను ఎర్రజేసి చూడడం కాని కనిపించదు. అందరూ అనురాగంతో ఆప్యాయంతోనే నిన్ను చూస్తున్నారు. ఈ విద్య ఎలా సాధించావు?

ఏ మంత్రం వేస్తే, ఏ మందు పెడితే, ఏ వ్రతం చేస్తే, ఏ పదీ స్నానం చేస్తే యింతటి అనురాగాన్ని భర్తనుంచి పొందవచ్చునో చెప్పు,' అంది.

ద్రౌపదీ దేవి అంతా విని, మందహాసం చేసి

'వదినా! ఎంత అమాయకురాలివమ్మా! లోకోత్తర పురుషుడయిన మా అన్నయ్యకు భార్య వయిన నీకు ఇటువంటి ఆలోచన ఎలా వచ్చిందమ్మా! అయినా అడిగావు కనక విను.

నువ్వు చెప్పిన వ్రతాలూ, నోములూ, స్నానాలూ, మందులూ, మాకులూ, మంత్రతంత్రాలూ మనకు కాదమ్మా.

పతివ్రతా ధర్మాలు తెలియని కుంటలూ, నీచులూ అటువంటి వాటి కోసం ఆలోచిస్తారు. మనమనస్సులో ఆ వెర్రి ఊహ పుట్టనే కూడదు. పుట్టినా మరుక్షణంలో దానిని పారదోలి మనస్సును పతిసేవలో లగ్నం చేసి నిర్మలంగా ఉంచుకోవాలి.

ధర్మ పరిరక్షణకు ఈ విధంగా మందులూ, మంత్రాలూ ఉపయోగిస్తున్న సంగతి వారికి తెలిసిందంటే యింక చెప్పాలా!

పాముదూరిన యింటిని ఎలా చూస్తారో అలా చూస్తారు. వారి మనస్సు అశాంతితో నిండి, మనమీద ఉన్న ప్రేమ కూడా పోయి ద్వేషం పుడుతుంది.

ఎవరో ఏదో మందు తెచ్చి తినిపించమంటారు. దానివల్ల కొందరు మరణించారనీ, కొందరికి వివరీతంగా రోగాలు వచ్చాయనీ, మరికొందరు పిచ్చివారయి ఎందుకూ కొరగాకుండా పోయారనీ విని ఉంటావు.

ఈ మందుల వల్ల నడి వయసులోనే మునలితనం వస్తుందనీ, కొందరికి మాట పడిపోయి మూగవారు అవుతారనీ, కొందరు చెవిటివారయారనే వినే ఉంటావు. అందువేత ఆ ఆలోచన వదులుకో.

నేను ఎలా సాధించావంటావా! అది చాలా సుళువు వదినా!

ముందుగా అహంకారం వదిలేశాము. దురభిమానాన్ని దూరంగా తరిమాము. సౌధ్యమయివంతా పెదవి విప్పి మాట్లాడము. తప్పని పరి అయితే చిరునవ్వుతో మృదువుగా మాట్లాడుతాము. ఏనాడూ కరకుగా, పరుషంగా మాట్లాడి ఎరగము. మాటతోనే కాదుటమ్మా మనం ఎదుటివారి హృదయాన్ని జయించేది!

ఇక -

నిరంతరం వారి మనసు గ్రహించి దానికి అనుగుణంగా వడుచు తుంటాను. మాకు పరిచయం లేని కొత్తవారితో అసలు మాట్లాడను. ఎక్కడకు వడితే అక్కడకు వెళ్ళను. అనవసర విషయాలలో జోక్యం కలిగించుకోను.

వీరు ఏ పనిమీదనో అటూ ఇటూ వెళ్ళిపోతే, వారు రాగానే నవ్వుతూ ఎదురు వెళ్ళి వారిసేవ కోసం ఎదురు చూస్తాను.

వీరి అవసరాలన్నీ నేను స్వయంగా చూసుకుంటానే తప్ప, అది మా దాసదాసీజనానికి విడిచిపెట్టను.

వారు నాకు ఏ విషయం చెప్పినా అది వర రహస్యంగా దాచుకొంటాను. ఎంత చిన్న విషయమయినా సరే, ఆ మాట యితరులకుచెప్పను.

ఈ యింట్లో ఎవరికి ఏది యిష్టమో నాకు తెలుసు. ఆ పదార్థాలు స్వయంగా వండి, నేనే ఎడ్డించి, నవ్వుతూ మాట్లాడుతూ వారి చేతులోయిగా భోజనం చేయిస్తాను.

సోమరితనాన్ని నా దరిదాపులకు రానివ్వను. మా గృహం నిత్యం పరిశుభ్రంగా కలకల లాడుతూ ఉండేలా చూసుకుంటాను.

వారితో మాటల సందర్భంలో అవసరమైతే నవ్వుతాను. అంతే తప్ప వెకిలినవ్వులు నవ్వుతూ నిలబడను.

ఇంద్ర ప్రస్థంలో యువరాజు పీఠంమీద వారిని ఎంత గౌరవంతో చూశానో, యీ వనవాసంలో కూడా అలానే చూస్తున్నాను. ఆ రోజులలో మా అత్తగారు కుంతీదేవి ఎవరితో ఎలా ఉండేవారో నేనూ అలానే నడుచుకుంటున్నాను. ఏనాడూ అవిధమాటకు ఎదురు చెప్పలేదు.

తెల తెల వారు తూండగా నిద్రలేచి, నిర్మల మయిన మనస్సుతో నా పనులు నేనే చేసుకుంటాను. అక్కడ ఉన్న రోజులలో మా దాసదాసీ జనం యొక్క శక్తియుక్తులు స్వయంగా చూసుకునేదాన్ని.

అంతేకాదు, మా రాజభవనంలో వేదవేత్తలూ, వారి శిష్యులూ ఉండేవారు. ఇందరి భోజనభాజనాలూ వరిగ్గా సాగుతున్నదీ లేనిదీ

చూసే పని ఎవ్వరూ మరిచిపోలేదు. అందరూ నుఖంగా నిద్రించే వరకూ నేను వడక గదిలో కాలు పెట్టను.

మా కోశాగారంలో ఎంత ఉన్నదీ, అది ఎలా వ్యయమవుతున్నదీ నాకు తెలుసు. ఆదాయం - వ్యయం ఎలా ఉంటున్నాయో చూనుకునే పని నాది.

పని పాటా లేకుండా ఎవరి యింటికీ వెళ్ళకూడదు. అనవసరంగా కాలక్షేపానికి చేరి వారినీ వీరినీ నిందించే వారిని దరిజేర నివ్వరాదు.

మరొక ముఖ్య విషయం –

కన్న కొడుకుతో అయినా సరే ఏకాంతంగా పురుషుంతో ఉండ కూడదు, భర్తతో తప్ప.

ఎప్పుడూ చిరునవ్వుతో, పూలుముడిచిన జుట్టుతో, పరిశుభమయిన వస్త్రాలు ధరించి, అలంకారాలతో, భర్తసేవకోసం ఎదురు చూస్తూ ఉండాలి. మన బంధువులలో వీరికి దగ్గర వారెవరో, శత్రువు లెవరో, స్నేహితు లెవరో తెలుసుకుని వారి వారికి తగినట్టు నడుచుకోవాలి.

నిత్యం సంతోషంతో ఉండాలి. అసంతృప్తి అనేది కలలోకికూడా రాకూడదు.

ఈ సూత్రాలు ఆచరించిననాడు ఎటువంటి భర్త అయినా భార్య మీద అనురాగం వర్షిస్తూ ప్రాణ సఖిగా చూచుకుని సుఖపెట్టి సుఖం పొందుతాడు వదినా !

ఇవన్నీ నీకు తెలుసు. కాని నీవు ఎలా ఉంటున్నావో చెప్పా వంతే ! అంది ద్రౌపదీ దేవి.

విదురవీతి పాటించి సుఖించండి

(ఈ కథ ఉద్యోగపర్వంలో ఉంది.)

వెళ్ళాడు.

వచ్చాడు సంజయుడు.

తుష్ణ్రీయాలతో వెళ్ళి, శూన్యహస్తాలతో తిరిగివచ్చాడు. వస్తూనే ధృతరాష్ట్రమహారాజును దర్శించి, రాయబారం విఫలమయిందని, విశేషాలన్నీ మరునాటి ఉదయం మహానభలో కురు, గురు, వృద్ధబాంధవమంత్రి, సామంత, దండనాథులందరూ ఉండగా వివరంగా చెపుతానని స్వగృహానికి వెళ్ళాడు.

సంజయుడు వెళ్ళడంతో మహారాజు మనసు మథనపడసాగింది. తుటుంబకలహం ఏ పరిణామాలకు దారితీస్తుందోఅనే ఆందోళనతో ఆ వృద్ధ రాజు హృదయంలో కల్లోలం పుట్టింది. రాత్రికి రాత్రి మనశ్శాంతి కలిగించే ప్రియవాక్యాలు వింటూ నిద్రపోదామని మహామంత్రి విదురునికి కబురు చేశాడు. కౌరవసామ్రాజ్యానికి నిండుగౌరవంతెచ్చే మంత్రి పదవిని నిరాడంబరంగా నిర్వహించే నిరహంకారుడు, నిశ్చలమనస్కుడైన విదురుడు మహారాజు పిలుపును రాత్రివేళ అందుకోవడంఅదే మొదటి సారి.

మొదటిసారే అయినా ఆ ధీవిశారదుడు నిశ్చలచిత్తంతో రాజమందిరానికి విచ్చేసి తనరాకను ద్వారపాలకునిద్వారా మహారాజుకి తెలియజేశాడు.

తక్షణం లోపలికు రమ్మని అనుజ్ఞ అయింది.

విదురుడువచ్చి నమస్కరించి, రాజాజ్ఞానుసారం ఆసీనుడయ్యాడు. అప్పుడు ధృతరాష్ట్రుడు తనకు నిద్ర పట్టటంలేదనీ, హృదయానికి శాంతి కలిగించేమాటలు చెప్పవలసిందనీ అడిగాడు.

'మహారాజా! మీకు నిద్రపట్టడంలేదంటే నాకు చిత్రంగాఉంది. బలవంతునితో విరోధంతెచ్చుకున్న దుర్బలులకూ, ఇతరుల సంపదను హరించినవారికీ, కామం పెచ్చు పెరిగినవారికీ, దొంగలకూమాత్రమే రాత్రి

నిద్రవట్టదని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. ఈ లక్షణాలన్నీ మీకున్నట్లు వే నెరుగుదుము. అటువంటప్పుడు మీకు నిద్రవట్టకపోవడానికి కారణం ఏమిటో నా కవగాహన కావడంలేదు'.

అని ఎదురుప్రశ్న వేయడంతో ధృతరాష్ట్రుడు కొంచెం చికాగ్గా – 'నేను నీ ముఖంనుండి ధర్మప్రవచనమే కోరుతున్నాను' అన్నాడు.

'మహారాజా! ఉత్తమగుణాలూ, ఉన్నతాశయాలూ, ఉదాత్త ధర్మాలూతల ధర్మరాజు త్రిలోకాధీశుడు కాగలడు. కాగలిగినశక్తి ఉన్నా ఆకుంఠితసుకుడు మీ మాటకెన్నడూ ఎదురు చెప్పలేదు. అయినా మీరు వారిని కారడవులకు పంపారు. మీకు బుద్ధిలేదనీ, ధర్మజ్ఞులుగారనీ అవలేం. అయినా వాటిని అనుసరించేదృష్టి మీకు లోపించింది. వారికి రావలసిన రాజ్యభాగంకూడా వారి కివ్వలేని స్థితిలోఉన్నారు మీరు.

దుర్యోధన, దుశ్శాసన, శకుని, కర్ణాది అయోగ్యులపై అవరిమిత మైన విశ్వాసం ఉంచి ఈ సామ్రాజ్యభారం అంతా వారిచేతులలో ఉంచారు.

అలా ఉంచి శాంతిని వాంఛించడం వివేకమా మహారాజా?

సాత్త్విక వ్యవహారమూ, ఉద్యోగయత్నమూ, క్లేశపరిహారమూ, ధర్మబద్ధ దృష్టికల పురుషుడు ఎన్నడూ వంచితుడుకాడు. ఇటువంటి విద్వాంసులు దుష్టులకు దూరంగా ఉంటారు. మహారాజా! ధర్మార్థాలను అనుసరిస్తూ, లోకవ్యవహారం గ్రహిస్తూ, భోగదింతలేకుండా పురుషార్థాలు పేవిస్తూ, అప్రస్తుతప్రవంగాలు చెయ్యకుండా, దుర్లభాలు వాంఛించకుండా, పోయినవాటికోసం శోకించకుండా, ఎటువంటి విపత్తులువచ్చినా, ధైర్యంకోల్పోకుండా, ప్రారంభించిన పనిని నిర్విఘ్నంగా పరిసమాప్తం చెయ్యనిదే విడువకుండా, పోమరితనాన్ని దరిజేరనివ్వకుండా, మనస్సును స్వాధీనంలో ఉంచుకోగలవాడే విద్వాంసుడు.

ఆదరిస్తే అవందిస్తూ, అనాదరానికి ఆగ్రహం పొందడం విద్వాంసుల లక్షణంకాదు. వారిహృదయం గంభీరంగా గంగావది వదృశంగా ఉంటుంది. విద్వాంసులబుద్ధి విద్యను అనుసరిస్తుంది. విద్య వారిబుద్ధిని

అదుపులో ఉంటుంది. విద్యా వివేకమూ, లేకుండా గర్వంతో వరించే వాడు మూర్ఖుడు. దారిద్ర్యంతో కొట్టుమిట్టాడుతూ, లేనిపోని ఆశలు పెట్టుకునేవాడూ, అంతే.

స్వీయ ధర్మం విడిచి, యితరుల మార్గాలసాగేవాడూ, స్నేహితులతో అసంబద్ధంగా వరించేవాడూ, శత్రువులతో సఖ్యంగాఉంటూ, బలవంతునితో వైరంపెంచుకునేవాడూ, మిత్రఘాతుకుడూ, ఎదుటివారు కోరకుండానే సంభాషించేవాడూ, కృతఘ్నులను విశ్వసించేవాడూ, వరులలో దోషాలే చూచేవాడూ, అకారణంగా ఆవేశానికి లోంగేవాడూ, అనర్హులకు ఉపదేశాలిచ్చేవాడూ .... వీరందరూ మూర్ఖులే ప్రభూ!

విద్యా, దానాలు ఎంత విరివిగా ఉన్నా, ఆ రెండింటితో అహంకారం లేకుండా ఉండేవాడే విద్వాంసుడు.

తనపోషణలో ఉన్నవారికి భోజనభాజనాలు సమకూర్చకుండా తన పొట్టనింపుకునేవాడు పరమమూర్ఖుడు. విషంఉన్నదే – అది త్రాగినవానినే చంపుతుంది. వాడిమొన కలిగిన బాణం గుచ్చుకున్నవాడే చనిపోతాడు. మరి ప్రజలో! ....

ఈ ప్రజాసమూహం ప్రభువును పదభ్రష్టునిచేసి, పరలోకానికే పంపగలదు.

విధి నిషేధాలు

మహారాజా!

ఏకాకిగా – అంటే ఒంటరిగా భోజనంచెయ్యకూడదు. విషమ సమస్యలు ఎదురయినప్పుడు తనకుతానై నిశ్చయాలు తీసుకోకూడదు. ఒంటరిగా ప్రయాణం చెయ్యకూడదు. అందరూ నిద్రిస్తూంటే ఒక్కడుగా మేల్కొని ఉండరాదు.

సహనశక్తికలవారిలో అసమర్థత ఉంటుందని అంటారు. కాని, అసమర్థులలో సహనం ఉండనే ఉండదు. క్షమ కంటే బలీయ మయినది లేదు. అది పురుషులకు అలంకారంకూడా.

అల్పబుద్ధులనూ, ఆడే పనిగా ఆలోచించే వారినీ, త్వరత్వరగా నిర్ణయాలు మార్చేవారినీ, ప్రోత్ర పాఠకులనూ రహస్య సమాలోచనకు ఆహ్వానించ కూడదు.

కుటుంబంలోని వృద్ధులనూ, దారిద్ర్యంలో వర్ధ ఉన్నత కుటుంబీకులనూ, అటువంటి దశనే అనుభవించే స్నేహితులనూ, సంతాన విహీనయై, భర్తను కోల్పోయిన సోదరినీ, ఆదరించి ఆశ్రయమిచ్చి పోషించాలి.

సమయం, సందర్భం లేకుండా కోపం తెచ్చుకునేవాడూ, పేద కుల కష్ట సుఖాలతో నిమిత్తం లేకుండా వారిచేత సేవ చేయించుకునే వాడూ, వారి కృషికి తగిన వేతనాలూ, బహుమతులూ యివ్వని ప్రభువును అచిరకాలంలోనే ప్రజలు క్రిందికి దింపుతారు.

ప్రభూ! వస్త్రాలు నగలు చేయడంలో కూడా అధికారులు చాలా జాగరూకతతో వ్యవహరించాలి. పూలదండలు కట్టేవాడు మొక్కకి ఏ చేటు రాకుండా దాన్ని పెంచుతూనే పువ్వులు కోసేట్టు, వస్త్రాలు నగలు చెయ్యాలే తప్ప, బొగ్గులవ్యాపారిలా చెట్టు మొదలంటా నరకకూడదు.

గో, నారీ, విప్రజనులమీద, స్వజనంమీద శౌర్యం ప్రకటించే వారు అరముగ్గిన పండులా నేల కూలుతారు.

విశాల ప్రాంతంలో ఒక్కటిగా పెరిగే చెట్టు గట్టి ప్రేమతో బలంగా పెరుగవచ్చు. కాని, ఒక్క గాలివాన విపరిందో-మహారాజా! సమూలంగా నేలకూలి పోతుంది. అదే వృక్ష సమూహం మధ్యలో ఉంటే - అప్పుడది అంత సులభంగా గాలికి వరిగిపోదు. అందు చేతనే వజ్రములు వంపుగా ఉండాలనీ, వారంతా పరస్పర సహకారంతో చరించాలనీ, బుధులు చెపుతూ ఉంటారు.

ఆకాశాన్ని పిడికిటి పోటుతో వంచేద్దామనుకునే వాడూ, ఇంద్రధనుస్సును తన కాహు బలంతో వంచుదామనుకునేవాడూ, సూర్యకిరణాలను దోసిట పట్టదామనుకునే వాడూ, వీరందరూ మూర్ఖులే అంటాడు స్వాయం భువమనువు.

ప్రియం – హితం

మనకు ప్రీతికలిగే మాటలు చెప్పేవారు అయాచితంగానే అనేకులు లభిస్తారు. కాని, మన శ్రేయస్సుకోరి హితవు చెప్పేవాడు దొరకడు. ఓపేక హితబోధ చేసే వారున్నా, వినేవాడుండడు. ధర్మదృష్టి విడువకుండా స్వామియొక్క ప్రియాప్రియాంతో నిమిత్తం లేకుండా హితవు చెప్పగలవాడే ఉత్తమ సేవకుడు.

సేవకుల జీవనభారం గ్రహించి వారికి వేతనా లివ్వకపోయినా, మంత్రులు భోగవంచితు లయినా ఆ ప్రభువు పదచ్యుతుడు కాక తప్పదు.

ప్రభువుమాట పెడచెవినిపెట్టి యితర కార్యాలలో తిరిగే సేవకుని, అహంకారంతో ప్రభువుకు ప్రతికూలంగా చరించేవానినీ, మరుక్షణమే పదవి నుండి తొలగించాలి. ప్రభువుకుగల బలాంలో బాహుబలం మొదటిదే అయినా, దాన్ని ఘనంగా భావించరాదు. ఇక రెండవ బలం ఉత్తముడయిన మంత్రి. తరువాత ధనబలం. పితృ, పితామహప్రాప్తమున్నదే అది సహజబలం. అన్నింటినీ మించినది బుద్ధిబలం. స్త్రీ – సౌభాగ్యశాలిని. కనక ఆమె గృహాలంకారం. అందుకే ఆమెను రక్షించుకోవడం పురుషుని విధి.

మహారాజా! సర్వసద్గుణ సంపన్నులూ, ధర్మ మర్మజ్ఞులూ అయిన పాండవులతో విరోధం ఉచితం కాదు. అందుచేత వారిభాగం వారికిచ్చి సంతోషించండి', అన్నాడు.

వివేక మార్గంలో పోవాలి

మహా విద్వాంసుడూ, భారత దేశ సౌభాగ్యానికి ప్రధానమంత్రీ అయిన విదురుడు తన ప్రభువు అవివేకాన్ని వేలెత్తి చూపుతూ చెపుతున్నాడు.

ప్రభూ! ధనవంతుడున్నాడే వాడు హాయిగా సుఖపడుతూ భోగమయ జీవితం గడుపుతూ తృప్తి పడకూడదు. ఎదిమందికీ పెట్టి, పేద వారికి దాన ధర్మాలు చేస్తూండాలి. దానం చేసేటప్పుడు చిరాకుతో, వినుగుతో చెయ్యకూడదు. సంతోషంతో చేస్తే పుచ్చుకున్నవాడు కూడా ఆనందిస్తాడు. దానివల్ల మన పుణ్యం పెరుగుతుంది. అదీ ధనానికి ఫలం.

పేద వేదాంగాలు చదివినవారుంటారు. వారు నిత్యం సత్కర్మలే చేస్తూ లోక కళ్యాణం కోసం పాటుపడాలి. శాస్త్రాలు చదివిన వారందరూ అందులో చెప్పిన సదాచారాలను తాము ఆచరించి ఎదుటి వారికి బోధించాలి.

ఆత్మబలం కనక ఉన్నట్లయితే ఎన్ని విపత్తులు మీదపడ్డా తట్టుకోగలం. అది లేని నాడు ఏ చిన్న కష్టం వచ్చినా క్రుంగిపోతాం.

ద్వేషాన్ని ద్వేషంతో జయించలేము. క్రోధాన్ని శాంతంతో జయించాలి. దుష్టులను మంచి మాటలతో మరలించాలి. లోభబుద్ధి ఉంటే అది పోవడానికి దానగుణం అలవరచుకోవాలి. అసత్యాన్ని సత్యమే జయిస్తుంది.

దొంగలు, జూదరులు, పోమరిపోతులు, కాముకులు, కృతఘ్నులు, వాస్తికులు–వీరందరూ అపకీర్తినే పొందుతారు.

విద్యావంతుడు కానివాడి జీవితం నిరర్థకం. అలాంటి సంస్కారం లేని దాంపత్య జీవితమూనూ.

విశ్రాంతి లేకుండా తిరిగే వారికి త్వరగా ముసలితనం వస్తుంది. పదిమంది చేత అవమానాల పాలయిన వాడి మనస్సుకి వార్ధక్యం ప్రాప్తిస్తుంది. నిరంతరం మనసు చేమకోక పోతే విద్య నిలవదు.

అన్నిటికంటె లోభం మహాచెడ్డది. ఎందుకంటే –

ఈ ప్రపంచంలో ఉండే బంగారం, మణులూ, రత్నాలూ, ధాన్యాలూ, అన్నీ లభించినా యింకా ఏదో దొరకలేదని ఏడుస్తూనే ఉంటాడు లోభి. అందుపల్లనే మానవుడు ముందుగా లోభ గుణాన్ని విడిచి పెట్టాలంటారు.

నడ్డివంచి పని చేసేవాడికి ఏ లోటూ రాదు. సజ్జనులతో సహవాసం చేసే వాడికి అపకీర్తి రాదు. వీరిద్దరూ సర్వ సుఖాలూ పొందుతారు.

గుణవంతులను దోషులుగా ప్రచారం చెయ్యడం కంటె మరణం లేదు. ఇతరులను నిందిస్తూ కూర్చోవడం కంటె దరిద్రం లేదు.

విద్యార్థులయిన వారు సోమరితనాన్ని దరి చేర నివ్వకూడదు. వ్యామోహాంకు లొంగరాదు. మదోన్మత్తులు కాకూడదు. చపలచిత్తులు కాకూడదు. సర్వ సుఖ భోగాలలో తేలియాడే వారికి చదువు రాదు. విద్యాభ్యాస కాలంలో వినయాన్నీ, క్లేశ సహనాన్నీ అలవరచుకోవాలి. అప్పుడే విద్య అంటుతుంది.

ప్రభూ !

మరొక్క ముఖ్యమయిన మాట. సావధానంగా వినండి. ఈ శరీరం శాశ్వతం కాదు. ఆత్మ మాత్రమే నిత్యం. అందుచేత దానిని గురించే యోచన చెయ్యాలి.

ధన ధాన్య సమృద్ధమూ, రత్న మాణిక్య సంపన్నమూ అయిన ఈ భూమండలం అంతటినీ పాలించిన మహారాజు కూడా మరణానంతరం తనతో ఒక్క గడ్డి పరక కూడా పట్టుకుపోలేడు అన్నీ యిక్కడ విడిచి పోవలసిందే.

ఈ విషయం మీకు తెలియనిదని చెప్పడం లేదు. తెలిసిన వాటిని మళ్లీ గుర్తు చేసుకోవడం మన విధి.

కష్టపడి పెంచి, పోషించి, విద్యాబుద్ధులు నేర్పి, పంపడంతో యిచ్చిన తండ్రి మరణిస్తే, యిన్నీ అమర్చిపెట్టే ఆ కొడుకు ఏం చేస్తున్నాడు ?

ఇంతసేపు ఏడ్చి, వల్లకాటికి తీసుకుపోయి బూడిద చేస్తున్నాము. అంతేగదా! ఆ తరువాత హాయిగా జీవితం సాగిస్తున్నాడు. ఇదీ లోక వ్యవహారం.

ఆ మరణించిన వాడి పిరి నంవదలన్నీ బంధువులు వంచుకు తింటున్నారు. ఆ శరీరాన్ని బూడిద చేస్తే వంచ భూతాలలో కలసిపోతుంది.

పాతిపెడితే నక్కలూ, గ్రద్దలూ తింటున్నాయి.

పువ్వులూ, కాయలూ లేని చెట్లమీదికి పక్షులు కూడా చేరవు. అలానే మరణించిన వాడితో ఎవరూ పోరు.

ఎదొచ్చి – వాడు చేసిన పుణ్య, పాపకర్మల ఫలం మాత్రం కూడా వెడుతుంది. కనుకనే దాన ధర్మాలూ, పుణ్యకార్యాలూ చెయ్యాలని పెద్దలు చెబుతున్నారు.

మనం చెయ్యవలసిన వనులు మనం చేసుకుంటూ పేదసాదలను ఆదరంతో చూస్తుండాలి. వతితులను రక్షించడానికి ప్రయత్నించాలి.

గురువులయందు భక్తి కలిగి శ్రద్ధతో వారి బోధలు వింటూ, వారిని పేవించుకోవాలి.

ఎప్పుడూ పత్యమే వలకాలి అసత్య భాషణానికి అవకాశం యివ్వ కూడదు.

ధనవంతులు దానధర్మాలతో త్యాగబుద్ధిని ఎలా అలవర్చుకుంటారో, అలానే బలపరాక్రమాలు కలవారు ఎదుటి వారిని హింసించడానికి దానిని వినియోగించరాదు.

దుర్బలులకు పాయపడడానికే వీరులు కృషి చెయ్యాలి.

అన్ని దానాల కంటె శ్రేష్ఠమయినది అన్నదానం.

అదే కదా ప్రాణానికి ఆధారం.

అలానే జీవితంలో ప్రధాన మయినది ధర్మ మార్గాన పడవడం.

అంతకంటె ఏమీలేదు.

నారదుని ఉపదేశం వినండి :

(నారదుడి పేరు వినే వరికి చాలామంది ఫకాలున నవ్వుతారు. ఆయన విదూషకుడని, కలహ ప్రియుడని ఈ అభిప్రాయానికి కారణం యిటీవలి కాలపు నాటకాలు, సినిమాలు మాత్రమే. భారత, భాగవత, రామాయణాలలో కనిపించే నారదుడు దేవముని, భక్తితత్త్వవేత్త, మహాజ్ఞాని. ఆటువంటి మహోన్నతునికి విదూషక రూపం కల్పించిన పుణ్యాత్ములకు నమస్కారం.)

మహాభారతంలో నారద మహర్షి దర్శనం మొదటిసారి సభా పర్వంలో లభిస్తుంది.

ఇంద్ర ప్రస్థంలో ధర్మరాజు మయసభా భవనంలో సింహాసనం మీద ఉండగా ఆ ఉత్సవం చూడడానికి వచ్చాడు నారదుడు.

ఆ మునీంద్రునికి ఎదురేగి స్వాగతం యిచ్చి, ఆసనంచూపి, అతిథి మర్యాదలు జరిపాడు, పాండవాగ్రజుడు.

అప్పుడా మునీంద్రుడు ఆనందంతో ఆశీర్వదించి:

'ధర్మనందనా! నిన్ను సింహాసనంమీద చూడడం సంతోషంగా ఉంది. అయితే యింతకు పూర్వం ఈ సామ్రాజ్యాన్ని పాలించిన నీ తండ్రి తాతలందరూ ఏ విధానాలు అవలంబించారో ఆ మార్గాలను విడనాడకుండా ఉంటున్నావా? నీ రాజ్యంలో ప్రజలందరినీ సమానదృష్టితో చూసుకుంటున్నావా? ధనలోభానికి లొంగి కొందరిని ప్రేమతోనూ, మరికొందరిని ద్వేషంతోనూ చూడడం లేదుకదా! అదిచాలా అనర్థాలకు దారి తీస్తుంది. చివరకు రాజుకే ముప్పు తెస్తుంది.

ఏ మానవుడయినా, ఉదయంపూట ధర్మకార్యాలు కొనసాగించాలి. మధ్యాహ్న సమయాల్లో ధన సంపాదన మార్గాలు ఆలోచించాలి. రాత్రిపూట కామభోగాలు అనుభవించాలి.

ఈ విధంగా సామాన్యులు నడవాలంటే మహారాజు వారికి మార్గదర్శకంగా ఉండాలి.

ధనం ఉన్నది-అది ఎక్కువయితే దురభ్యాసాలకు దారితీస్తుంది. దానికి లొంగుతున్నామంటే సర్వనాశనమే.

పగటిపూట నిద్రపోవడం, రాత్రి వేళల మేలుకొని ఉండడం అనారోగ్య కారణం.

మన మంత్రులు, కార్యనిర్వాహక వర్గులూ, నిర్మల మనస్కులూ, కుశాగ్ర బుద్ధులూ, నిస్స్వార్థ జీవనులూ అయి ఉండాలి సుమా!

ఉద్యోగాలు

వ్యక్తుల విద్య, వివేకంతో పాటు వారి శీల స్వభావాలు పరిశీలించి వారిని తగిన ఉద్యోగాలలో నియమించాలి.

అధములకూ, మధ్యములకూ ఉన్నత పదవులు ఇచ్చి, ఉత్తములను దిగువ శ్రేణిలో ఉంచరాదు. అందువల్ల పెద్ద పదవులలో ఎక్కించిన వారికి బాధ్యతలు తెలియవు. క్రిందికి దిగినవారు అవమాన భారంతో ఉండి పాలనా యంత్రాంగాన్ని పాడుచేస్తారు.

మన బాధ్యతలు మనమే నిర్వర్తించాలి. అవి క్రిందివారిమీద విడిచిపెడితే వారు మనలను లోకువ చేసి మరీ క్రిందికి దింపుతారు.

నీ సేవలోని వారికి ఎప్పటి కప్పుడు జీతభత్యాలు సకాలంలో అందకపోతే వారు తిరుగుబాటు తెస్తారు. మన రక్షణకోసం, ఖ్యాగాలు చేసే వారి పోషణ విషయంలో చాలా శ్రద్ధ చూపాలి. అలా దేశ ప్రజా రక్షణ కార్యంలో ప్రాణాలు బలిపెట్టినవా రుంటారు. వారి కుటుంబ పోషణ అంతా మనమే భరించాలి.

అలా చెయ్యకపోతే మళ్ళీ ఏ సేనాపతీ మన కోసం సాహసించడు. దేశ రక్షణ పాడయిపోతుంది. కనక సేనలోని వారి పోషణ ప్రధాన కర్తవ్యం.

మరొక ముఖ్యాంశం.

మన కొలువులో ఎందరో ఉద్యోగులుంటారు. వారిలో కొందరే మేధావులు. వీరు తమ ప్రతిభతో మనకు పేరు ప్రతిష్ఠలు తెస్తారు. అటు వంటి వారికి పెద్ద పెద్ద పదవులు యివ్వాలి. అంతే కాని అలాగే ఉంచితే వారి ఉత్సాహం పన్నగిల్లుతుంది. దానివల్ల రాజ్యానికి నష్టం, అపఖ్యాతి.

అలానే దేశంలో అద్భుత సాహస కార్యాలు చేసేవారూ, మహా విద్వాంసులూ ఉంటారు. వారిని ఘనంగా సన్మానించాలి. విద్యావంతులూ, ప్రతిభాసంపన్నులూ అయినవారు ఎవ్వరూ కొద్దిమందీ ఉంటారు.

అటువంటి వాళ్ళు దేశానికి అలంకారం. అందువేత వారి పోషణ భారం ప్రభుత్వమే వహించాలి.

దేశానికి రెండు రకాల ప్రమాదా లుంటాయి. అందులో మొదటిది గాలివానలూ, అగ్ని ప్రమాదాలూ, వరదలూ; వీటివల్ల కరువూ కాటకాలూ వస్తాయి. ఇవి ప్రకృతి వల్ల వచ్చే ప్రమాదాలు.

రెండవ రకం -

దేశంలో సంస్కారం లేని మూఢులు పెరుగుతుంటారు. వారిలో పశుత్వం ఎక్కువ ఉంటుంది. రాజు బలవంతుడై ధీరాలిగా ఉండి ఈ మూఢులు మూల మూలల్లో ప్రబుద్ధులౌతారు. అలాకాక ప్రభువుకూడా మూఢుడైతే వీరు ప్రజలను హింసించి దోచుకు తినేస్తారు. ఒక్కొసారి రాజుకే ధన లోభం పుడితే రాజు పేరుమీద వీరే దోపిడి ఆరంభిస్తారు. అందువేత అధికారంలోకి వచ్చేవాడు ఈ మూర్ఖుల సంఖ్య పెరగకుండా చూడాలి. చూడనివాడు పదవికి నీళ్ళు వదులుకోవాలి. పైగా నేరాలు చేసేవారిని ఎప్పటి కప్పుడు కఠినంగా దండించకపోతే దేశంలో దొంగతనాలూ, దొమ్మీలూ, హత్యలూ పెరిగిపోతాయి. ఏ సమయంలోనూ ద్రోహంను దండించకుండా విడువరాదు. విద్రోహం మీద కనికరం చూపడం కంటె తెలివితక్కువ వని లేదని మన్ను వినే ఉంటావు ధర్మ నందనా!

దేశ ప్రజలకు అగ్ని ప్రమాదాల బాధ రాకుండా రాజు కాపాడాలి. అలానే వారి ఆరోగ్యానికి అవసరమైన పదుపాయాలూ, చక్కని మంచి నీరు దొరికే ఏర్పాట్లు ప్రభువే చెయ్యాలి.

దేశంలో వికలాంగులూ, అనాథులూ ఉంటారు. వీరందరి రక్షణ, పోషణలూ ప్రభువే చూడాలి.

చివరగా ప్రజలనుంచి వస్తువులు వసూలు చేసే వారిని వరయిన వారినే పెయ్యాలి. మంచి గంధపు చెట్లను కత్తెర కోసం కొడిసే మూర్ఖుల వలె వస్తువులు పిండరాదు. పూలమాల కట్టేవాడు పూల తీగ కందకుండా పూలు కోసుకునేటట్లు మనం వస్తువులు వసూలు చేసుకోవాలి.

దేశ దేశాల నుంచి మన దేశానికి వ్యాపారంకోసం వర్తకులు వస్తారు. వారిని పీడించి అధికంగా వస్తువులు గుంజితే వారు మళ్ళీరారు. అలాకాక వారు వస్తువులు ఎగగొట్టకుండా కూడా జాగ్రత్త పడాలి సుమా!

దేహం ఆరోగ్యంగా ఉండాలంటే శుచిగా వండిన ఆహారం మితంగా తీసుకోవాలి. దేహారోగ్యంతోపాటే మనస్సుకూడా నిర్మలంగా ఉండాలంటే అనుభవ సంపన్నులయిన విద్వాంసులతో, సత్పురుషులతో రోజూ కొంతసేపు సత్కాలక్షేపాలు చెయ్యాలి.

ధర్మనందనా! ఇవన్నీ నీకు తెలుసు. అయినా చెప్పడం మా విధి అన్నాడు వారదుడు.

కలియుగం

[అయిదువేల సంవత్సరాల క్రితమే వ్యాసుడనే ఋషీంద్రుడు ఆధునిక కాలాన్ని ఎలా ఊహించాడో చదివితే ఆయన దూరదృష్టి, వివేకవంతులకు ఆశ్చర్యం కలిగిస్తుంది, కనక సావధానంగా చిత్రగించండి.]

అరణ్యవాసం సాగిస్తున్న రోజులలో పాండురాజ పుత్రులకు మార్కండేయ మహాముని ఇంద్రుని దర్శన భాగ్యం అనుగ్రహించింది.

ఆ చిరంజీవి వారికి ఎన్నెన్నో విశేషాలు, కథలు చెపుతూ తాను ఒకానొకప్పుడు చూసిన కలియుగం ఎలా ఉన్నదో వివరిస్తున్నాడు.

"ధర్మనందనా!

కృతయుగంలో రాజు ఉండడు. సేనలు ఉండవు. ఎందుకంటే ఆ యుగంలో అందరూ ధర్మపరాయణులు, సత్యవాక్పాలకులు, అహింసా వ్రతదీక్షితులు. అటువంటి సమయంలో సేనలూ, రాజులూ అవసరం లేదు.

త్రేతాయుగంలో సత్య, ధర్మాలకు కొంత హాని జరుగుతుంది. ధర్మం మూడు పాదాలే ఉంటుంది. అందువల్ల రాజు, సేన ఏర్పడుతాయి.

ద్వాపర యుగంలో సగం మంది అధర్మ పరాయణులే. ఈ యుగాంత వేళకే కలియుగ లక్షణాలు కూడా ప్రవేశిస్తాయి. అయినా ద్వాపరయుగంలో ధర్మానికే విజయం. సత్యవ్రత పరిపాలకులే ప్రభువులవుతారు.

ఇక కలియుగం

ఈ కలికాలంలో ఎవడు బాగా మోసం చెయ్యగలడో వాడు సింహాసనం ఎక్కి అధికారం చెలాయిస్తాడు.

అటువంటి వారు అధికారులయినవ్వాడు వివేక వంతులకూ, క్షామములకూ స్థానం ఉండదు. అందువల్ల అవివేకులూ, క్షామకాముకులూ ఉపదేశిస్తూ ధన సంపాదన ఆరంభిస్తారు.

వేదాధ్యయనమూ, పత్నీకుటుంబాలూ సాగించి పరబ్రహ్మను ఆరాధించుకోవలసిన విప్రవరులు ఆ రెండూ విడిచి అన్ని రకాల పాపీయాలూ సేవిస్తూ, రకరకాల ఆహారాల కోసం ఎగబడతారు. లోకానికి సన్మార్గం చూపవలసిన వీరే యిటువంటి దురాచారాలకూ, దుర్వ్యసనాలకూ లొంగితే వీరి ననుసరించవలసిన వారు ఏమవుతారో వేరే చెప్పాలా!

అపత్యవాదులూ, అల్పాయుర్దాయం కలవారూ పుడుతుంటారు. అంతేకాదు, ఇవ్వడివలె ఆకానుకాహులూ, కాశ్రమాదిదీహులూ పుట్టరు. మరుగుజ్జులు ఎక్కువవుతారు. నేల ఉసిరిచెట్టుకి నిచ్చెన వేసి ఎక్కవలసిన అంగుష్ఠమాత్ర శరీరాలవారు పెరుగుతారు. వీరికి కామవాంఛ ఎక్కువ. అందుకోసం మద్యపానం విరివిగా సాగిస్తారు. మరో విచిత్రం:

ఆహార పదార్థాలలో రుచిఉండదు. అన్నీ ఎండుగడ్డిలా ఉంటాయి. అసలు వీరి నాలుకకు రుచి తెలియదు, దొరికిన పదార్థం తినడమే.

అంతకన్న ఆశ్చర్యం ఏమిటంటే –
సుగంధ ద్రవ్యాలకు సువాసన ఉండదు.

ఆ యుగంలో మనుషులకు వరవోరేళ్ళు రాకుండానే జుట్టు తెల్లబడిపోతుంది.

ఏడెనిమిది సంవత్సరాల వయసుకే కన్యలు గర్భవతులవుతారయ్యా!
మానవుడి పూర్ణాయుర్దాయం ఎంత ఉంటుందో తెలుసా!
వరవోరేళ్ళు! అంతే!
అప్పటికే అన్నీ తీరిపోతాయి.
మత్స్యమాంసాలు తినినవారు కనిపించరు.

దానితో మద్యపానం విలాసంగా తయారవుతుంది. జూదరులు వాడవాడలా పెరుగుతారు. ఇవన్నీ మహకార్యాలుగా భావిస్తారు.

ఏ రోజు తెల్లవారి లేచినా –
హత్యలూ, దొమ్మీలూ, దోపిడీలు యివే కనిపిస్తాయి. వీటిని గురించే చెప్పుకుంటారు.

గోళ్ళు, పెంట్రుకలూ వివరీతంగా పెరుకుని రాజవీధులలో తిరిగే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అటువంటి రోజులలో నాస్తికులు కూడా ప్రబలుతారు కదా! అది ఒక వ్యాపారంగా ప్రబలుతారు వీరు.

దోసీ మనుషులు ఎలా తయారయితే ఏం? అనుకుంటే – వీరు తమ అవసరం కోసం వేళాపాళా లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు ఆవుల పాలు పితకడం వల్ల అవి అనారోగ్యంతో మరణిస్తాయి. గో సంపద క్షీణిస్తుంది.

గోవుల పాలే కదుటయ్యా! మానవులకు అమృతం. అది లేకుండా చేసుకుంటారు కలియుగ మానవులు.

ఆ సమయంలో అధికారులందరూ జలగలు రక్తం పీల్చినట్లు ప్రజలను హింసించి వస్తువులు పిండుకొంటారే తప్ప వారి రక్షణ విషయం చూడనే చూడరు.

పాపిష్టి డబ్బు కోసం అన్నదమ్ములు ఒకరినొకరు చంపుకుంటారు. తండ్రిని కొడుకు మన్నించడు. భర్తను భార్య ఎదిరిస్తుంది. జనవనార వంటి వాటితో తయారయిన వస్త్రాలు ధరించి తిరుగుతారు.

కన్యాదానాలు, వివాహాలూ ఉండవు. వయసు వచ్చిన ఆడపిల్లలు తమకు వచ్చిన యిద్దరు ముగ్గురు యువకులతో హాయిగా విహారాలు సాగిస్తారు. అదే దాంపత్యం.

శ్మశానాలలో దూరంగా ఉండవలసిన ఎముకలు తెచ్చి రకరకాల బొమ్మలు చేసి గృహాలలో అలంకరించి పరోషిస్తారు.

ధర్మవందనా!

ఇప్పుడు విద్య నేర్పుటనే వాడికి అప్పం పెట్టి, నీడయిచ్చి, విద్య నేర్పే, ఆశ్రమాలు చూస్తున్నావు. అలానే ఆకలితో కడుపు చేతబట్టి గుమ్మంలో నిలిచి 'దేహి' అన్న ఏలుపు వినబడితే ఆదరంతో అన్నదానం చేసే వంసారులు కనిపిస్తున్నారు.

కలియుగంలో అన్నదానం, విద్యాదానం ఉండవు. అన్నావా రాలు అమ్ముకుంటారు. విద్యకూడా వ్యాపార వస్తువే అవుతుంది.

అన్నవిక్రయం, విద్యావిక్రయం ఆరంభించాక యింక ఏం జరుగుతుందో ఊహించలేవు.

అలా కొంతకాలం కలియుగం గడిచాక అమావాస్య రాకుండానే సూర్యగ్రహణం, పూర్ణిమ ప్రవేశించకుండా చంద్రగ్రహణం ఏర్పడతాయి.

ప్రజలకు వచ్చని బాలాలూ, తోటలూ ఉంటే నదీ తీరాంశోని పల్లెల మీద మనసు విరిగిపోయి పట్టణాలకు చేరుతారు. అందరికీ నగరవాస వ్యామోహమే! పల్లెలు నిర్జనప్రాంతా లవుతాయి. వంటలు పశిస్తాయి.

యుగాంత సమయంలో ఝంఝామారుతం రేగుతుంది. అది నిర్విరామంగా సాగుతుంది.

ఏడుగురు సూర్యులు ఉదయిస్తారు. భగభగలాడుతూ అగ్నిజ్వాలలు. అలా గడిచాక అంతా బూడిద అవుతుంది.

అప్పుడు కుండపోతగా కొంతకాలం వాన కురుస్తూనే ఉంటుంది. అది యుగసంధి.

నెమ్మదిగా ఈ బీభత్సాలు చల్లారుతాయి. రవి, గురు, చంద్రులు ఒకేసారి కర్కాటకంలో ప్రవేశిస్తారు.

కాలానికి అవసరంగా వానలు, ఎండలు ఉంటాయి. భూమి పచ్చపచ్చని చెట్లతో, లతలతో, ఫల, పుష్ప భరితం అవుతుంది.

ప్రజలు జరా రోగపీడలు లేకుండా అన్నదాన, విద్యాదానాది సత్కార్యాలతో సుఖంగా ఉంటారు". అది కృతయుగం

అన్నాడు మార్కండేయుడు.

మేనక

((బ్రహ్మర్షివిశ్వామిత్రుడు రామాయణంలో చాలాముఖ్యమయిన పాత్ర నిర్వహిస్తాడు. భారతంలో విశ్వామిత్రుడు బ్రహ్మర్షికావడానికి తపోదీక్షలో ఉండగా కనిపిస్తాడు. అదికూడా శకుంతలకథలో ఒక సన్నివేశంలో ఈయన దర్శనంలభిస్తుంది: వస్తుతకథ ఆదిపర్వంలోనిది.)

వసిష్ఠమహర్షితో వచ్చిన వైరంకారణంగా, ఆయనవలె బ్రహ్మర్షి కావాలనేకోరికతో విశ్వామిత్రుడు తీవ్రనియమాలతో తపస్సు చేస్తున్నాడు.

దేవేంద్రుడు ఆ తపోదీక్షకు భయపడి ఏ విధంగానయినా దానికి భంగం కలిగించాలని బాగా ఆలోచించి, ఆలోచించి ఏ మానవుడయినా కామినీ, కాంచనాలకు దాసు డవుతాడని నిశ్చయించుకున్నాడు.

ధనంకంటే మనిషిని సుందరీమణులే మరింతగా వంచించగలని భావించి, అప్సరవలకు తలమానికమయిన మేనకను పిలిపించి:

'అప్సరోజనశిరోమణీ!

ఇప్పుడు మువ్వాక దేవకార్యం సాధించవలసిఉంది. నా వజ్రాయుధం వనిచెయ్యనిచోట్ల నీ కంటిచూపులు తీవ్రంగా వనిచేస్తాయని మేమెరుగుదుము. ఆ శక్తిని ప్రయోగించి కార్యం సాధించాలి.

విశ్వామిత్రమహర్షిపేరు విని ఉంటావు. ఆయన గాధిరాజ వంచసుతు. రాజభోగాలన్నీ అనుభవించి, వసిష్ఠులవారితో యుద్ధానికిపోయి, ఆ బ్రహ్మపీఠమ్ముందు ఆగలేక రాజశక్తికంటె బ్రహ్మవిద్యశక్తి మనయినదని గ్రహించి, దానిని సాధించడానికి తీవ్రంగా తపస్సు చేస్తున్నాడు. అదిమాకు పంతావం కలిగిస్తున్నది. ఆయన దీక్షకు భంగం కలిగించడం సామాన్యవిషయంకాదు. ఆయన శక్తికూడా అసాధారణమయినది.

అయినా నీ రూపం, లావణ్యంగా, నాట్య విద్యా ప్రౌఢిమ్యం వీటితో ఆయన తపస్సమాధికి భంగం కలిగించాలి' అన్నాడు.

ఆ మాటలు వింటున్న మేనక శరీరం ఆపాదమస్తకం కంపించింది. గుండె నిబ్బరం తగ్గింది.

'ప్రభూ! మీమాటకు ఏనాడూ ఎదురు చెప్పకుండా తలవంచి వెళ్ళి వమలు చేసుకువచ్చాం. కాని, విశ్వామిత్రులవారి పేరు వింటేనే మాకు గుండె దద్దరిల్లుతున్నది.

ఆయన సామర్థ్యం మీరెరుగనిదికాదు. ఆయన తపస్సు, తేజస్సు ఎంతటివో అంతకంటె వదిరెట్లు ఆయనకుక్రోధం. దీనికేకదా మీరు భయపడుతున్నారు! మీరే భయభ్రాంతులయేచోట మా గతి ఏం కావాలి?

వసిష్ఠులవారి కొడుకు లందరినీ సంహరించిన క్రోధమూర్తి ఆయన. తపస్సుకి అంతరాయం కలగకుండా తన ఆశ్రమ సమీపంలో నదిని ప్రవహింపజేసుకున్న శక్తిశాలి. మతంగునిచేత యజ్ఞం చేయించినప్పుడు మీరు స్వయంగా వెళ్ళి సోమపానం చెయ్యక తప్పలేదు. వసిష్ఠులవారు శపించిన త్రిశంకునిచేత యజ్ఞంచేయించి, ఆయనకోసం త్రిశంకు స్వర్గం నిర్మించాడు.

ఆయన కన్నులెర్రజేస్తే ముల్లోకాలూ భస్మం అవుతాయి. కోపంతో భూమిమీద తన్నితే భూగోళం గజ గజ వణుకుతుంది. మేరు పర్వతాన్ని గడ్డి వరకలా చూడగలడు. అంతటి మహామహుని దగ్గరకు నన్ను వెళ్ళమంటున్నారు.

నేను వెడతాను. అంతకుముందు ఆయన ఉన్న వనం అంతా వసంతశోభతో, మలయపవనాలతో, సుగంధ సౌరభంతో అలరారుతుండాలి. నేను ఆ మహర్షి ఎదుటకు వెడుతున్నప్పుడు వాయువు నా పైట చెరగును ఎగరవేసుకు పోవాలి.

ఇన్నిటితోపాటు మన్మథుడు జాగరూకతతో తన పనిని కొనసాగించాలి. అప్పుడు మీ శాసనాన్ని నేను సక్రమంగా పాలించగలుగుతాను" అంది.

దేవేంద్రుడు చిరునవ్వుతో అన్నిటికీ అంగీకరించి వంపించాడు.

మేనక అమరావతి విడిచి విశ్వామిత్రుని తపోవన వాటికకు వచ్చింది.

అప్పటికే ఆశ్రమ పరిసరాలలో లతలు మొగ్గ తొడిగాయి. చెట్లు పూతలోవిండి సువాసన లీనుతున్నాయి. గాలి చల్లగా వీస్తుంది.

పక్షులన్నీ అనురాగంతో ఒకదానినొకటి ముక్కులతో ముద్దులాడుకుంటున్నాయి.

అటువంటి సమయంలో ఆశ్రమ సమీపాన తపోదీక్షలో ఉన్న విశ్వామిత్రునికి అల్లంతదూరంలో నిలబడి, అభినయంతో చేతులు జోడించింది మేనక.

ఆమె చేతిగాజులు, కాలిఅందెలమువ్వలు కదలి సన సన్నగా ధ్వని చేస్తూ ఆ మహర్షి చెవులలో చేరుతున్నాయి.

ఆయన మెల్ల మెల్లగా కన్నులుతెరిచే వేళకు ఆమె అంజలి బంధంతో నాట్యం చేస్తున్నది. సరిగ్గా అదే సమయానికి గాలి విసురుతో ఆమె పైట కండువా ఎగిరి దూరంగా పడింది.

కన్నులు విప్పిచూశాడు విశ్వామిత్రుడు.

చూస్తున్న విశ్వామిత్రుడు తపస్వి.

చూసిన విశ్వామిత్రుని దీక్ష పడలింది.

నెమ్మదిగా లేచాడు.

ఆమె సిగ్గుతో వెనుదిరిగి పైటకండువాకోసం అడుగులువేస్తూ వెనుదిరిగి చూస్తున్నది.

కనులు మిలమిలాడిస్తున్నది.

గాలి మరింత రేగింది.

ఆమె ఫరికిజీ చక్రంలా తిరిగి పైకి లేచింది.

విశ్వామిత్రుని మనస్సు వివశమయింది.

తన స్వాధీనం తప్పిన మనస్సులో కామవికారం పుట్టింది.

కామక్రోధాలను జయించి బ్రహ్మర్షివదం చేరాలనే పట్టుదలతో మానవ సంచారం లేని మహారణ్యంలో తపస్సు చేసుకుంటూ కూర్చున్న విశ్వామిత్రుడు ఆ వనంలో ఏకాంతంలో పైటజారిన సుందరీమణి కనిపించే వరకి వర్షమూ మరిచిపోయి మనసులో మదవికారం రేగగా మేనకను చేరవిలిచాడు.

మేనక సిగ్గుతో, భయపడుతూన్నట్లు రాజహంసలా నెమ్మదిగా అడుగులో అడుగువేస్తూ ఆయనను సమీపించింది.

విశ్వామిత్రుడు ఆమెను దగ్గరగా తీసుకున్నాడు.

పది సంవత్సరాల కాలం గడిచింది.

అంతా ఒక నిమేషంలా అనిపించింది, ఆ విశ్వామిత్రునికి.

అప్పటికి మేనక గర్భవతి అయింది.

ప్రసవ కాలం సమీపిస్తున్నది.

నాటికి తెలిపింది, విశ్వామిత్రునికి

ఏమని?

తను కామాన్ని జయించలేదని.

అంతే మేనకను విడిచి ఉత్తరాభిముఖంగా వెళ్ళిపోయాడు, తపో దీక్షతో.

మేనక ప్రసవించి శకువును మాలినీ నదీతీరాన ఒక చెట్టు క్రింద వదలి దేవలోకం చేరుకుంది.

ఆ అమ్మాయి పేరే శకుంతల.

(ఎంతటి మహామహులయినా ఒంటరిగ ఉన్నప్పుడు స్త్రీలను చేర నిస్తే పతనం తప్పదని నీతి)

సౌఖ్యం లేని ప్రేమ కష్టాన్ని కలిగిస్తుంది

మేనకా, విశ్వామిత్రులు ఎవరి దారిని వారు వెళ్ళారు. ఒక చెట్టు నీడలో శకుంతములు (పక్షులు) పోషిస్తున్నాయి పసిపాపను.

అటువైపు నదీస్నానానికి వచ్చాడు కణ్వమహర్షి. ఆయన కంట పడింది ఆ పాప. ఆమెను రెండు చేతులలోనికి తీసుకుని తన ఆశ్రమానికి తెచ్చి పెంచుతున్నాడు.

శకుంతములు (పక్షులు) పోషించిన కారణంగా ఆమెకు శకుంతల అని పేరుపెట్టాడు.

ఆమె పెరిగి పెద్దదవుతున్నది.

చక్కనిచుక్కలా, అప్పుడే విరిసిన పువ్వులా పదహారేళ్ళప్రాయంతో శకుంతల ఆశ్రమంలో తిరుగుతూ కణ్వమహర్షిని కన్నతండ్రిలా పేవించుకుంటున్నది.

అలా రోజులు గడుస్తూండగా ఒకనాడు దుష్యంతమహారాజు ఆ అరణ్యానికి వేటకు వచ్చాడు. వేట సాగుతుండగా ఆ మహారాజు కణ్వమహర్షి ఆశ్రమ ప్రాంతం చేరాడు.

వసీవంలో మహర్షి ఆశ్రమం కనిపించగానే పరివారాన్ని దూరంగా ఉంచి, ఒంటరిగా ఆశ్రమంలో అడుగుపెట్టాడు.

ఎంతటి మహారాజయినా, ఆ రోజులలో వేదవిదులను, మునులను, మహర్షులను అప్పుడప్పుడు స్వయంగా వెళ్ళి దర్శించి, వారి ఆశీర్వాదాలు పొందే సంప్రదాయం ఉండేది.

ఆ భావంతోనే ఆశ్రమ పరిసరాలలోని ప్రశాంత వాతావరణానికి భంగం కలగకుండా సేననూ, పరివారాన్ని దూరంగా ఉంచి వచ్చాడు.

ఆశ్రమం దగ్గర ఎవరూ కనబడలేదు. కొంచెం లోపలకు పడిచాడు. ఎదురుగా శకుంతల కనిపించింది.

ఆమె శరీర లావణ్యం, అవయవ శోభ మహారాజు మనస్సును ఆకర్షించాయి.

మహారాజుమ చూస్తూనే ఆమె అతిథిమర్యాదలు జరిపింది. ఇరు వురూ కుశలప్రశ్నలు వేసుకున్నారు.

అప్పుడు శకుంతల:

'ఆర్యా! తమరు మా ఆశ్రమానికి ఏ పనిమీద దయచేశారో సెల విస్తారా' అంది.

'పద్మముఖీ!

నేను అవిల మహారాజు కుమారుడను. నమ్ము దుష్యంతుడని పిలు స్తారు. మహాఋషి కణ్వులవారిని దర్శించి వారి ఆశీర్వాదం పొంది వెళ్ళాలని వచ్చాము. వారు కనిపించలేదు', అన్నాడు దుష్యంతుడు.

శకుంతల: మహారాజా! మా పితృపాదులు ఫలాలు తేవడానికి వెళ్ళారు. మీరు కొంచెం విశ్రాంతి తీసుకొనేలోగా వస్తారు.

దుష్యంతుడు: ఓ లావణ్యలహరీ! చూడగానే మమ్ము ఆకర్షించిన నీ గురించి తెలుసుకోవాలని ఉంది. ఈ అరణ్యంలో ఆశ్రమాలలో ఉండవలసిన అవసరం నీ కెందుకు కలిగింది? నువ్వెవరి బిడ్డవు? ఈ ప్రశ్నలు ఎందుకడుగుతున్నానంటే కణ్వమహర్షి ఇంద్రియాలను జయించి తపోదీక్షలో ఉన్నారని విన్నాం. ఆయనకు పంతానం కలిగే అవకాశం లేదు. నిన్ను నా భార్యగా గ్రహించి రాజ్యానికి తీసుకువెళ్ళి పట్టమహిషిని చేయాలని ఉంది.

శకుంతల: ఆర్యా! కణ్వమహర్షి నాకు గురువులు. వారి అనుమతి లేనిదే నేను స్వతంత్రించి ఏ పనీ చెయ్యను. వారు రాగానే మీరు వారిని అడగండి.

దుష్యంతుడు: అతిలోకసుందరీ! బ్రహ్మచర్య వ్రతనిష్ఠలో ఉండే కణ్వమహర్షికి పంతానం ఎలా కలిగింది?

శకుంతల: మహారాజా! నేను మేనకా – విశ్వామిత్రుల బిడ్డను. నమ్ము చిన్నవాటి నుంచీ పెంచి పెద్ద చేసిన వీరే నాకు తండ్రివంటివారు.

దుష్యంతుడు: విశ్వామిత్రుని పుత్రివయిన నువ్వు రాజ వంశానికి చెందిన దానవు కనక, రాజులకు ఉచితమయిన గాంధర్వ వివాహం మనం చేసుకోవచ్చు. దానికి ఒకరి అనుమతి అవసరం లేదు.

శకుంతల: మహారాజా! గాంధర్వం ధర్మబద్ధమయితే నేను మిమ్ము పెళ్ళి చేసుకుంటాను. కాని ఒక నియమం ఉంది. మీవల్ల నాకు కలిగిన కుమారుడు మీ రాజ్యానికి చక్రవర్తి కావాలి.

అంగీకరించాడు దుష్యంతుడు.

ఇద్దరూ కొంతసేపు సుఖించారు.

దుష్యంతుడు ఆమెను అనునయించి రాజధానికి వెళ్ళగానే చతురంగ బలాలను పంపి మహారాణిగా తీసుకు వెడతానన్నాడు.

దుష్యంతుడు వెళ్ళిన కొద్దిసేపటికి కణ్వమహర్షి వచ్చాడు. సిగ్గుతో, భయంతో ఉన్న శకుంతల ఆయనకు యథాప్రకారం ఎదురుగా వెళ్ళి నమస్కరించి, చిరునవ్వుతో స్వాగతం పలుకలేదు.

కణ్వమహర్షి ఆమెనుచూసి 'అమ్మా! ఆశీర్వాదం. ఏం జరిగింది తల్లీ! నిర్భయంగా చెప్పు' అన్నాడు.

'పితృపూజ్య! దుష్యంత మహారాజు మన ఆశ్రమానికి వచ్చారు. ఆయనను నేను భర్తగా స్వీకరించాను. అనంతర కథ మీరు గ్రహించగలరు' అంది శకుంతల.

కణ్వమహర్షి ప్రసన్న వదనంతో:

'అమ్మా! చాలా సంతోషం. అనురాగ తరంగిత హృదయులయిన మీరు ఏర్పరచుకున్న సంబంధం క్షత్రియులకు తగినదే. దీనినే గాంధర్వం అంటారు. యోగ్యుడయిన భర్తను పొందావు.

అందువల్ల నీవు ధర్మాత్ముడూ, మహాబలిష్ఠుడూ అయిన కుమారుని కని కీర్తి పొందుతావు. నీ పుత్రుడు సర్వశత్రు సంహారం చేసి భూమండలాన్ని పరిపాలించగలడు,' అని ఆశీర్వదించాడు.

రోజులు గడుస్తున్నాయి. నెలలు దాటుతున్నాయి.

మహారాజు నుండి కబురు లేదు. శకుంతల మనసంతా దుష్యంతుని మీదనే ఉన్నది. ఆకలి వెయ్యడం లేదు. వరితభ్రంగా స్నానం చెయ్యా లనిపించడం లేదు. ఏ పూట కాపూట రాజధాని నుండి రథం వస్తుందని ఎదురు చూస్తున్నది.

ఉలోగా నెలలు నిండి ఒకానొక శుభ ముహూర్తంలో ఆమె ప్రసవ వించింది.

కణ్వమహర్షి ఆ బాలుడికి జాతక కర్మ జరిపించాడు.

బాలుడు పెరుగుతున్నాడు. వాని చేతులలో చక్రాలు చక్రవర్తి లక్షణాలని పలుగురు అంటూంటే ఉప్పొంగేది శకుంతలలోని మాతృ హృదయం. ఆరేడు సంవత్సరాల వయసు వచ్చేసరికి ఆ బాలుడు సింహంవలె వరాక్రమించి, ఆశ్రమ పరిసరాలకు వచ్చే పెద్దపులులనూ, సింహాలనూ, మదగజాలనూ చెపులు పట్టి ఆడించే వాడు.

అది చూసి అక్కడి మునులు వానికి సర్వదమనుడు అని పేరు పెట్టారు.

పెరుగుతూ ఉన్న బాలునికి రాజవంశ సంప్రదాయానుసారం అన్ని విద్యలూ నేర్పుతున్నాడు కణ్వమహర్షి.

వన్నెండు సంవత్సరాలు గడిచిపోయాయి.

అప్పుడొకనాడు కణ్వమహర్షి:

'అమ్మా! ఇంతవరకూ మహారాజు కబురు పంపలేదు. ఇప్పుడు నీ కొడుకు యువరాజు పదవి అలంకరించవలసిన వయసులో ఉన్నాడు. ఎంతటి పతివ్రతయినా చిరకాలం పుట్టింట ఉండకూడదు. భర్త దగ్గరే కష్టమయినా, సుఖమయినా అనుభవించడం భార్యకు ధర్మం,' అని ఆమె కుమారుని దగ్గరగా తీసుకుని.

'నాయనా! చంద్రవంశీయుడయిన దుష్యంత మహారాజు నీ తండ్రి. నువ్వు మీ అమ్మతో అక్కడకు వెళ్ళి యువరాజు పదవిని ధర్మ దీక్షతో నిర్వహించాలి' అని తన శిష్యులను పిలిచి.

'నాయనలారా! వీరిద్దరినీ తీసుకు వెళ్ళి దుష్యంత మహారాజు దగ్గర విడిచి రండి', అన్నాడు.

ప్రయాణ సన్నద్ధురాలై శకుంతల ఆయన పాదాలకు అభివాదం చేసింది.

బ్రహ్మచర్య దీక్షితుడూ, తపస్సంపన్నుడూ అయిన కణ్వమహా మునికి కన్నీరాగలేదు.

పెంచిన ప్రేమ నిండిన గుండెలో బాధ పుట్టింది. కంటనీరు ఒలికింది. గద్గద స్వరంతో:

'లోకమంటే ఏమిటో ఎరగని ఈ అమాయకురాలిమీద దేవతలందరూ దయ చూపాలి!' అని ఆశీర్వదించి పంపాడు.

శకుంతల తన కుమారుడైన భరతుని (సర్వదమనుని ముద్దుపేరు) వెంట పెట్టుకుని దుష్యంతుని దగ్గరకు బయలుదేరింది.

అరణ్యం దాటి రాజధాని చేరి దుష్యంతుని కోటలో ఆయన కొలువులో శకుంతలనూ, భరతునీ విడిచి కణ్వుని శిష్యులు తరలి వెళ్ళారు.

దుష్యంత మహారాజు సభా భవనంలో సింహాసనం మీద ఉన్నాడు. మంత్రి, సామంత, దండనాథులతో విద్వాంసులు కూడా ఆ సభలో ఉచితాసనాల మీద అలరారు తున్నారు.

అప్పుడు వచ్చిన శకుంతల, తన కుమారుడయిన భరతుని భుజం మీద చెయ్యి వేసి:

'నాయనా! సత్య ధర్మ పరాయణుడైన ఈ మహారాజు మీనాన్న గారు. ఆయనకు నమస్కరించు,' అని తనకూడా చేతులు జోడించింది.

కుమారుడు భరతుడు సంతోషంతో ఆశగా తండ్రి వైపు చూశాడు.

దుష్యంతుడు: ఓ తరుణీ! నీ బిడ్డను తీసుకుని ఏ ప్రయోజనం కోరి వచ్చావో అడుగు!

శకుంతల : మహారాజా ! వీడు మీ కుమారుడు. అంనాడు మీరు వేటకు వచ్చి కణ్వాశ్రమంలో గాంధర్వవిధిని నన్ను వివాహం చేసుకునే నుందు నా బిడ్డకు యువరాజు పదవి యిస్తామన్నారు. ఆ మాట నిలబెట్టుకోవలసిన భారం మీ మీద ఉంది.

దుష్యంతుడు : ఓ మూర్ఖురాలా ! నువ్వెవరివి ? నిన్ను నే నెన్నడూ చూడలేదు. ఇటువంటి అసందర్భపు ప్రలాపాలు కట్టి పెట్టి బయటికి నడు.

శకుంతల : మహారాజా ! మీరు నన్ను చూడనేలేదా ? గుర్తు తెచ్చు కోండి. పన్నెండేళ్ళ క్రితం వేటకువచ్చి మాలినీ నదీ తీరాన కణ్వ మహర్షి ఆశ్రమం దగ్గర నన్ను కలిసి మీ రాడిన మాటలు మరవ కండి. పంచ భూతాలూ, సూర్య చంద్రులూ, అంతరాత్మ-ఇవన్నీ మవం చేసే ప్రతి పనికీ సాక్షులు. వాటి కన్ను గప్పి ఎవరూ ఏమీ చెయ్యలేరు.

ఇప్పుడు నేను స్వయంగా వచ్చాను కపక మీరు తిరస్కారభావంతో చూస్తున్నారు. మీ సభలో నా మాటలు అరణ్యరోదనంలా ఉన్నాయి. ఒక్కటి మరువకండి. పురుషుడు పుత్ర రూపంలో భార్యాగర్భంలో ప్రవేశించి పితృదేవతలను ఉద్ధరిస్తాడు. పున్నామ నరకంనుంచి కుమారుని వల్లనే జయటపడతాడు. భార్య అనేది తండ్రివలె పురుషుని హితవు కోరుతుంది. తల్లివలె ఓర్పుతో ఓదారుస్తుంది. మిత్రుని వలె సాయపడుతుంది. లోకంలో ఎవ రయినా భార్య కలవానినే విశ్వసిస్తారు. వివాహం కానివాడు ఎంత ధనవంతుడయినా ఆ వంవద, అడవికాసిన వెన్నెల. ఇన్ని విధాల తోడునీడగా ఉండాలి కపకనే భార్యను ఎన్నుకునేటప్పుడు రూపంతోపాటు గుణం, గుణంతో శీలం, శీలంతో వంప్రదాయ పదాచారాలు చూచుకుంటారు పెద్దలు.

పోగా –

భార్యగర్భం నుంచి ప్రభవించిన బాలుడు పర్వ విధాలా తండ్రిని పోలి ఉంటాడు. ఆద్దంలో ప్రతి బింబంలా కుమారునిలో తండ్రి రూపం

సాఫల్యకరిస్తుంది. అందువల్లనే పుత్రోదయ, దర్శనాలు తండ్రికి ఆహ్లాదం కలిగిస్తాయి.

దీన ప్రభ్టులయి, దుర్భర దారిద్ర్యం అనుభవించే వారయినా భార్య దగ్గర ఉంటే ఆకష్టాలు మరచిపోతారు. అందువల్లనే భార్యను ఆదరంతో, ఆగ్రహంతో బాధించరాదు అని వివేకవంతులు చెపుతున్నారు.

మహారాజా! అంతకంటె ప్రధాన ధర్మం ఉంది.

అది పుత్ర వాత్సల్యం.

పసితనంలో ఎక్కడ పడితే అక్కడ పాకుతూ, దుమ్ములో దొర్లుతూ, అల్లంత దూరంలో తండ్రి కనిపించే సరికి కిలకిల నవ్వుతూ వచ్చి రెండు కాళ్ళూ చుట్టివేసుకుని ఆశగా చూసే కొడుకుకంటె ఆనందం కలిగించే విషయం మరొకటి ఉన్నదా?

నామాట మీకు ఎంత చేదుగా ఉన్నా, ఈ మీ కుమారుని వైపు చూడండి. మీ ఒడిలో కూర్చుని యువరాజు పీవిని ఒలికిందానే కోరిక పీడి కన్నులలో మీకు కనిపిస్తుంది.

చిన్న చిన్న చీమల నుంచి పక్షులు, పశువులు తమ సంతానం మీద ఎంతో ప్రేమతో ఉంటాయి. తన గూటిలో ఉన్న కోకిల గుడ్లను కూడా కాకి అమాయకంగా తన సంతానమే అని సాకి పొదుగుచున్నది.

అది ఎరిగిన మీరు మీ కుమారుని విషయంలో అవాదరం చూపడం న్యాయం కాదు.

సామాన్య మానవుడు కూడా తిరిగి తిరిగి యింటికి రాగానే తన బిడ్డలను దగ్గరగా తీసుకుని ముద్దులాడి పొంగిపోతాడు.

మరొక మాట:

తన బిడ్డకు "జాతక కర్మ" జరుపుతూ

"అంగాదంగాత్

సంభవసి....."

నా ప్రతి అవయవం నుంచి నువు జన్మించావు. నా హృదయంలో నువ్వే. నా ఆత్మ నువ్వు. అటువంటి నువ్వు నూరేళ్ళు సుఖంగా బ్రతుకు అంటాడు.

చూడండి నిర్మలమయిన కొలనిలో ప్రతిబింబంలా వీడు ముమ్మూర్తులా మిమ్ము పోలి ఉన్నాడు-

అని అలా శకుంతల చెప్పుకు పోతున్నది.

దుష్యంతుడు కదలకుండా పెదవి మెదపకుండా కూర్చున్నాడు.

'మహారాజా! రాజ కార్యాలలో మునిగి తేలే మీకు అన్ని విషయాలూ గుర్తుండవు.

పన్నెండేళ్ళ క్రితం:

వేటకోసం అడవికి వచ్చారు.

మీ బాణానికి అంపక వరుగెత్తే లేడికోసం తిరుగుతూ మా ఆశ్రమంలో ప్రవేశించి గాంధర్వ విధానాన నన్ను పెళ్ళి చేసుకున్నారు.

అప్సరో లోకంలో ఆగ్రశ్రేణికి చెందిన మేనక నా తల్లి.

తేజోవంతుడూ, తపస్వి అయిన విశ్వామిత్రులవారు నా జనకులు.

నన్ను పెంచిన జనకుడు బ్రహ్మర్షి కణ్వులు.

అటువంటి ఉత్తమురాలి నయిన నన్ను తియ్య తియ్యని మాటలతో పరిగ్రహించారు. అనాటి మన సమాగమం ఈ బాలుడు.

విశ్వరక్షకులైన మీరు నా ప్రాణ నాథులు. ధర్మ వరులయిన మీరు నన్ను మోసం చెయ్యకండి.

చిన్న నాడే నా తలిదండ్రులు నన్ను వదిలేశారు. నువ్వు నా ప్రాణ నాథులయిన మీరు కూడా తిరస్కరిస్తున్నారు. కష్టాలు నాకు కొత్తకాదు. కాని ఈ బాలుడు మాత్రం మీ కుమారుడే' అని నిట్టూర్చింది.

దుష్యంతుడు: శకుంతలా! సాధారణంగా అబద్ధాలాడడం ఆడవారికి సహజ గుణం. నీ మాటలు మరీ పమ్మశేషంత అబద్ధాల పుట్టలా

ఎక్కడి విశ్వామిత్ర మహర్షి !

వారికి కలిగిన నువ్వు ఇలా కులటలా ప్రవర్తిస్తున్నావంటే నిమ్మ నమ్మలేము. నువ్వు ఏమేమో కథలు చెపుతున్నావు. నా కవలుగుర్తు లేవు.

శకుంతల : మహారాజా ! ధర్మ భ్రష్టులను తాపుపాముతో పోలుస్తారు. అందుకే భర్తృ హీనలకు వాస్తికులు కూడా భయపడతారు.

మహారాజా ! వందనూతులు తవ్వించడం కంటే ఒక దిగుడుబావి నిర్మించడం మంచిది. అటువంటివి నూరు నిర్మించడం కంటే ఒక పత్రక్రతువు మంచిది. అవి నూరు చెయ్యడం కంటె గుణవంతుడయిన కొడుకుని కనడం శ్రేష్ఠం. కుమారులు నూరుగురికంటె ఒక్క సత్య వాక్యం శ్రేయోదాయకం. సత్యమే పరమేశ్వరరూపం. అందుచేత మీరు సత్యాన్ని మరువకండి. నన్ను విడిచినా బాధలేదు. నేను వెడతాను. ఆఖరు సారిగా ఇటు వీడికన్నులలో మీ చూపుని నిలపండి. మీ కొడుకునో కాదో తెలుస్తుంది. సరిగ్గా ఆ సమయానికి ఆ శరీరవాణి ఇలా పలికింది.

'మహారాజా ! ఈమె నీ భార్య. వీడు నీ కుమారుడు. ఆమె నిజం చెప్పింది.'

ఆ మాటలు విని దుష్యంతుడు

'పథాపదులారా !

విన్నారు కదా ధర్మ దేవత పలుకులు.

ఈమె చెప్పిందంతా నిజమే. కాని ముందుగా అంగీకరిస్తే మీ రంతా ఈ పుణ్యశీలను శంకిస్తారని ఇంతసేపు ఆగాము'

అని కౌలువు చాలించి, శకుంతలా భరతులను దగ్గరగా తీసుకుని అంతఃపురానికి వెళ్ళి తన తల్లికి నమస్కరింపజేసి, విషయం వివరించి, ఆశీర్వాదాలు పొందాడు.

(భారతంలో మొదటి ప్రేమ కథ ఇది. సాక్ష్యం లేని ప్రేమ కష్టాన్ని కళ్ళిస్తుంది. నాడు ధర్మం రక్షించి ఉండకపోతే ఈ నాటి ప్రేమ కథే ఇది కూడా)

జూదం తగదు

(ఈ కథ ఆదివర్యంలో ఉంది.)

తన వలె కష్టాంపాలయిన మహామహులు చరిత్రలో ఎవరయినా ఉన్నారా అని ధర్మరాజు అడుగగా బృహదశ్వమహర్షి చెపుతున్నాడు.

"ధర్మనందనా! నిషాదానికి నువ్వు పడే కష్టం ఎంతటిదయ్యా! తమ్ములు నలుగురూ, నీ భార్య నీ దగ్గర ఉన్నారు. ఈ వనాలలోని మునులూ, ఋషులూ నీకు ధర్మబోధ చేస్తూ, ఓదారుస్తూన్నారు.

ఈ మాత్రం కూడా లేకుండా భార్యకు దూరమై ఎన్నో బాధలు పడిన నలమహారాజు ఉన్నాడు. ఆయన కూడా జూదంలోనే రాజ్యం, సంపదనూ కోలుపోయి నానా యాతనలూ పడ్డాడు. ఆ కథ వినుము.

భారతదేశంలో ఉండే అనేక రాజ్యాలలో నిషధదేశం ఒకటి. ఆ రాజ్యాన్ని వీరసేనుడనే రాజుకొడుకు నలుడు పాలిస్తున్నాడు. ఈ నల మహారాజు సర్వసద్గుణ సంపన్నుడు, విద్యావంతుడు, రూపంలో మన్మథుడు. సత్యవ్రతంతో విద్వాంసులను పూజించే వాడు.

అయితే పాండురాజనందనా! ఆయనకు కూడా నీలాగే జూదం అంటే మహా ప్రీతి. ఆ విద్యలో మంచి నేర్పు కూడా ఉంది. పరీ! ఆ విషయం అలా ఉంచు.

ఆ రోజులలో విదర్భ రాజ్యాన్ని పాలించే భీముడనే రాజుకి దమయంతి అనే పేరుగల కుమార్తె ఉండేది. ఆమెకు పదహారేళ్ళు నిండే నాటికి ఆమె గుణ, శీల, సుందర రూపాలను గురించి దేశదేశాలలో చెప్పుకునే వారు.

సాధారణంగా అందం కల ఆడవారికి వినయం ఉండదు. కొందరికి శీలం ఉండదు. వినయమూ, శీలమూ లేని అందగత్తెను గురించి అందరూ అతిశయోక్తులుంటారే తప్ప మంచి మాట అనరు.

అలా కాకుండా ఈ దమయంతి తన అందం కంటె వినయ, గుణ, శీలాంతో అందరి మెప్పునూ పొందింది.

అలానే వదాదార, సద్గుణ రూపాలకు, సాహస వ రా క్ర మా లు తోడుగా ఉన్న నలమహారాజుకి దమయంతి తగిన ఇల్లాలు కాగలదని దేశ దేశాలు తిరిగే విద్వాంసులు అంటుండే వారు. ఈ వా ర్త నల దమయంతు లిద్దరి చెవిని పడింది. ఒకరినొకరు చూచుకోకుండానే వారి మధ్య అను రాగం అంకురించింది.

అలా ఉండగా, ఒకనాడు నలుడు తన ఉద్యానవనంలో విహారం సాగించే సమయంలో అక్కడ తిరిగే హంసలలో ఒక రాయంచ నలుని చేతికి చిక్కింది.

దాని అందాన్ని చూసి ఆనందించే నలునితో ఆ హంస:

'మహారాజా! మమ్ము నన్ను విడిచిపెడితే నేను విదర్భదేశం వెళ్ళి అక్కడ దమయంతికి నీ గుణ, రూప, సాహసాలు విపరించి ఆమెకు నీ యందు అనురాగం కలిగేలా చేస్తాను', అంది.

నలుడు విడిచిపెట్టాడు.

హంస బయలు దేరి వెళ్ళి విదర్భ రాజు ఉద్యానవనంలో విహరించే దమయంతిని సమీపించి నలుని గుణగణాలు కీర్తించింది.

ఆ మాటలు విని దమయంతి హంసను లాలించి ఇదే విధంగా నా గురించి ఆ మహారాజుకి చెప్పవలసిందిగా ప్రార్థించింది.

హంస అలాగే అని వెళ్ళి విషయమంతా నలునికి విశదం చేసింది.

తన కుమా ర్తె వయసు గమనించి విదర్భరాజు స్వయంవరం వ్రకటించాడు.

ఆ స్వయంవరానికి దేశదేశాల రాజులతో పాటు దేవతలు కూడా వచ్చారు. వారు వచ్చే దారిలో నలుని చూసి, తమ వక్షవ దమయంతి దగ్గరకు రాయబారిగా వంపారు.

దేవతల అనుగ్రహం వల్ల నలుడు ఎవరికంటా పడకుండా పరాపరి దమయంతి అంతఃపురంలో ఆమె ఎదుట నిలిచాడు.

ఆ సుందరాకారుని చూసి దమయంతి ఆశ్చర్యంతో

'ఆర్యా! దివ్యసుందరాకారంతో ఉన్న మీరెవరు? ఈ అంతఃపురంలోకి పోతుటీగ రావడానికి వీలులేదే! మీరిలా వచ్చారు?' అంది.

వలుడు: కల్యాణీ! నేను ఇంద్ర, వరుణ, యమ, అగ్నిహోత్రులు పంపగా వారి అనుగ్రహం వల్ల ఎవరి కంటబడక ఇక్కడకు దూతగా వచ్చాను. రేపు స్వయంవరంలో నువ్వు ఈ నలుగురిలో ఒకరిని వరించాలి.

దమయంతి! తమరెవరో చెప్పలేదు?

నలుడు: నన్ను నలు డంటారు. నిషధ చక్రవర్తిని.

దమయంతి సిగ్గుతో, ఆనందంతో తలవంచి –

'మహారాజా! వా మనసెవ్వడు మిమ్మే ప్రాణనాథునిగా వరించింది. అలనాడు హంస చెప్పిన నాటినుంచి మిమ్మే ఆరాధిస్తున్నాను. ఈ స్వయంవరం మీ కోసమే ప్రకటించారు. మీరు నా భర్త. అలా జరగని నాడు మరణమె శరణ్యం' అంది.

వరివరివిధాల దేవతల ఘనతను గురించి చెప్పి, వారిలో ఎవరినో ఒకరిని వరించడం ఉచితం అని వలుడు ఎంత బోధించినా అంగీకరించ లేదు దమయంతి. 'దేవతా సమక్షంలోనే మిమ్ము వరిస్తాను' అంది.

నలుడు తిరిగి వచ్చి అంతా వివరించాడు.

దేవతలు ఆశీర్వదక మరునాడు స్వయంవర మండపానికి నలుని వేషంలో వచ్చి వాని వక్కనే కూర్చున్నారు.

గమయంతి స్వయంవర సభలో అడుగు పెట్టి ఒక్కొక్కరినే చూస్తూ వలుని సమీపించింది. అక్కడ అయిదుగురు వలుమహారాజులు కనిపించగా

'ఓ దివ్యపురుషులారా! నేను ప్రేమించే వలునహారాజు మీలో ఎవరు?' అంది.

వారు వలుగురూ లేచి నిలబడ్డారు. వలుడు కదలలేదు.

అప్పుడు దమయంతి ఆ వలుగురికీ నమస్కరించి వలుని మెడలో పూలమాల వేసింది.

దేవతలు వారిని దీవించి వెళ్ళారు.

నలుడు భార్యాసహితుడై తన రాజ్యానికి వచ్చాడు.

వన్నెండు సంవత్సరాలు సుఖ సంతోషాలతో నలదమయంతులు జీవితం సాగించారు. వారికి ఇంద్రసేనుడనే కుమారుడు, ఇంద్రసేన అనే కుమార్తె కలిగారు. వారు చక్కని శిక్షణలో పెరుగుతున్నారు.

ఆ రోజులలో పొరుగు రాజయిన పుష్కరుడు నలుని దగ్గరకు వచ్చి తనతో జూదం ఆడమన్నాడు.

జూదానికీ, యుద్ధానికీ ఆహ్వానం వస్తే తిరస్కరించరాదు అనే నియమం కల నలుడు అంగీకరించాడు.

జూదం ఆరంభమయింది. పుష్కరుని మాయజూదంలో నలుడు ఒక్కొక్క వందెం ఓడిపోతున్నాడు.

ఓడిన కొద్దీ ఆవేశంతో వందెం పెంచుతున్నాడు. గెలిచిన ఆనందంతో వందెం కాస్తున్నాడు పుష్కరుడు. రోజులు గడుస్తున్నాయి. భర్త జూదంలో సర్వం ఓడిపోతున్నట్టు తెలిసి దమయంతి తన బిడ్డ లిద్దర్నీ ఒక రథం మీద పుట్టింటికి వంపింది.

అన్ని సంపదలూ ఓడిపోయిన నలునితో పుష్కరుడు:

'ఇంక నీ దగ్గర పైసా కానులేదు. నీ భార్య ఉంది. ఆమెను కూడా వందెం కాస్తావా?' అన్నాడు.

నలుడు దీనవదనంతో కోట దాటి వచ్చాడు. దమయంతి కూడా అనుసరించింది.

శత్రు నగరంలో ఉండరాదని రాజ్యం విడిచి వారు వెడుతున్నారు.

ప్రజలందరూ:

'జూదం ఎంత పని చేసింది! ధర్మప్రభువయిన నలమహారాజుకి కూడా కష్టాలు తెచ్చిపెట్టింది', అని కంటనీరు పెట్టారు.

నల దమయంతుల బిడ్డలూ తిరిగి తిరిగి ఆహారం కూడా దొరకనిచోట మంచినీరు కూడా లేని కాలం గడుపుతున్నారు.

అలా ఉండగా ఒకనాడు వారి సమీపంలో కొన్ని పక్షులు కని పించగా నలుడు వాటిని పట్టుకోవాలని ఉత్తరీయం వాటిమీద విసిరాడు. అవి ఆ బట్టతో సహా ఎగిరిపోయాయి. అప్పుడు భార్య పైట చెరగు సగం చింపి తన ఉత్తరీయం చేసుకున్నాడు.

కొంతదూరం నడిచి నాలుగు దారులు కలిసే ఒక కూడలిలో నిం బడి:

'దమయంతీ! ఇంతవరకూ నాతో ఎన్నో కష్టాలు అనుభవించావు. ఇప్పుడు నీకు శ్రేయోమార్గం బోధించాలని ఉంది.

ఇదిగో ఇటు దక్షిణంగా వెడితే అవంతీ దేశం చేరుతావు. అటు నుంచి కొంచెం ముందుకు వెడితే విదర్భదేశం వస్తుంది', అన్నాడు.

దమయంతి ఆ మాటలు విని కన్నీరు విడిచి 'నాథా! ఎందుకు చెపుతున్నారు నాకు ఈ దారి? రాజ్యం పోయినా, సంపదలు పోయినా కట్టుబట్ట పోయినా మిమ్మల్ని నేను విడవలేదు. మీతోనే కష్టమయినా, సుఖమయినా అనుభవించడానికి సిద్ధంగా ఉన్నాను. ఎలా అయినా మీ దుఃఖాన్ని తగ్గించడానికే నేను మీతో ఉన్నాను. నన్ను వదలకండి'- అంది.

అప్పుడు నలుడు:

'దమయంతీ! భార్యకంటె ఈ ప్రపంచంలో ప్నేహితుడూ, ఆప్త బంధువూ ఎవరూ లేరు. ఈ విషయం నే నెరుగుదును. ఎరిగి నిన్ను విడిచిపెడతానని ఎందుకనుకున్నావు? ఒక వేళ నీకు నేను దూరమయినా నా మనస్సు ఎప్పుడూ నీ మీదనే ఉంటుంది. మన ప్రేమకు అంతరాయం ఉండదు' అన్నాడు.

అలా మాట్లాడుకుంటూ వారు ఒక పత్రం చేరారు. ఆ రాత్రి నిద్రి స్తున్న వేళ దమయంతిని విడవలేక విడవలేక విడిచి వెళ్ళిపోయాడు నలుడు.

తెలతెలవారు తూండగా నిద్రలేచిన దమయంతి భర్తకోసం గోలు గోలున విలపిస్తూ వస్త్రం విడిచి ఊరు దాటి అడవిదారి వట్టి వెదకడం ఆరంభించింది.

తిరుగుతూండగా ఓ కిరాతుడు ఆమెను చూసి మోహించి బలాత్కారం చెయ్యబోయి, ఆ పతివ్రత వేడిచూపులకు తట్టుకోలేక నేల కూలాడు.

దొరికిన వండుతిని, నీరుతాగి భర్తకోసం ఏచ్చిదానిలా తిరుగుతూ చేదిదేశం చేరింది. అక్కడి జనులందరూ ఆమెను ఏచ్చిదానిగా, భావించి వెంటాడుతూండే, రాజభవనం నుంచి చూసిన రాజమాత తన దాసిని పంపి దమయంతిని రాజభవనంలోకి రప్పించింది".

దమయంతి రాజభవనంలోని అంతఃపురంలో మహారాణి నందాదేవి దగ్గరకు రాగానే ఆవిడ ఆదరంతో కూర్చుండ బెట్టింది. పరిచారిక లందరినీ దూరంగా వెళ్ళమని:

'అమ్మాయీ! ఎవరింటి బిడ్డవమ్మా! నీ భర్త ఎవరు? ఈ దశలో ఎందుకున్నావు? అలంకారాలు లేకపోయినా, జుట్టు చిందర వందరగా ఉన్నా, మాసిన బట్టలతో ఉన్నా నీలో దివ్యశోభ కనిపిస్తున్నది. సత్యం చెప్పు తల్లీ'! అని బుజ్జగింపుగా అడిగింది.

దమయంతి విచారంతో!

'మహారాణీ! నేను ఎవరి బిడ్డనని చెప్పను! ఆ కథ మరచి పోయాను. ప్రస్తుతం ఏకాకిని. సైరంధ్రీ వృత్తిలో నాకు ప్రవేశంఉంది, రాజాంతఃపురాలలో, నా నియమాలకు భంగం కలగనిచోట ఆ వృత్తిలో ఉంటాను.

నా భర్త గుణ, శీల రూపవంతుడు. కానీ, అన్యాయంగా జరిగిన జూదంలో అన్నీ కోలుపోయి అడవులపాలయాము. ఆయన నన్ను ఒక నక్షత్రంలో ఒంటరిగా విడిచివెళ్ళాడు. ఆయనకోసం తిరుగుతూ తిరుగుతూ యిలా వచ్చాను. మీరు నా నియమాలకు అంగీకరిస్తే యిక్కడే ఉంటాను', అంది.

అంగీకరించింది మహారాణి.

తన కొమార్తెను పిలిచి మహారాణి అన్ని విషయాలూ చెప్పి, 'ఈమెను కంటికి రెప్పవలె చూసుకోవాలి' అంది. ఆ విధంగా దమయంతి వారి అంతఃపురంలో కాలం గడుపుతున్నది.

ఆ రాత్రి వ్రతంలో బయలుదేరిన వలుడు ఒక మహారణ్యంలో సాగుతూండగా అక్కడ దావానలం వ్యాపించి మంటలు లేచాయి.

ఆ మంటలలో నుండి ఆర్తనాదం వినిపించింది. దీన జన రక్షణ దీక్షకల నలుడు అటునడువగా –

'ఓ పుణ్యాత్ముడా! ఇటురా! నేను నాగజాతి కర్కోటకుడను. నారదులవారి శాపంవల్ల యిక్కడ కర్రలా పడి ఉన్నాము. నీ దర్శనంతో నాకు శాపం పోతుందని ఆయనే అన్నాడు. నన్ను ఈ మంటల నుండి కాపాడితే నీకు మేలు చేస్తాను' అని కర్కోటకుడు వలుకగా నలుడు వానిని యీవలకు తెచ్చి వదిలాడు.

అపుడు కర్కోటకుడు:

'ఆర్యా! మీరు పది అడుగులు వేయండి. మీకు శుభం కలుగుతుంది', అన్నాడు.

నలుడు పదో అడుగు వెయ్యగానే కర్కోటకుడు నలుని కాటు వేశాడు. ఆ సర్పవిషం ఎక్కగానే నలుడు నల్లని మరుగుజ్జు వాడయాడు.

నలుడు తెల్లబోయిచూడగా, కర్కోటకుడు:

మహారాజా! బాధపడకు. ప్రస్తుతం నిన్ను కలిపురుషుడు బాధిస్తున్నాడు. నా విషంతో వాడు మాడుతూంటాడు. అంతవరకూ నీ రూపం ఎవరికీ తెలియకుండా రహస్యంగా గడపడానికే నేను కాటువేశాను. ఇది మొదలు నీ పేరు బాహుకుడు.

ఇప్పుడు నువ్వు అయోధ్యకువెళ్ళి ఆ రాజు ఋతుపర్ణుని కొలువులో చేరు. ఆయనకు జూదం అంటే పిచ్చి. ఆయన దగ్గర ఆ విద్య గ్రహించాలంటే నీకు తెలిసిన అశ్వహృదయం ఆయనకు నేర్పాలి. దానితో మిగిలిన కార్యాలు చక్కబడతాయి.

నీకు నీ రూపం ఎప్పుడు కావాలంటే అప్పుడు నన్ను స్మరించు', అని చెప్పి మాయమయ్యాడు.

బాహుక రూపంతో నలుడు అయోధ్య చేరి, రాజును దర్శించి, తనకు అశ్వశాస్త్రం తెలుసువనీ, ద్యూతంకూడా వచ్చువనీ, వంట చెయ్యటంలో మంచి అనుభవం ఉన్నదనీ చెప్పగా, ఆ మహారాజు వానిని తన అశ్వపాలకుడుగా నియమించాడు.

అలా కాలం గడుపుతున్నాడు నలుడు, నిత్యం రాత్రి వేళల దమయంతినే స్మరించుకుంటూ.

తన కుమార్తె దమయంతి, అల్లుడు నలమహారాజు అరణ్యాల పాలయారని విన్న విదర్భరాజు విచారంతో తన నగరంలోని విప్రవరులను రావించి:

'వేదవిదులారా! మీరు దేశ దేశాలు తిరుగుతూ అనేక నగరాలు చూస్తుంటారు. ఎక్కడయినా నా కుమార్తె, ఆమె భర్త కనిపిస్తే ఆ వార్త నాకు అందించండి. అందుకు ప్రత్యుపకారంగా మీకు అగ్రహారం యిచ్చి వందల గోవులు సమర్పిస్తాను', అన్నాడు.

వారందరూ తమ పర్యటనలో నలదమయంతుల జాడ తెలుసుకోవడానికి ప్రయత్నాలు ఆరంభించారు.

వారిలో సుదేవుడనే విద్వాంసుడు చేది రాజ్యంచేరి, రాజు యింట శుభకార్యం జరిగే వేళ అక్కడ ఉన్న నారీమణులమధ్య దమయంతిని గుర్తుపట్టాడు.

పతి వియోగంతో, అరణ్య యాత్రల క్లేశాలతో కృశించిన దమయంతి రాహు గ్రస్తమయిన చంద్రబింబంలా, ఎండకు వాడిపోయిన కామరపూవులా కనిపించింది.

నెమ్మదిగా వీలుచూసి ఆమెను ఏకాంతములో కలిసి, తనకథ చెప్పాడు సుదేవుడు.

దమయంతి మాట్లాడకుండా బొట బొట కన్నీరు విడిచింది. అది చూసి రాజకుమారి సునంద ఆ విషయం తన తల్లితో చెప్పింది.

రాజమాత ఆ విప్రునిచేరి వివరాలడిగింది.

అయన సంగతులన్నీ చెప్పి:

'మహారాజీ! చూశారా! ఈ అమ్మాయి కనుబొమలమధ్య తిలకంవలె ఒక పుట్టుమచ్చ ఉంది. అదిచూసి నేను గుర్తుపట్టాను' అనగా రాజమాత దమయంతిని దగ్గరగా తీసుకుని:

బిడ్డా! మీ అమ్మా నేను అక్క-చెల్లెళ్ళం. నీకు ఎంతటి దురవస్థ వట్టిందమ్మా! అని విచారించింది.

కొంతసేపయాక దమయంతి:

'ఏనీ! ఇంతకాలం నే నెవరో తెలియకపోయినా ఎంతో ఆదరంగా చూశావు. ఇప్పుడు నమ్ము ఈ విద్వాంసుని వెంట మా పుట్టింటికి వంపు. అక్కడ నా బిడ్డ లిద్దరూ ఉన్నారు. వారిని చూసుకుని కొంత ఆశ్వాసం పొందుతాము' అంది.

మరునాడే దమయంతి పుట్టింటికి చేరింది. తల్లిదండ్రులు ఎంతో ఆనందించారు. కన్నబిడ్డలు తల్లిని కౌగిలించుకుని సంతోషంతో కంటనీరు పెట్టారు.

దమయంతి బిడ్డలిద్దరినీ దగ్గరగా తీసుకుని ముద్దాడి, వెమ్ముదువ్వి, కన్నీరు తుడిచి, బుజ్జగించింది.

ఆ రాత్రి గడిచింది. తెల్లవారింది. మరునాడు దమయంతి తల్లిశ్ తన భర్తను అన్వేషించే ప్రయత్నం సాగించమంది.

ఆ పనికి బయలుదేరే విద్వాంసులందరినీ రావించి దమయంతి:

'పుణ్య పురుషులారా! మీరు వెళ్ళిన ప్రతి రాజసభలోనూ యీ సందేశం వినిపించి, అందరినీ పరీక్షగాచూచి, యిది వినగానే ఎవరు చలిస్తారో వానిని గురించి వివరాలు తెలుసుకు రండి.

జూదరి అయిన ఓ ప్రాజేశ్వరా! పతివ్రతా అంకిత మయిన భార్యను నిద్రలో ఉండగా విడిచి, ఆమె చీర చెరగు కట్టుకు వెళ్ళావు. నాటి నుంచీ ఆమె అదే దశలో నిన్నే స్మరిస్తూ కృశిస్తున్నది. కనికరంతో ఆమెకు నీ దర్శనభాగ్యం అనుగ్రహించు'

అని దమయంతి వినిపించిన సందేశంతో వెళ్ళిన వారిలో అందరూ ఏ సమాచారం లేకుండానే వచ్చారు.

వారిలో మదీవుడనే విప్రవరుడు దమయంతి దగ్గరకువచ్చి:

'అమ్మా! దేశ దేశాలు తిరిగి నేను అయోధ్యలో ఋతువర్ణుని ఆస్థానంలో నీ సందేశం వినిపించాను. ఆ సభలో ఎవ్వరూ జవాబివ్వలేదు. కాని, సభదాటి వచ్చాక, దారిలో ఒక పురుషుడు (ఆ మహారాజుగారి అశ్వపాలకుడు, బాహుకుడని ఆయన పేరు) నేను పలికిన మాటలకు జవాబిచ్చాడు' అని చెప్పాడు.

ఒక రథం విదర్భ నగర పరిహద్దులలో ప్రవేశిస్తున్నది. ఆ వేగానికి భూమి కంపిస్తున్నది. రాతికోట గోడలు ఊగిపలాడుతున్నాయి. అంత దూరంమంచి అంతఃపురానికి వినబడింది రథ చక్ర నేమిధ్వని.

దమయంతి గుండె పులకించింది. 'సందేహం లేదు, అది నలుని సారథ్యమే. అంత వేగంగా మరెవరూ రథాన్ని నడవలేరు,' అని నిశ్చయించింది.

ఆ ధ్వనికి విదర్భలోని గుర్రాలూ, ఏనుగులూ గజ గజ లాడి ఆకాశంలోకి తలలెత్తి చూశాయి భయంగా.

రథం కోటలోని మధ్య ప్రాకారానికి రాగానే ఆ వార్తవిని విదర్భ రాజు మర్యాదగా ఎదురువచ్చి ఋతువర్ణునికి స్వాగతం పలికి, అతిథి మర్యాదలు నడిపాడు.

నగరంలో ఎక్కడా స్వయంవర సన్నాహాలు కాని, ఆ ప్రయత్నాలు కాని కనిపించక ఋతువర్ణుడు తెల్లబోయాడు. ఇలా స్వయంవర వార్త తనకు ఎందుకు వంపారో తెలియలేదు.

ఋతువర్ణుడు ఎందుకు వచ్చాడో విదర్భ రాజుకు తెలియలేదు.

'మిత్ర ధర్మంగా వచ్చానన్నా' డాయన.

'సంతోషం' అన్నా డీయన.

దమయంతి తన చెలికత్తెను పిలిచి:

'కేశినీ! ఆ రథం మీద వచ్చిన పొట్టి చేతుల కురూపివున్నాడే ఆయన ఎవరో ఆయన కథ ఏవిటో వివరంగా తెలుసుకురా' అని పంపింది.

ఆమె నెమ్మదిగా రథం దగ్గరకు వెళ్ళి బాహుకుని చేరి కుశల ప్రశ్నలతో సంభాషణ మొదలుపెట్టి, సేకరించిన సమాచారంతో దమయంతి దగ్గరకు వచ్చి:

'అమ్మా! ఆ రథం మీద వచ్చిన కురూపి ఋతుపర్ణులవారి సారథి. మనం పంపిన బ్రాహ్మణుని సందేశం విని ఏ సమాధానం యిచ్చాడో అవే మాటలు చెప్పి వినిపించాడమ్మా' అంది.

దమయంతికి అర్థమయింది ఆ వ్యక్తి నలుడే అని. అయితే ఈ వికార రూపం ఏవిటో అర్థంకాక, మరోసారి దూతికను పంపి, వాని చర్యలన్నీ వసిగట్టి రమ్మంది.

వెళ్ళిన దూతిక తిరిగి వచ్చి:

'అమ్మా! అంతా అద్భుతంగా ఉన్నదమ్మా!

మన కోటమంచి వారికి అన్నీ వండని పదార్థాలు వంపించారు. అక్కడ వంటశాలలో నీళ్ళులేవు, నిప్పులేదు. బాహుకుడు ఒక్కసారి అక్కడున్న ఖాళీ కుండలలోకి చూడగానే అవి నీటితో నిండాయి. రెండు గడ్డి పరకలు తీసి సూర్యుని కెదురుగా ఉంచాడు. అవి మండడం ఆరంభించాయి. క్షణాలో వంట పూర్తి అయింది.

ఆ పరిసరాలలోని మన ఉద్యానకుంజాలలో వికసించిన పువ్వులు తీసి ఆయన నలిపి పారేశాడు. ఆ చేతులలో అంత నలిగినా అవి వాడిపోకుండా అప్పుడే రేకులు విచ్చిన వానన లీనుతున్నాయి.

అలా దూతిక చెపుతూంటే దమయంతి విశ్వాసం మరింత పెరిగి, ఆయన వండిన పదార్థాలు తీసుకు రమ్మని చెప్పింది. తెచ్చిన వంట కాల రుచిని బట్టి అది నలుని చేతి వంటయే అని గ్రహించింది.

తన బిడ్డ లిద్దరినీ యిచ్చి దూతికను నలుని దగ్గరకు వంపింది.

వారిని చూస్తూనే దగ్గరకు తీసుకుని బాహుకుడు గోలు గోలున వినిపించాడు.

తన పిల్లలు కూడా యిలా ముద్దుగా ఉండే వారనీ, వీరిని చూడగానే వారు గుర్తు వచ్చి విచారించా' నని అన్నాడు.

ఈ కబురు విన్న దమయంతికి సందేహం పూర్తిగా తీరింది. తల్లి దగ్గరకు వెళ్ళి :

'అమ్మా ! ఆయనను అంతఃపురానికి రప్పించి అసలు విషయం తెలుసుకోవాలి' అంది.

అవిడ మహారాజుతో సంప్రదించి బాహుకుని రప్పించింది.

దమయంతిని చూస్తూనే బాహుకుడు కంటనీరు పెట్టాడు. దుఃఖం పొంగిపొర్లింది. దమయంతి కూడా అదే దశలో పడింది కొంతసేపు యిద్దరూ దుఃఖించారు.

దమయంతి దుఃఖాన్ని దిగమ్రింగుతూ :

'బాహుకా ! ఘోరారణ్యంలో భార్యను విడిచి వెళ్ళిన పురుషుని ఎక్కడయినా చూశావా ? ఆమె ఏ అపరాధం చేసిందని అలా విడిచి వెళ్ళాడో కనుక్కున్నావా ? దేవతను కూడా తిరస్కరించి అనురాగంతో వరించి, సంతానవతిని అయిన నన్ను అలా ఒంటరిగా వదలి వెళ్ళడం న్యాయమనీ భావించాడా ఆయన ? ధర్మార్థ కామాలు మూడూ కలిసి సాగించి, అనుభవిద్దాం అని అగ్ని సాక్షిగా వివాహం చేసుకున్న నన్ను విడవడం ధర్మమా ?'

అని అడుగుతూంటే బాహుకుని కన్నుల వెంట అశ్రుధారలు కురిశాయి.

'ఓ మహాసాధ్వీ ! యింకా నీ మాటల తూలాంతో నన్ను వేధించకు.

మనకు కలిగిన క్లేశాలన్నీ కలిపురుషుని వలవల్ల వచ్చినవి. ఇప్పటికి వాడు నన్ను విడిచాడు. కనుక యిక్కడకు రాగలిగాను.

అనురాగంతో ఆనందమయ జీవితం గడిపిన నారీమణి వరపురుషుని వివాహ మాడుతుందని ఊహించలేకపోయాము. మీ నాన్నగారు నీ ద్వితీయ స్వయంవరం ప్రకటించడం వల్ల మా మహారాజును తీసుకు వచ్చాను' అని రోదించాడు.

అప్పుడు దమయంతి :

'నన్ను శంకించకండి. మీ కాడ కని పెట్టడానికి నేనే ఆనందీశం పంపాను. నగరంలో స్వయంవర పన్నాహాలు మీకు కనబడ్డాయా? మా నాన్న గారికి కూడా మీ రెందుకు వచ్చారో తెలీదు. మీరు తప్ప ఇంత దూరం రథాన్ని ఒక్కరోజులో నడవగలవారు లేరని ఎరుగుదును. నా ఊహ నిజమయింది' అంది.

బాహుకుడు కర్కోటకుని స్మరించాడు. అంతే! బాహుకుడు నలుడుగా సుందర రూపంతో సాక్షాత్కరించాడు. నలదమయంతులు ఇద్దరూ ఒకరి నొకరు గాఢంగా ఆలింగనం చేసుకున్నారు.

వాడిపోతున్న నారు మడికి తొలకరి చినుకులు పడినట్లు వారి దుఃఖభర హృదయాలు ఆనంద గగనంలో విహరించాయి. మరునాడు తెలతెల వారుతుండగా నలదమయంతులు అభ్యంగన స్నానంచేసి నూతన వస్త్రాలు ధరించి మహారాజును సమీపించి నమస్కరించారు.

ఆయన వరమ సంతోషంతో వారిని ఆశీర్వదించి నగరంలో ఉత్సవాలు జరిపించాడు.

తన సేవకుడుగా ఉన్న బాహుకుడు నలుడని తెలియగానే ఋతుపర్ణుడు వచ్చి క్షమార్పణ కోరాడు. అనంతరం వారివద్ద సెలవు తీసుకుని వెళ్ళాడు.

నలదమయంతులు కొంతకాలం ఇక్కడే సుఖభోగాలు అనుభవించారు

అప్పుడొకనాడు నలుడు:

'నే నిప్పుడు పుష్కరుని ఓడించగల ద్యూత రహస్యాలు నేర్చుకున్నాను. వెళ్ళి వాడితో ఆడి, ఓడించి మన రాజ్యం పంపాదించి వస్తాము' అని వెళ్ళి పుష్కరుని జూదానికి పిలిచాడు. పుష్కరుడు వరమ పంతోషంతో జూదానికి దిగి సర్వమూ ఓడిపోయి నలుని పాదాలమీద పడ్డాడు.

నలుడు వానిని క్షమించి:

'నీ రాజ్యానికి మువ్వురో' అన్నాడు.

అనంతరం దమయంతినీ, బిడ్డలనూ చప్పించి ధర్మమార్గాన సత్య పాలనం సాగించి సర్వ ప్రజారంజకుడనే పేరు పంపాదించాడు.

అని మార్కండేయుడు కథ ముగిస్తూ :

ధర్మనందనా ! విన్నావుకదా !

ఆయన ఎన్ని క్లేశాలు పడినా ధర్మమార్గం విడవక సత్యం తప్పక పడిచి నందువల్ల సుఖంగా జీవించి, కీర్తి సంపాదించాడు అన్నాడు.

గురుసేవ పత్నలితం ఇమ్ముంది.

(ఇది ఆదివర్వంలోకథ. గురుసేవ ఎంత అవసరమో, దాని ఫలితం ఎంతటిదో గ్రహించాలి.)

ఆ రోజుంలో ఒకానొక గురుకులంలో పైలుడు అనే పేరుగల ఉపాధ్యాయుడుండేవాడు. ఆయన దగ్గర ఎందరో విద్యాభ్యాసంచేసేవారు.

ఆ రోజులలో గురుకులాలంటే చదువుకోవడానికి వచ్చే విద్యార్థులు ఆ ఆశ్రమంలోనే ఉండాలి. వారికి అన్న వస్త్రాలిచ్చి చదువు చెప్పించే భారం రాజు మీద ఉండేది. నిరంతరం గురు సన్నిధానంలో ఆయన సేవచేస్తూ వినయ విధేయతలతో విద్యనేర్చుకునేవారు. గురువుగారు కూడా వారిని తన బిడ్డలుగా చూసుకుని ఎవరికి ఏ విద్యయందు అభిరుచి ఉన్నదో గ్రహించి ఆ విద్యనే నేర్పేవాడు. తనకు కావలసిన విద్యనేర్పగల గురువును అన్వేషిస్తూ విద్యార్థి తిరిగేవాడు. అవి ఆనాటి గురుకులాలు.

అటువంటి గురుకులంలో పైలునివద్ద ఉదంకుడనే శిష్యుడుండేవాడు. ఈ ఉదంకుడు విద్యపూర్తిచేసుకుని సంప్రదాయం ప్రకారం గురువుగారి దగ్గర సెలవుతీసుకునే ముందు, చేతులు కట్టుకు నిలబడి, తలవంచి:

'ఆచార్యా! గురుదక్షిణ ఏమివ్వాలో ఆజ్ఞాపించండి', అన్నాడు

అప్పుడు పైలుడు చిరునవ్వుసవ్వి, ఆశీర్వదించి:

'నాయనా! నీ వంటి శిష్యుడు దొరకడం మా అదృష్టం. గురుదక్షిణ ఏమీ అవసరం లేదు,' అన్నాడు.

ఉదంకుడు అలాగే నిలబడి:

'ఆచార్యా! గురుదక్షిణ ఇవ్వకుండా వెళ్ళడం న్యాయంకాదు. కనుక మీరు ఆజ్ఞాపించండి', అన్నాడు.

వాని పట్టుదల, ధర్మనిరతిచూసి సంతోషంతో:

'నాయనా! ఇంతకాలంగా నువ్వు చేసిన సేవకు మించిన గురు దక్షిణ లేదు. అయినా నువ్వు తప్పదంటున్నావు కనుక ఆశ్రమంలోకి వెళ్ళి అమ్మగారు ఏం కోరుకుంటారో అడుగు', అన్నాడు పైలుడు.

ఉదంకుడు లోపలకు వెళ్ళి గురువుగారిభార్యకు నమస్కరించి విషయం చెప్పాడు.

అప్పుడావిడ:

'నాయనా! మీ గురువుగారి దగ్గర పౌష్యుడనే రాజు విద్యనేర్చుకున్నాడు. ఆ రాజుభార్య ధరించే కుండలాలు నాకు తెచ్చిపెట్టు', అంది.

ఉదంకుడు పరమానందంతో బయలుదేరబోతుండగా ఆవిడ పిలిచి:

'నాయనా! ఇంక నాలుగు రోజులలో నేను ఒక వ్రతం చెయ్యబోతున్నాను. అప్పటికి అవి తీసుకురావాలి', అంది.

'చిత్తం, తల్లీ' అని ఉదంకుడు బయలుదేరాడు.

కొంత దూరం వెళ్ళేసరికి ఎదురుగా ఒక మహోవృషభంమీద ఒకానొక పురుషుడు అడ్డుగా వచ్చి:

'ఈ గోమయం భక్షించివెళ్ళు. అనుమానించకు. దీన్ని మీ గురువుగారు కూడా భక్షించారు', అనగానే ఉదంకుడు మాట్లాడకుండా అది తిని, త్వరగా రాజుగారింటికి వెళ్ళాడు.

మహారాజు చిరునవ్వుతో ఆహ్వానించి, అతని సమాచారం అడిగి: 'మీ రాకవల్ల మా జన్మ ధన్యమయింది. ఊరకరారు మహాత్ములు! ఏ పనిమీద వచ్చారో చెప్పండి', అనగా గురువత్నికోరిక వివరించాడు.

మహారాజు వినయంగా:

'ఓ విద్వాంసుడా! మీరు ఏదికోరినా ఇవ్వవలసిందే. ఇప్పుడు మీరు స్వయంగా అంతఃపురానికి వెళ్ళి మహారాణిని అడగండి. ఆవిడ సంతోషంగా ఇస్తుంది', అన్నాడు.

ఉదంకుడు క్షణాలలో అంతిపురికిపోయి తిరిగివచ్చి:

'రాజా! మీరు విద్వాంసులతో పరిహాసాలాడుతూ రమకో లేదు. మహారాజి అంతఃపురంలో లేదు', అన్నాడు.

రాజు: ఓ మహాత్మా! క్షమించాలి. అవిశ్రాంతంగా నా భార్య కనబడదు. మీ వంటివారు అతిథిగా ఉన్నారని అనలేను.

ఉదంకుడు: గుర్తుకు వచ్చింది మహారాజా! నేను వచ్చేదారిలో ఆ పొరపాటు జరిగింది. వ్రయాడపు తొందరలో నేను కాళ్ళూ, చేతులూ, ముఖం కడగకుండా ఆచమించాను. ఇలాచెప్పి అప్పటి కప్పుడు అన్నీ ముగించి అంతఃపురానికి వెళ్ళి ఎదురుగా వినయంతో నిలిచిన రాణికి తన రాకకు కారణం చెప్పాడు.

రాణీ! విద్వాంసుల కోరిక తీర్చడం మా విధి. ఇదిగో రత్న కుండలాలు తీసుకోండి. ఒకమాట. ఈ కుండలాలు దొంగిలించాలని చిర కాలంగా తక్షకుడు పేచి ఉన్నాడు. అది కనిపెట్టుకుంటూ వెళ్ళండి.

ఉదంకుడు అవి తీసుకుని చక చక వస్తున్నాడు. కొంత దూరం వచ్చేసరికి దారిపెంట ముసలి బిచ్చగాడు వానిని వెన్నంటి వస్తున్నాడు.

ఉదంకుడు సాయంకాలానికి ఒక చెరువు దగ్గరటచేరి, కుండలాలు ఒడ్డునపెట్టి సంధ్యావందనం ఆరంభించగా ఆ దొంగ వాటిని అపహరించి పారిపోయాడు.

ఉదంకుడు తిరిగి చూసేసరికి ఆ దొంగవాడు పాములామారి ఒక బిలంలో దూరాడు. దాన్ని తవ్వడానికి ఉదంకుడు శ్రమపడుతూంటే దేవేంద్రుడు వజ్రాయుధంతో ఆ బిలాన్ని విశాలం చేశాడు.

దానిగుండా పోయి పోయి ఉదంకుడు నాగలోకానికిపోయి అనేక విధాల ప్రార్థనలు చేసినా తక్షకుడు కనిపించలేదు.

కనిపించకపోగా ఎదురుగా ఇద్దరు స్త్రీలు కూర్చుని తెలుపు నలుపు దారాలతో వస్త్రం నేస్తున్నారు.

నేత చక్రాన్ని ఆరుగురు తిప్పుతున్నారు. దానికి వన్నెండు ఆకులు ఉన్నాయి. ఎదురుగా అశ్వంమీద ఒక పురుషుడు కనిపించాడు. అందరినీ స్తుతించగా ఆ పురుషుడు ప్రసన్న వదనంతో - 'వరం కోరుకో' అన్నాడు.

ఉదంకుడు: నాగలోకమంతా నా వశంలో ఉండాలి.

'అయితే ఈ గుర్రం చెవిలో గట్టిగా ఊదు' అన్నాడా పురుషుడు.

ఉదంకుడు ఉదగా నాగలోకంనిండా అగ్ని జ్వాలలు వ్యాపించాయి. ఆ మంటలకు తాళలేక తక్షకుడువచ్చి కుండలాలు సమర్పించి పాదాలమీద పడ్డాడు.

అప్పటికే కాలాతీతం కావస్తున్నది. 'గురుపత్నీ వ్రత సమయానికి ఎలాచేరడం?' అని విచారిస్తుండగా ఆ పురుషుడు తన గుర్రంయిచ్చి అదృశ్యం అయ్యాడు.

మరుక్షణంలో ఉదంకుడు గురువుగారి ఆశ్రమం దగ్గర దిగాడు. గుర్రం మాయమయ్యింది.

అప్పటికి గురువుగారిభార్య అభ్యంగస్నానంచేసి వ్రతానికి సన్నద్ధురాలవు తున్నది.

ఉదంకుడు ఆవిడ పాదాలకు నమస్కరించి, కుండలాలు అర్పించి, ఆశీర్వాదం పొంది, గురువుగారి దగ్గరకు వచ్చాడు.

ఇంత ఆలస్యం ఎందుకయింది? అని గురువుగారు అడుగగా జరిగిన విషయాలన్నీ వివరించి వాటి అంతరార్థం బోధించమని కోరాడు.

'నాయనా! నీకు ఎదురువడిన పురుషుడు దేవేంద్రుడు. ఆ వృషభం ఆయన ఐరావతం. ఆ గోమయం అమృతం. అది భక్షించక పోతే నువ్వు నాగలోకంలో జీవించవు.

నాగలోకంలో స్త్రీలను చూశావే, వారు ధాత-విధాతలు.

నలుపు తెలుపు దారాలు రాత్రింబవళ్ళు. చక్రాన్నితిప్పే ఆరుగురూ ఋతువులు. పన్నెండాకులూ మాసాలు. ఆ చక్రం సంవత్సర రూపమయిన కాలచక్రం.

అక్కడ కనిపించిన పురుషుడు దేవేంద్రుడు. ఆ గుర్రం అగ్నిహోత్రుడు.

ఇదంతా ఎందుకు జరిగిందంటే ఇంద్రుడు నాకు ప్రాణమిత్రుడు. నువ్వు నా శిష్యుడవు కనక నీకు అపాయం జరగకుండా కాపాడాడు. నీ వలె వినయ విధేయతలతో, గురుశుశ్రూషచేసి విద్యనేర్చుకునే వారిని ఎప్పుడూ దేవతలు కాపాడుతారు. ఇకనువ్వు మీ ఇంటికి వెళ్ళు. నీకు సర్వశుభాలూ కలుగుగాక', అని గురువుగారు ఆశీర్వదించాడు.

కులంకాదు గుణం ప్రధానం

(ఇది అరణ్యపర్వంలో మార్కండేయ మహాముని చెప్పిన కథ. దీన్నిబట్టి కుల వర్ణ విశేషాలు ఈనాటి నాగరక సమాజంలో బలిసినంతగా ప్రాచీన కాలంలో ఉండేవి కావనీ, మంచి విషయం ఎవరి దగ్గర ఉన్నా గ్రహించవలసినదేనని తెలుసు కోవాలి.)

కులం కారణంగా ఉన్నత స్థానాలు, మర్యాదలు యివ్వడం ఈ నాడు పెరిగినంతగా భారతకాలం నాడు లేనేలేదు. గుణం ప్రధానంగా మనిషిని మర్యాద చేయడం అందరూ ఎఱిగిందే. అటుపంటి అంశం యిది.

ఒకానొక గ్రామానికి సమీపంలో ఒక వనం. ఆ వనంలో ప్రశాంత ప్రదేశం. అక్కడొక చిన్ననది. ఆ నది ఒడ్డునే చక్కని నిడనిచ్చే పెద్ద చెట్టు. ఆ చెట్టు క్రింద కూర్చుని ఒక విప్రుడు తపస్సు చేసుకుంటూ, మధ్యాహ్నం కాగానే గ్రామంలోకి వెళ్ళి భిక్షాటనం చేసి జీవితం గడుపు తున్నాడు.

అలా తపస్సు చేసుకునే రోజులలో ...

ఒకనాడు —

ఆయన భిక్షాటనకు లేచే సమయంలో చెట్టుమీది కొంగ రెట్టవేసింది. అది ఆయన మీద పడింది.

అంతతో ఆయనకు చాలా కోపం వచ్చింది. అంతే: కన్నులు ఎర్రజేసి పైకి చూశాడు.

చూసిన మరుక్షణంలో ఆ కొంగ మాడి పడిపోయింది.

ఆయన యథాప్రకారం గ్రామంలో భిక్షకువెళ్ళి, ఒక యింటి గుమ్మంలో నిలబడి: 'భవతి! భిక్షాం దేహి', అన్నాడు.

ఈ మాట చెవిని పడగానే యింట్లోని గృహలక్ష్మి ఆయనకు భిక్ష వేయడానికి వంటయింటి వయిపు పడిచింది.

అదే సమయానికి ఆమె భర్త దూర ప్రయాణం చేసి యింటికి వచ్చాడు.

భర్తను చూడగానే ఆమె చల్లని నీటితో ఆయన పాదాలు కడిగి, విసన కర్రతో కొంతసేపు విసిరి, భోజనం చెయించి, వరుండాక, భిక్ష తీసుకుని వీధిలోకి వచ్చింది.

అక్కడ నిలబడ్డ ముని కోపంగా చూశాడు. అప్పుడామె:

'స్వామి! మీ కోపానికి మాడిపోయే కొంగనుకాను. భర్తను సేవించిన అనంతరమే మరెవరి విషయమయినా చూసుకుంటాను. పతి సేవను మించిన వరమార్థం వేరే లేదు, నాకు'

అని నిలబడింది.

అప్పుడా ముని తెల్లబోయి:

'అమ్మా! ఎక్కడో, అడవిలో జరిగిన నా కథ నీకు ఎలా తెలిసింది? నాకు జ్ఞానబోధ చెయ్యి తల్లీ', అని ప్రార్థించాడు.

గృహిణి: 'మునీశ్వరా! ఇక్కడకు కొద్ది దూరంలో మిథిలానగరం ఉంది. అక్కడ ఒక బోయవాడు మాంస విక్రయం చేసి జీవితం గడుపుతున్నాడు. వానిపేరు ధర్మవ్యాధుడు. ఆయన మీకు సర్వవిషయాలూ బోధిస్తాడు, వెళ్ళండి', అంది. ఆయన బయలుదేరి నడిచి నడిచి మిథిలా నగరం చేరాడు.

నగరంలో అడుగు పెడుతూనే ధర్మవ్యాధుని నివాసం గురించి అడిగి, తెలుసుకుని ఆ ప్రాంతానికి చేరాడు.

అక్కడ రకరకాల జంతువుల మాంసాలు చూసి దూరంగా నిలబడ్డాడు.

వచ్చిన మునిని అంత దూరంలో చూసి ధర్మవ్యాధుడు ఎదురుగా వెళ్ళి నమస్కారం చేసి:

'ఆర్యా!' ప్రణామాలు. మిమ్ము నా దగ్గరకు వంపిన పతివ్రతా శిరోమణి క్షేమంగా ఉన్నదా! అని అడిగాడు.

వచ్చిన మునికి మతిపోతోంది.

'అక్కడ ఆ యిల్లాలు కొంగ విషయం చెప్పింది. ఈ ధర్మ వ్యాధుడు ఆ పతివ్రత క్షేమం అడిగాడు. ఇంతకాలంగా తపస్సు చేసినా ఏ శక్తి సాధించ లేకపోయాము.

ఆవిడ పతివ్రత కనుక ఆ వ్రత దీక్షతో దూరదృష్టి వచ్చి ఉండవచ్చు.

జంతువుల మాంసం అమ్ముకునే ఈ కసాయి వానికి ఇంత శక్తి ఎలా వచ్చింది' అని ఆలోచనలో పడ్డాడు.

అది గ్రహించి ధర్మవ్యాధుడు :

'స్వామీ! ఈ మాంసపు వాసన మీరు భరించలేరు. రండి మా యింటికి వెడదాం. నాకు యింతటి శక్తి ఎలా వచ్చిందని ఆలోచిస్తున్నారు కదూ! ప్రత్యక్షంగా మీకు చూపిస్తాను'

అని వినయంగా యింటికి తీసుకువెళ్ళాడు. వెడుతూనే వాకిట్లో మంచంమీద పడుకున్న, మునలి తండ్రి పాదాలకు నమస్కరించి, ఆయన యోగ క్షేమాలు విచారించి, లోపల గడపలో ఉన్న తల్లికి నమస్కరించి, ఆవిడకు సేవచేసి :

'స్వామీ! ఇదే నేను చేసేది. మనం ఎన్ని వ్రతాలు చేసినా, పూజలు జరిపినా, తల్లి దండ్రులను సేవించుకోకపోతే ప్రయోజనం లేదు.

తొమ్మిది మాసాలు గర్భంలో మనలను భరించి, ప్రసవవేదనపడి, మనకు జన్మనిచ్చి, నాలుగైదు సంవత్సరాల వయసు వచ్చే వరకూ మన ఆరోగ్యం కోసం ఆ తల్లి ఎన్నో అవస్థలు పడుతుంది.

అటువంటి తల్లి ఋణం ఎన్ని సేవలు చేసినా తీరుతుందా?

అలానే మన భవిష్యత్తుకు పునాదులు వేసి, మనకోసం ఎన్నో బాధలు పడే తండ్రి ఋణం కూడా తీరదు.

అయినా వారిని సేవించుకోవడం వల్ల కొంత ఋణ భారం తగ్గుతుంది.

విని సేవించు కోవడం కంటె నేను చేసే సాధన ఏమీలేదు. దాని వల్ల నే నేమి సుఖంగా ప్రశాంతంగా బ్రతుకుతున్నాను. తల్లి దండ్రులను సేవించుకుంటూ అలుబిడ్డలను రక్షించుకుంటూ జీవితం వడుపుతున్నాను. అంతే! మరేంలేదు. మీకు మరో సందేహం కలిగి ఉంటుంది. మాంసం అమ్ముకుని బ్రతుకుతున్నామ కదా! అది జీవహింసకాదా, దానిపల్ల పాపంకదా అని. ఇక్కడ తమ కొక వరము రహస్యం చెప్పాలి.

ఆదీ ధర్మ సూక్ష్మం అంటే-

ఈ భూగోళంలో ప్రాణికోటి అంతా ఒక దానిమీద ఆధారపడి మరొకటి జీవిస్తున్నది. రెక్కలు విప్పారు ఎగిరే పక్షులూ, నాలుగు కాళ్ళ జంతువులూ యివే ప్రాణులని మీరు అనుకుంటున్నారు. మీరు తినే ధాన్యం, కాయగూరలు, పళ్ళు అన్నింటిలోనూ జీవం ఉన్నది. అయితే అవి పక్షులవలె ఎగరడం లేదు కనక జీవం లేదనుకోవడం న్యాయమా!

జీవి బ్రతికి, పెరగడానికి మరోజీవం బలికాక తప్పదు.

అలాకాదు, యిదే జీవహింస అంటారా!

నేను మానినంతలో నా దుకాణానికి వచ్చేవారందరూ మాంసాహారం వదులుకొంటారా! అందుచేత మీరు ఈ అనుమానం వదిలేయండి. ప్రాణాలు నిలుపు కోవడానికి ఆవశ్యకమయిన ఆహారంకోసం జరిపేది హింసకాదు.

మరొకమాట: ఈ జంతువులను ఎవరో సంహరించి తెస్తారు. నా వృత్తి ధర్మానుసారం దీనిని విక్రయం చేసి బ్రతుకుతాను.

వ్యాపారంలో దొంగ తూకాలూ, అధిక లాభాలూ నేనెరుగను.

నా ధర్మాన్ని నేను విడిచి వర ధర్మాన్ని స్వీకరించను. ఆకలి గొన్న వారికి పిడికెడు అన్నం పెడతాను. నా మీద ఆధారపడి జీవించే వారందరి యోగ క్షేమాలు తెలుసుకుంటాను. ఇరుగు, పొరుగులవారి కష్ట సుఖాలలో భాగం వంచు కుంటాము.

అన్నిటినీ మించిన విషయం -

ఈ మనస్సు ఉన్నదే యిది స్థిరంగా నిలబడదు. ముందు దీన్ని లొంగదియ్యాలి. రాగద్వేషాలకు అతీతంగా ఉండాలి. నిర్మల బుద్ధితో నిరంతరం పరమేశ్వరారాధనం చెయ్యాలి.

నేను చేసేది యింతే! ఈ మాత్రం చెయ్యగలిగితే మనకు ఏ బాధలూ ఉండవు. ఈ జీవితం ఎంతవరకూ పరోపకారానికి ఉపయోగపడితే అంత ధన్యం!' అని బోధించాడు.

గొడ్డు మాంసం అమ్ముకుని జీవించే బోయవాడు వేసిన ప్రబోధంతో మనస్సు నిర్మలమై ప్రశాంతంగా వాని వద్ద సెలవు తీసుకుని తపస్సు కేసుకునేందుకు వెళ్ళాడాయన.

సుందోపసుందులు

(ఇద్దరు తమలో తాము పోట్లాడుకొని ఇద్దరూ నాశనమవడాన్ని సుందోప సుందన్యాయ మంటారు.)

ఈ నాటికీ మారుమూల పల్లెలలోనే కాక, మహానగరాలలో కూడా భారత సంస్కారం కలవారు ఈ సామెత వాడుతుంటారు. సుందోప సుందుల వలె కొట్టుకుంటున్నారు అని. ఆ కథ భారతం ఆదిపర్వంలో నారదుడు వినిపిస్తున్నాడు.

ధర్మరాజా!

హిరణ్యాక్ష, హిరణ్యకశిపుల కథ ఎరుగుదువు కదా! వారి వంశములో కుంభుడనే పేరు గల రాక్షసుడుండేవాడు. వీడు మహాబలశాలి. ఈ బలశాలికి ఇద్దరు కుమారులు.

వారు మహా భయంకర దేహులు. పెద్దవాడు సుందుడు. వాడి తమ్ముడు ఉపసుందుడు. ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. ఏ విషయంలోనూ వారికి అభిప్రాయ భేదం లేదు.

నిరంతరం ఒకరినొకరు విడువకుండా కలిసి తిరిగే వారు.

అలా ఉండగా వారికి తమ పూర్వీకుల వలె త్రిలోకాలనూ జయించాలనే కోరిక కలిగింది. కలగగానే వింధ్యపర్వతం చేరి ఆ గిరి శిఖరం మీద పద్మాసనం వేసి తపస్సు ఆరంభించారు. అన్నపానాలు విడిచేశారు.

వాయువునే ఆహారంగా గ్రహిస్తూ, ఒంటికాలి బొటనవ్రేలుమీద నిలబడి తీవ్రదీక్షతో సాధన చేస్తున్నారు. ఆ తపస్సు వేడికి మంటలు రేచేవి. ఎలా అయినా ఆ సోదరుల తపస్సుకు భంగం కలిగించాలని దేవతలు ఎన్నో ప్రయత్నాలు చేశారు. వారు చలించలేదు. ధ్యానసమాధిలోనే ఉన్నారు.

బ్రహ్మ ప్రత్యక్షమై వరం కోరుకోమన్నాడు.

ప్రపంచంలో అస్త్ర శస్త్ర విద్య అంతా తమకు రావాలనీ, ఇంద్ర జాల మహేంద్రజాల విద్యలు తమ అధీనంలో ఉండాలనీ, తమకుతమకు

వైరం వచ్చి ఒకరినొకరు చంపుకుంటే తప్ప మరెవరివల్ల చావు రాకూడదనీ కోరుకున్నారు.

అనుగ్రహించి బ్రహ్మ అదృశ్యమయ్యాడు.

వారు తమ నగరం చేరి సేనలతో విజయయాత్రకు బయలుదేరారు.

ముందుగా అమరావతిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం భూలోకం, నాగలోకం, యక్షరాక్షస లోకాలన్నీ వశపరుచుకున్నారు.

పెద్దపులి రూపాలతో, సింహాకారాలతో గుహలలో దూరి అక్కడ తపస్సు చేసుకునే మునులను హింసించే వారు.

ఆశ్రమాలలో ప్రవేశించి యజ్ఞసామగ్రిని విరిచి, విసిరేసే వారు.

అలా ప్రపంచం అంతటా తిరుగుతూ సాధు, సజ్జన హింసతో, పర స్త్రీ బలాత్కారాలతో జీవితం నడుపుతున్నారు.

ప్రపంచంలో ఏ ప్రాణికీ శాంతి లేదు. అంతటా దీనారావాలు, హాహాకారాలు. ఏ పూట ఎవరికి కీడు కూడుతుందో తెలీదు. ఏ రాత్రి ఏ నగరం శ్మశానం అవుతుందో తెలీదు.

అలా భయానకంగా ఉన్న సమయంలో దేవతలూ, మునులూ కలిసి బ్రహ్మను ప్రార్థించగా ఆయన విశ్వకర్మను పిలిచి:

మహాశిల్పీ! ప్రపంచంలో ఎంతటి వారి మనసైనా పరీ కమనీయంతో ఆకర్షించి పాదాక్రాంతం చేసుకోగల సుందరీమణిని సృష్టించు అన్నాడు.

ఆలోచించాడు విశ్వకర్మ.

ఇంతకుముందు నిర్మించిన సుందరరూపాలన్నింటినించి అందాన్ని మువ్వగింజంత (తిలాంశ) తీసి ఒక అందగత్తెను రూపొందించాడు.

కాలిగోరు నుంచి కనురెప్పల వరకూ అంతా లావణ్యం కాలువారుతున్నది.

తిలాంశంగా తీయడం వల్ల ఆమెకు తిలోత్తమ అని పేరు పెట్టారు.

ఆమె బయలుదేరింది.

దేవతా నాయకు లందరికీ కన్ను చెప్పింది. దేవేంద్రుడు వెయ్యి కళ్ళు విప్పి చూశాడు. అంతటి అందగత్తె అంచనడకలతో, కాలి అందెల రవళి ఎందరినో మోహింపచేస్తూ సాగిసాగి సుందోపసుందులున్న వనానికి వచ్చి విలాసంగా విహరిస్తున్నది.

అది వింధ్యగిరి శిఖరం.

అక్కడ విశాలమయిన సౌంపృక్షం.

ఆ చెట్టు నీడలో రకరకాల పానపాత్రలు.

కనులు మిరుమిట్లుగొలిపే కామినీ జనం.

హంపతూలికాతల్పాలు.

వింజామరలతో సుందరీమణులు.

కమ్మని కంఠాలతో పాటలు.

ఆ పాటలకు అనుగుణంగా అందెలరవళులతో, గాజుల గలగలలతో, చూపుల మిలమిలలతో సుందరాంగుల నాట్యాలతో ఆ సోదరు లిద్దరూ వరమ సంతోషంగా ఉన్నారు.

అటువంటివారి కంటికి అల్లంత దూరంలో వయ్యారంగా వయిట కారుస్తూ కనులు త్రిప్పుతూ, తన అందాన్ని ఒలకబోస్తూ నిలిచింది తిలోత్తమ.

అంత మైకంలో ఉన్న అన్నదమ్ము లిద్దరూ ఆ సుందరిని చూస్తూనే కోరమీసం ఎగదువ్వుతూ, పానపాత్రలు కారవిడిచి, ఆశ నిండిన కనులతో, రావణీవితో, ఆమె వయిపే అడుగులు వేశారు.

ఇద్దరూ దగ్గరగా చేరారు.

ఆమె భయాన్ని, సిగ్గునీ, అభినయిస్తూ, కారుతున్న పైట సరిచేస్తున్నట్లు నటించి, వెనుదిరిగి ఓరచూపుతో యిద్దరినీ రెచ్చగొట్టింది.

ఒకడు కుడిచెయ్యి అందుకుంటూండగా రెండవవాడు ఎడమచెయ్యి పట్టుకున్నాడు.

బలమదం, ధనమదం, రాజ్యమదం, వరమదం ఇన్నిటికీ మద్యపానమదంలోవున్న వారిని చూసి తిలోత్తమ ఒక కంటితో నుందుని రెండవ కంటితో ఉపసుందుని చెప్పగొట్టింది.

"తమ్ముడూ! అన్నగారి భార్య తల్లితో సమానం. నువ్వు దీన్ని కాకకూడదు" అన్నాడు నుందుడు.

"తమ్ముని భార్య కోడలితో సమానం. నువ్వు దూరంగా వెళ్ళు" అన్నాడు ఉపసుందుడు.

మీరిద్దరూ తేల్చుకోండి, అని దూరంగా నిలబడి యిద్దరి వయిపూ కోరచూపులే విసిరింది తిలోత్తమ.

కామమదంతో రెచ్చిపోయిన ఉభయులూ ఒళ్ళు తెలియకుండా ఒకరినొకరు పీడిగుద్దుంతో, మోకాటిపోటులతో కొంతసేపు యుద్ధం సాగించారు.

అంతలో గదాదండాలు అందుకున్నారు.

ఆ గదా ఘాతాంతో వారి శరీరాలు చీలి రక్తధారలు పెల ఏరుల్లా ప్రవహించాయి.

అంతే పర్వత ప్రాయమయిన అన్నదమ్ములిద్దరూ నదీ ప్రవాహంలో బండరాళ్ళవలె నేలకూలారు, అని నారదుడు కథ ముగించి,

నాయనా! కామపిశాచి ఎంత చెడ్డదో చూశావా, అన్నాడు.

విద్య వివేక హేతువు :

(ఈ కథ అరణ్య పర్వంలో ఉంది)

విదేహ దేశాన్ని పాలించే జనక మహారాజు ఆస్థానంలో వంది అనే మహా విద్వాంసుడు ఉండేవాడు.

ఎంతటి మహా విద్వాంసుడైనా వందితో వాదించి గెలవలేక పోతున్నాడు. అందరినీ ఓడించిన అహంకారంతో ఉన్న వంది :

'నాతో వాదించి ఓడినవారిని నదీ 'ప్రవాహంలో ముంచేస్తాను', అని ప్రకటించాడు.

అలా ఎందరినో నదిలో తోయించి సగర్వంగా ఉన్నాడు వంది.

ఆ రోజులలో –

ఉద్దాలకుని శిష్యుడైన కహోడుడు విదేహ చేరి వంది చేతులలో ఓడిపోయి ప్రాణాలు విడిచాడు.

అప్పటికి గర్భవతిగా ఉంది కహోడుని భార్య సుజాత. భర్త మరణవార్త విని ఎంతో దుఃఖించింది. గర్భంలో ఉన్న శిశువు మీద మమకారాన్ని చంపుకో లేక విచారాన్ని విడనాడి జీవితం గడుపుతూ కొంత కాలానికి కుమారుని కన్నది.

ఆ బాలుడు తండ్రి శాపంవల్ల ఎనిమిది వంకరలతో పుట్టాడు. అందువల్ల అంతరూ వానిని 'అష్టావక్రుడు' అని పిలిచేవారు.

పన్నెండు సంవత్సరాలు గడిచాయి. అప్పటికి అష్టావక్రునికి తన తండ్రి మరణ కారణం తెలిసి, వందితో వాదనకు బయలుదేరి విదేహ రాజ్యానికి వచ్చాడు.

'నిండా పన్నెండేళ్ళు రాని బాలుడు వందివంటి మహా విద్వాంసునితో వాదించడమా!' అని ద్వారపాలకుడు నిరోధించాడు.

'ద్వారపాలకా! విద్యకు వయస్సుతో నిమిత్తం లేదు. జుట్టు నెరసి వయస్సు ముదిరినవాడు మహా విద్వాంసుడని అనుకోకు', అని వాదిస్తుండగా అటు వచ్చిన జనక మహారాజు :

'ఆర్యా! మా ఆస్థాన విద్వాంసుడు వంది ప్రచండ సూర్య వముడు. ఆయన ముందు మిగిలిన విద్వాంసులందరూ చిన్న చిన్న నక్షత్రాలవలె వెల వెల బోతుందారు' అనగా అష్టావక్రుడు:

'మహారాజా! నా వంటి వాడెవరూ మీ సభా భవనానికి వచ్చి ఉండరు, అన్నాడు.

'అయితే మువ్వది అవయవాలతో, పన్నెండు అంశలతో ఇరువది నాలుగు పర్వాలతో మూడు వందల అరువది రేకులతో ఉండే దానిని ఎరిగిన జ్ఞానివా నువ్వు?' అని జనకుడు ప్రశ్నించాడు.

'మహారాజా! మువ్వది దినాలు అవయవాలు, అమావాస్యలు పన్నెండు, పూర్ణిములు పన్నెండు, ఈ ఇరువది నాలుగు పర్వాలు, పన్నెండు నెలలు అంశలు, మూడు వందల అరువది రోజులు రేకులు, అటువంటి సంవత్సర రూపమయిన కాలచక్రం మీకు సమస్త కళ్యాణాలు కలిగించుగాక', అన్నాడు.

జనకుడు: ఆడు గుర్రాలబంటవలె కనిపిస్తూ, హఠాత్తుగా దీగలా మీద పడే ఆ రెండిటినీ ధరించే దెవరు?

అష్టా: మహారాజా! అవి మీ శత్రువుల గృహాల మీద పడకూడదని కోరుతున్నాము. ప్రాణ వాయువుతో ఉండే ఆ రెండు తత్త్వాలవల్ల విద్యుత్తు పుడుతుంది. వీటిని మేఘం ధరిస్తుంది.

జన : కన్ను మూయకుండా నిద్రించేది ఏది?

అష్టా: నిరంతరం నీటిలో ఉండే చేప.

జన : జన్మించినా చైతన్యం లేనిది ఏది?

అష్టా: పర్వతం పెట్టే గ్రుడ్డు.

జన : హృదయం లేనిదేది?

అష్టా: బండరాయి.

జన : ఓ వేదవేత్తా! ఇప్పుడు మీరు మా మండపానికి వచ్చి వాదన సాగించవచ్చు అని సాదరంగా తీసుకు వెళ్ళాడు.

ధూళాడు మహావిద్వాంసుడు వంది. అష్టావక్రుడు ఆయనను పరిపించాడు.

వంది: బాలా! నిద్రలోయే సింహాన్ని లేపకు. కాలకూట విషభరిత మయిన పాము వడగ మీద కాలు పెట్టకు.

అష్టా: మహారాజా! పర్వతాలన్నీ మైవం కంటె చిన్నవి. లేగదూడలు ఆంబోతుకంటే చిన్నవి. రాజులందరూ జనకునికంటె అల్పులు. దేవతలలో యింద్రుని వలె, నరులలో ఉత్తముడుగా ఉన్న మహారాజువు నువ్వు. మీ విద్వాంసుడైన వందిని వాదానికి రమ్మనండి. ప్రారంభిస్తున్నాను నా వాదం.

అగ్ని ఒకటే అయినా అనేక రూపాలలో ప్రకాశం ఇస్తుంది. సూర్యుడొక్కడే సర్వలోకాలకు వెలుగు. దేవేంద్రుడొక్కడే ఏకైక వీరుడు. పితృ దేవతాపతి, యముడొక్కడే, అని ప్రారంభించాడు, వంది.

అష్టా: వందీ! ఇంద్రుడు-అగ్ని నిరంతర స్నేహబంధంతో ఉండే దేవతలు. అలానే పర్వత నారదులు. అశ్వనీ దేవత లిద్దరు. రథానికి చక్రాలు రెండు. సతీపతులు ఇద్దరు.

వంది: ప్రాణికోటి అంతా దేవమానవ తిర్యగ్రూపాలు మూడు ధరిస్తుంది. ఋగ్యజుస్సామాలు మూడే వేదాలు. ప్రాతర్మాధ్యాహ్నిక సాయం సవనాలు మూడు. స్వర్గ మర్త్య పరకాలు మూడే లోకాలు. అగ్ని, సూర్య చంద్రులు ముగ్గురే జ్యోతిస్స్వరూపులు.

అష్టా: బ్రహ్మచర్య, గార్హస్థ్య, వానప్రస్థ, సన్న్యాసాశ్రమాలు నాలుగు. బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్ర జాతులు నాలుగు. దిక్కులూ నాలుగే. హ్రస్వ, దీర్ఘ, ప్లుత, హల్లు భేదాంతో శబ్దం నాలుగు రకాలు. వరా, పశ్యంతి, మధ్యమ, వైఖరీ అని వాక్కు నాలుగు రగాలు.

వంది: గార్హపత్య, దక్షిణాగ్ని, ఆహవనీయ, సభ్య అవభృథం అనే అవస్థా భేదంతో యజ్ఞాగ్ని అయిదు విధాలు. పంక్తి ఛందస్సుకి

పాదాలు అయిదు. దీవ, పితృ, ఋషి, మనుష్య, భూత, యజ్ఞాలు అయిదు. కన్ను, ముక్కు, చెవి, నాలుక, చర్మం అని జ్ఞానేంద్రియాలు అయిదు. విపాశ, ఇరావతి, విత స్త, చంద్రభాగ, శతుద్రు వామాంతో ప్రఖ్యాత మైనది పంచనాదం.

అష్టా : బాంకా! అగ్ని స్థావనవేళ ఆవు అవుతను దక్షిణ ఇవ్వాలి. ఆరుఋతువులే సంవత్సర కాల చక్రాన్ని నడుపుతాయి. మన స్పుతో కలిసి జ్ఞానేంద్రియాలు ఆరు. కృత్తికలు ఆరు. యజ్ఞాలు ఆరు.

వంది : విద్వాంసుడా! ఆవు, దున్న, మేక, గుర్రం, కుక్క, ఏల్లి, గాడిద– ఇవి ఏడూ గ్రామాలలో ఉండే జంతువులు. సింహం, కార్దూలం, లేడి, తోడేలు. ఏమగు, వానరం, భల్లూకం – యివి. ఏడూ వన్యమృగాలు. గాయిత్రి, బృహతి, జగతి, అతి జగతి, వంక్తి, త్రిష్టుప్, అనుష్టుప్, భేదాంతో ఛందస్సు ఏడురకాలు. అత్రి, పులస్త్య, క్రతు, మరీచి, అంగిరస, వసిష్ఠులు సప్త మహర్షులు. ధూవ, దీవ, నై వేద్య, ఆచమన, గంధ, పుష్ప, తాంబూలాదులు కూడా ఏడే.

అష్టా : తులాదండాన్ని బంధించే సూత్రాలు ఎనిమిది. సింహాన్ని సంహరించే శరభ మృగానికి ఎనిమిది పాదాలు. యజ్ఞశాల మధ్య వంలో యూపస్థంభానికి కోణాలు ఎనిమిది. వసువులు ఎన మండుగురు.

వంది : పితృయజ్ఞవేళ అగ్నిని ఉపాసించే సమిధేమ మంత్రాలు తొమ్మిది. ప్రకృతి, పురుష, అహంకార, మహ త్త త్వ, పంచతన్మాత్రలు తొమ్మిది. వీటి సంయోగం వల్లనే సృష్టి సాగుతువ్వది. బృహతీ ఛందస్సులు ప్రతిపాదంలోనూ తొమ్మిదే అక్షరాలు. గణితశాస్త్రం యావత్తూ తొమ్మిది అంకెలమీద ఆధారపడి ఉంది.

అష్టా : దిక్కులవది. గర్భంలో జీవుడు వది మాసాలుంటాడు. రోగి, దరిద్రుడు శోకార్తుడు, రాజదండితుడు, వృత్తిలో మోసపోయిన వాడు, పిచ్చివాడు, కామకుడు, అసూయావరుడు, మూర్ఖుడు మొండివాడు ఈ వదిమంది నిందార్హులు. గురువు, తండ్రి,

పెద్దన్నగారు, ప్రభువు, మాతామహి, పితామహులు, మేనమామ, మామగారు, తండ్రినోదరులు, కుటుంబంలో వృద్ధులు ఈ వది మంది పూజింప దగినవారు.

ప్రాణికి వది దశలు :

గర్భవాసం, జవనం, బాల్యం, కౌమారం, పొగండం, కైశోరం, యౌవనం, ప్రౌఢత్వం, వార్ధక్యం, మృత్యువు.

వంది : ప్రాణి కోటికి యింద్రియాలు వదకొండు. విషయాలూ వద కొండే. జ్ఞాన, కర్మేంద్రియాలతో మనస్సు కలిసి వదకొండు. శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాలు జ్ఞానేంద్రియ విషయాలు.

మాట, వని, నడక, మలాదుల విసర్జన, భార్యా పంయోగం యివి కర్మేంద్రియాలు చేసే పనులు. వీటి మనసం మనస్సు చేసేవని. ఇవి వదకొండు.

కాము, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్య, రాగ, ద్వేష, హర్ష, శోక, అహంకారాది వికారాలు వదకొండు.

మృగ, వ్యాధ, సర్ప, అజైకపాద, అహిర్బుధ్న్య, కపాలి, పినాకి, నిర్ఋతి, దహన, స్థాణు, ఈశ్వర – వీరు ఏకాదశ రుద్రులు.

అష్టా : వసివాడా ! మాసాలు వన్నెండు. జగతీ ఛందస్సుకి అక్షరాలు వన్నెండు. ప్రాకృతయజ్ఞం వన్నెండు రోజులు సాగుతుంది. ఆదిత్యులు వన్నెండుగురు.

వంది : తిథులలో త్రయోదశి మంచిది. భూమిమిద వదమూడుద్వీపాలు ఉన్నాయి అని ఆగిపోయి ఆలోచన ఆరంభించగా,

అష్టావక్రుడు : మహారాజా ! మీ విద్వాంసుడు శ్లోకం పగం చదివి విర మించాడు. మిగిలింది నేను చెబుతా.

కేశి దానవునితో మహావిష్ణువు వదమూడు రోజులు యుద్ధం చేసాడు. వేదంలోని అతిజగతి ఛందస్సు వదమూడక్షరాల పరిమితితో వడుస్తుంది. అనగా, వంది తల వంచేశాడు.

నీయమానుసారం వంది తనకు తానే నదిలో మునిగిపోయాడు. మనకు ఎంత విద్య ఉన్నా, వయస్సు మీరినా, వివేకాన్ని దిగమ్రింగే అహంకారంతో నడుచుకునే వారు వంది వలెనే వసివారి ప్రళ్ళముందు పతనమయిపోతారు.

విద్య వినయాన్ని కలిగించాలికాని గర్వ హేతువు కారాదు.

విద్యా దీక్ష

(ఈ కథ ఆదివర్వంలో ఉంది. విద్యాభ్యాస సమయంలో యితర వ్యవహారాల మీద మనసు పోనివ్వకుండా దీక్షగా చదివితే మంచి ఫలితాలు సాధించగలం అనికదా ఈ కథ ద్వారా భారతం చేసిన హితబోధ)

చాలా రోజుల క్రితం మాట!

కశ్యపుడు అనేముని ఉండేవాడు. ఆయనకు దితి, అదితి అని ఇద్దరు భార్యలు. దితికి కలిగిన పిల్లలు రాక్షసులు. అదితి పిల్లలు దేవతలు.

ఈ అన్నదమ్ములు నిరంతరం యుద్ధాలు చేసుకుంటూనే ఉండేవారు. ఒకప్పుడు వారు, ఒకప్పుడు వీరు గెలిచేవారు.

ఆలా సాగుతోంది.

అందులో రాక్షసులకు గురువు శుక్రాచార్యులు. దేవతల గురువు బృహస్పతి. ఆ రాక్షసగురువు చాలాకాలం తపస్సు చేసి మృతసంజీవనీ అనే విద్య సాధించాడు. దానివల్ల యుద్ధంలో చచ్చిన రాక్షసులందరినీ మళ్ళీ బ్రతికించేవాడు.

అప్పటికింకా దేవతలు అమృతపానం చెయ్యలేదు. కనుక వారు చచ్చిపోయేవారు. అది చూచి బృహస్పతి తనకుమారుడయిన కచుని పిలిచి శుక్రాచార్యుల దగ్గర మృత సంజీవనీ విద్య నేర్చుకురమ్మని పంపాడు.

కచుడు శుక్రాచార్యుల దగ్గరకు వచ్చి:

'శ్రీగురుభ్యోనమః' అని పాదాలమీద వ్రాలి:

'నేను ఆంగీరస వంశ్యుడను, బృహస్పతి తనయుడను. నన్ను కచుడు అని పిలుస్తారు. మీ వద్ద విద్యాభ్యాసానికి వచ్చాను' అన్నాడు.

శుక్రాచార్యులు ఆ కుర్రవాని వినయానికి చాలా సంతోషించి:

'నాయనా! చాలా ఆనందం' అని ఆశీర్వదించి తన ఆశ్రమంలో ఉండమన్నాడు.

కచుడు రోజూ మార్యాదయంకాకుండా లేచి కాలకృత్యాలు ముగించి సంధ్యావందనాలు యథావిధిగా పాగించి గురుశుశ్రూష చేస్తున్నాడు.

శుక్రాచార్యులవారికి దేవయాని అనే కూతురుంది. ఆ అమ్మాయి చాలా అందగత్తె. అందులోనూ వయస్సు పదహారు దాటింది.

ఆ పిల్లకి కచుడు మీద మనసు పడింది. అనేకవిధాల తన ప్రేమను వ్యక్తంచేసేది. కచుడికి తన విద్యాభ్యాసం తప్ప మరోదృష్టి లేదు. వయిగా గురువుగారి కూతురు కనుక సోదరభావంతోనే చూసేవాడు.

ఇలా ఉండగా —

రాక్షసులందరూ సమావేశమై ఆలోచించారు.

'దేవతల గురువయిన బృహస్పతి కొడుకు మన గురువులవద్ద విద్యాభ్యాసానికి వచ్చాడు; శత్రువర్గం వారి దగ్గర ఏం చదువుదామని వచ్చాడు? ఓహో! మన గురువుగారి దగ్గర మృతసంజీవనీ విద్య ఉంది.

అది వీడు నేర్చుకు వెడితే మన వంశానికే ప్రమాదం. కనక వీడ్ని అడవిలో చంపి పారేద్దాం' అని నిశ్చయించారు.

గురు సేవాభావంతో అడవిలో ఆవులమేపి వస్తున్న కచుడిని చంపేశారు.

ప్రొద్దు గ్రుంకింది.

చీకటి ముదురుతోంది.

రోజూ సాయం సంధ్యావేళకు ఆశ్రమంచేరే కచుడు అప్పటికీ రాకపోవడంతో దేవయాని తండ్రి దగ్గరకు వెళ్ళి ఏడ్చింది. కూతురు దుఃఖం చూడలేక శుక్రాచార్యులు దివ్య దృష్టితోచూచి, జరిగిన సంగతి గ్రహించి మృతసంజీవనితో కచుని బ్రతికించాడు.

అది విన్న రాక్షసులకు కడుపు మండిపోయింది. బాగా ఆలోచించారు. కచుని సంహరించి కాల్చి ఆ బూడిద కలిపిన కల్లు తెచ్చి శుక్రాచార్యులకు వినయంగా అందించారు.

ఆయన వెనుక ముందు ఆలోచించకుండా ఆ సురాపానం చేశాడు. వాడు వెళ్ళారు.

మళ్ళీ చీకటి పడింది.

ప్రేమపాశంలో ఉన్న దేవయాని తండ్రి దగ్గరకు వచ్చి ఏడ్చింది.

ఆయన జాలివడి దివ్య దృష్టితో చూశాడు. విషయం తెలిసింది.

'అమ్మా! ఈ రాక్షసులు వరమ కిరాతకం చేశారు. ఆ బాలుని చితాభస్మం కలిపిన కల్లు నా చేత త్రాగించారు. ఇప్పుడు నా గర్భంలో ఉన్నాడు కచుడు. వాడు జీవించాలంటే నా పొట్ట చీల్చుకు రావాలి. వచ్చాక నన్ను బ్రతికించాలి. అంటే లోపల సూక్ష్మ అణువుగా ఉన్న ఆ ప్రాణికి నా విద్య బోధించాలి.

వివేకహీనులైన రాక్షసులు ఈ విధంగా వాడికి మేలుచేశారు', అని వచ్చనం వేసి, లోపల ఉన్న కచుని ప్రబోధించి మృత సంజీవనీ మంత్రం ఉపదేశించాడు.

కచుడు ఆయన ఉదరం చీల్చుకు వచ్చాడు.

వస్తూనే తాను నేర్చిన విద్యతో గురువుగారిని జీవింపజేసి ఆయన వద్ద సెలవు తీసుకు వెడుతున్నాడు.

వెను వెంట వచ్చి దేవయాని:

'ఏమయ్యా! ఇంతకాలం నిన్నే ప్రేమించే నన్ను విడిచి పెడ తావా!' అంది.

'సోదరీ! గురువు తండ్రితో సమానం. ఆ ప్రకారం మన్వు నాకు చెల్లెలివి', అన్నాడు.

దేవయానికి కోపం వచ్చి:

'ఇలా నన్ను హింసించిన ఫలంగా ఈ విద్య నీకు ఉపయోగ పడదు పో' అంది.

'సోదరీ! విద్య ఎప్పుడూ నిరుపయోగం కాదమ్మా! ఈ మృత సంజీవని నీ శాపం ప్రకారం నాకు ఉపయోగపడక పోయినా నేను బోధించిన వారికి ఉపయోగపడుతుంది విన్ను', అని దేవలోకం చేరాడు.

T.T.D. Religious Publications Series No. 354

Price : Rs. 10/-

జ్ఞానసముద్రమైన మహాభారతం

కరుణ, ప్రేమ, అనురక్తి, మమత, ఆత్మీయత, భక్తి, ప్రపత్తి వంటి అద్భుత అనుభూతులను పొందించేది కనుకనూ --

దైవత్వంలో మానవత్వాన్నీ, మానవత్వంలో దైవత్వాన్నీ దర్శించగల గొప్ప అనుభవం కలిగించేది కనుకనూ --

ఆత్మకు ఉద్దీపనం కలిగించే మహాభారత ఉపకథలకు ఆధునిక అక్షరరూపం కనుకనూ --

ఇదుగో.....

కథలంటే చెవికోసుకొనే పిల్లలకూ, యువతకూ "**భారతంలో నీతి కథలు**" ఇవే --

★ 'తెలివితో, వంచనతో కార్యాలు చక్కబెట్టుకొనే' కణిక నీతి ఆదిపర్వం లోంచి --

★ 'గర్వం ఎటువంటి ఆపదలు తెచ్చిపెడ్తుందో' కణ్వమహర్షి చెప్పే ఉద్యోగ పర్వంలోని కథ --

★ 'అన్నదాన మహిమ గొప్పది' అని చెప్పే అశ్వమేధ పర్వంలోని కథ --

★ అరణ్యపర్వంలో మర్కండేయ మహాముని 'కులం కాదు గుణం ప్రధానం' అంటున్న కథ --

★ 'జీర్ణం జీర్ణం వాతాపి జీర్ణం' అనే నానుడిని తెలిపే అరణ్యపర్వంలోని కథ --

★ 'ధర్మపరులను ఎవరు పరాభవిస్తే వారినే ధర్మరక్షకుడు పరాభవిస్తాడని' అరణ్యపర్వంలోని కథ --

ఇలా ఎన్నో, ఎన్నెన్నో "భారతంలోని నీతి కథల"కు **ఉషశ్రీ** గారి ఆధునిక అక్షర రూపం.

.....**చదవండి.**

Printed and Published by Sri K.V. RAMANACHARY, IAS,
Executive Officer, Tirumala Tirupati Devasthanams, Tirupati
Printed at Gayathri Art Printers, Hyderabad.
Ph : 040-27670210, 98481 86697 on behalf of T.T.D.